


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★


రూ.3 లక్షలకు శిశువు విక్రయం 04



నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాలో కలకలం


సంపుటి 08, సంచిక: 326 | మంగళవారం | 28-10-2025 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## ధాన్యం, పత్తి, మొక్కజొన్న
# కొనుగోళ్లలో అప్రమత్తం



**రైతులకు నష్టం జరగకుండా కొనుగోళ్లు జరిగేలా చర్యలు**
**అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం**

ప్రజాపక్షం/హైదరాబాద్

మోంతా తుపాన్ ప్రభావం రాష్ట్రంలో నూ పడే ప్రమాదం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వానాకాలం ధాన్యంతో పాటు మొక్కజొన్న పంటలు దెబ్బ తినకుండా ముందస్తు జాగ్రత్తలకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో వర్ష సూచనల నేపథ్యంలో రాష్ట్రంలో ధాన్యం, పత్తి, మొక్క జొన్న కొనుగోళ్లపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం జరగకుండా ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు జరిగే విధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, డైరెక్టర్ హనుమంతు కొండుబా, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయిలతో కలసి మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో పౌర సరఫరాల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మోంతా తుపాన్‌తో తెలంగాణాలోనూ అకాల వర్షాలా ప్రభావం చూపే అవకాశం ఉన్నదని, అధికార యంత్రాంగం, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై తుపాన్ ప్రభావం పడకుండా చూడాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతాంగం నష్ట పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న టార్పాలిన్‌లను వినియోగించి ఇప్పటికే కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం చెడి పోకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలని, అందుకు అవసరమైన తరువాయి 2లో


## 12 రాష్ట్రాలు, యుటిల్లో
# నవంబరు 4నుంచి 'సర్'

**నెలరోజుల పాటు సాగనున్న రెండో విడత**

- డిసెంబరు 9న ముసాయిదా జాబితాల విడుదల
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న తుది జాబితాల ప్రచురణ
- సిఇసి జ్ఞానేశ్ కుమార్ ప్రకటన



**న్యూఢిల్లీ:** దేశంలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ (సర్) రెండో విడత కార్యక్రమం నవంబరు 4వ తేదీ నుండి ప్రారంభమవుతుంది. 12 రాష్ట్రాలు–కేంద్ర పాలిత ప్రాంతాలలో నెలరోజులు జరిగే ఈ ప్రక్రియ డిసెంబరు 4వ తేదీన ముగుస్తాయి. గోవా, గుజరాత్, కేరళ, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చి మ బెంగాల్, పుదుచ్చేరి,అండమాన్–నికోబార్ దీవులు,లక్ష్వద్వీప్, ఛ త్తీస్‌గఢ్‌లలో ఈ రెండో విడత 'సర్' నిర్వహిస్తారు. వీటిల్లో తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమబెంగాల్ అసెంబ్లీలకు వచ్చే ఏడాది ఎన్నికలు జరుగుతాయి. ప్రక్షాళన తర్వాత డిసెంబరు 9న రెండో విడత ముసాయిదా ఓటర్ల జాబితాలు విడుదల చేస్తారు. 2026 ఫిబ్రవరి 7వ తేదీన ఓటర్ల తుది జాబితాలు ప్రచురిస్తారు. భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సోమవారం న్యూఢిల్లీలో ఈ విష యం ప్రకటించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరును ఈ తనిఖీలలో జాబితాలలో చేర్చకుండా వదలిపెట్టబోమని అదేవిధంగా ఏఒక్క అనర్హుడికీ జాబితాలో తావు ఉండబోదని స్పష్టం చేశారు. 51 కోట్ల మంది ఓటర్లు రెండో దశ సమీక్ష పరిధిలోకి వస్తారని చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లో 'సర్' సమీక్ష సందర్భంగా వివాదాలకు తావుంటుందన్న విషయాన్ని జ్ఞానేశ్ కుమార్ తోసిపుచ్చారు. అసోం రాష్ట్ర అసెంబ్లీకి కూ డా వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. ఐతే ఆ రాష్ట్రంలో ప్రత్యేక ముమ్మర తనిఖీ ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని మరో ప్రకటన ద్వా రా విడిగా తెలియజేస్తామ ని, పౌరసత్వ చట్టం ప్రత్యేక నిబంధనలు అసోంకు వర్తిస్తాయని జ్ఞానేశ్ కుమార్ వివరణ ఇచ్చారు. ''పౌరసత్వ చట్టం కింద అసోంకు ప్రత్యేక నిబంధనలు ఉంటాయి, ఈ చట్ట నిబంధనల పర్యవేక్షణలో పౌరుల గుర్తింపులను తనిఖీ చేస్తారు. జూన్ 24న 'సర్' ఉత్తర్వు దేశం అంతటికీ వెలువడింది. ఈ పరిస్థితుల్లో అసోంకు ఇది వర్తించదు, అందువల్ల అసోం కోసం విడిగా ఓటర్ల జాబితాల ముమ్మర సమీక్ష తేదీలను ప్రకటిస్తాం'' అని చెప్పారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఇప్పటివరకూ తరువాయి 2లో



### ఇసి విశ్వసనీయత
## సందేహాస్పదం

**కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగాధిపతి పవన్ ఖేరా**



దేశంలో ఓటర్ల జాబితాల ముమ్మర తనిఖీ సమీక్షా కార్యక్రమాలవల్ల అటు ఓటర్లుగానీ, ఇటు ప్రతిపక్షాలుగానీ సంతృప్తికరంగా లేవని, ఎన్నికల సంఘం విశ్వసనీయత సందేహంలో పడిందని కాంగ్రెస్‌పార్టీ విమర్శించింది. ఎన్నికల సంఘం ప్రకటించిన రెండో విడత 'సర్' ప్రక్షాళన కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగాధిపతి పవన్ ఖేరా సోమవారం ఎక్స్ వేదికగా స్పందించారు. 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితాల ప్రక్షాళనను ప్రశ్నించారు. బిహార్‌లోని ఓటర్ల జాబితాల ప్రక్షాళనపై తాము సంధించిన ప్రశ్నల కు కేంద్ర ఎన్నికల సంఘం నుండి ఇప్పటి వరకూ సమాధానం రాలేదని విమర్శించారు. బీహార్‌లో ఓటర తరువాయి 2లో

# 'సుందిళ్ల' లింకు అనుకూలం

- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ పనుల పరిశీలన పూర్తి
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రాణహితచేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును సాంకేతికంగా ఆర్థికంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యామ్నాయ పరిశీలన పూర్తైందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం జరిగింది. సుందిళ్ల లింక్ ద్వారా సవరించిన సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం అధ్యయనం చేసిందని, ఇది ప్రాజెక్టు వ్యయాన్ని దాదాపు 10 నుండి 12 శాతం తగ్గించడమే కాకుండా భూసేకరణను దాదాపు సగానికి తగ్గిస్తుందని తెలిపారు. ముందు ప్రణాళికలతో పోలిస్తే సుమారు రూ.1,500 నుండి రూ.1,600 కోట్లు ఆదాకానుందని చెప్పారు. సవరించిన 'సుందిళ్ల'లింక్ ఆచరణాత్మక, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయంగా పరిశీలించబడిందన్నారు. ఇది ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటూనే బొగ్గు నిల్వ నిర్మాణాలకు సంబంధించిన మునుపటి సవాళ్లను పరిష్కరించగల సామర్థ్యాన్ని కలిగి ఉండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.




### పత్తి తేమ శాతం
## 12కు మించొద్దు

- మార్కెట్ యార్డ్, జిన్నింగ్ మిల్లులకు తరలించే ముందే చూసుకోవాలి
- రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన
- తేమ శాతం మించితే కనీస మద్దతు ధర కోల్పోతారని వ్యాఖ్య
- పెసర, మినుము, సోయాబీన్‌ను మద్దతు ధరకు కొనాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్



పత్తి రైతులు తమ పంటను మార్కెట్ యార్డుకు, జిన్నింగ్ మిల్లుకు తరలించే ముందు పత్తి తేమ 12 శాతం మించకుండా చూసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. తేమ 12 శాతం మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని, మార్కెట్ యార్డు లేదా జిన్నింగ్ మిల్లులకు రాకముందే తేమ శాతాన్ని సరిచూసుకోగలరని మంత్రి రైతులను కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తేమ శాతం ఎక్కువ ఉన్న కూడా పత్తి పంటను కొనాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని ఇందుకు సంబంధించి ఈనెల 25న కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పత్తి రైతులకు గరిష్ట మద్దతు ధర తరువాయి 2లో

# ఖమ్మం ఎరుపెక్కాలి

- సిపిఐ శతాబ్ది వేడుకల ముగింపు ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించుకుందాం
- పార్టీ శ్రేణులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపు
- ఎల్ఐసి సొమ్మును కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేయడం పట్ల ఆగ్రహం



ప్రజాపక్షం/హైదరాబాద్

సిపిఐ శతాబ్ది వేడుకల్లో భాగంగా డిసెంబర్ 26న ఖమ్మంలో ముగింపు ఉత్సవాలను ఆట్టహాసంగా నిర్వహించుకుందామని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం గుమ్మం ఎరుపెక్కేలా పార్టీ ప్రజా సంఘాలు పనిచేయాలని కోరారు. సోమవారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ అధ్యక్షతన మఖ్దూం భవన్‌లో జరిగిన పార్టీ ప్రజా సంఘాల సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఇటి నర్సింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తరువాయి 2లో



### జూబ్లీహిల్స్‌లో ప్రచారం
## మరింత ముమ్మరం

- కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ దిశనిర్దేశం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన
- బిఆర్‌ఎస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టాలని వివిధ డివిజన్‌ల బాధ్యులకు ఉపదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించేందుకు ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయాలని ఎఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన సోమవారం బేగంపేట్ టూరిజం ప్లాజాలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం.నరేందర్ రెడ్డి,వివిధ డివిజన్‌ల బాధ్యతలు చేపట్టిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్‌లు హాజరయ్యారు. ఈ సమావేశంలో తరువాయి 2లో

డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు నిరంతర పోరాటం 03



యుద్ధ తరహా పరిస్థితులకు సిద్ధం 05



### దాడులపై వార్తలు వస్తున్నా
## చలనం లేదా?


**వీధి కుక్కల కేసులో రాష్ట్రాలపై సుప్రీంకోర్టు ఫైర్**

**న్యూఢిల్లీ :** వీధి శునకాల కేసులో తమ ఆ దేశాలు పాటించని రా ష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలపై సుప్రీంకో ర్టు ఆగ్రహం వ్యక్తం చే సింది. ఆగస్టు 22న ఉ త్తర్వులిస్తే, ఇప్పటివర కు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదని ఆక్షేపించింది. వీధి శునకాల బెడద కేసులో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్, బెంగాల్, తెలంగాణ మాత్రమే కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేశాయని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా,జస్టిస్ ఎన్‌వి అంజరియాల తో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ సందర్భంగా పేర్కొంది. ఆదేశాలు పా టించని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు నవంబర్ 3న తమ ఎదుట హాజరుకావాలని ధర్మాసనం ఆదేశించింది. వీధికుక్కల దాడులపై రోజూ మీడియాలో వార్తలు వస్తున్నా, చలనం లేదా అని ధర్మాసనం ఆక్షేపించింది. ఇన్ని రోజులు కౌంటర్ ఎందుకు దాఖలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఈ సందర్భంగా పేర్కొంది. సిఎస్‌లు హాజరుకాకపోతే తదుపరి చర్యలకు ఆదేశిస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్ అన్నారు. వివరణ సంతృప్తికరంగా లేకున్నా, తరువాయి 2లో



### 53వ సిజెఐగా
## జస్టిస్ సూర్యకాంత్

- కేంద్ర న్యాయశాఖకు సిఫారసు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్
- రాష్ట్రపతి ఆమోదిస్తే నవంబరు 24న సూర్యకాంత్ ప్రమాణం



**న్యూఢిల్లీ :** తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ సూర్యకాంత్ పేరును కేంద్ర న్యాయశాఖకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ (బిఆర్) గవాయ్ సిఫారసు చేశారు. ప్రస్తుత సిజెఐ బి.ఆర్.గవాయ్ తర్వాత సుప్రీంకోర్టులో రెండవ అత్యంత సీనియర్ జడ్జిగా జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు. ఈ ఏడాది మే 14న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ స్వీకార ప్రమాణం చేసిన బి.ఆర్.గవాయ్ పదవీకాలం నవంబరు 23తో ముగియనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ఆమోదిస్తే నవంబరు 24న జస్టిస్ సూర్యకాంత్ 53వ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణం చేయనున్నారు. ఈమేరకు సిఫారసు చేస్తూ కేంద్ర న్యాయశాఖకు ఒక లేఖ పంపించడం జరిగిందని అత్యున్నత న్యాయస్థానం విడుదల చేసిన ఒక ప్రకటన తెలిపింది.2019, మే 24 సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ సూర్యకాంత్ దాదాపు 15నెలల కాలం పాటు సిజెఐగా పదవిలో ఉండి దాదాపు 15నెలల పాటు పదవిలో కొనసాగుతారు. 2027 ఫిబ్రవరి 9న పదవీవిరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టు జడ్జి పదవీ విరమణ వయస్సు 65సంవత్సరాలుగా నిర్దేశించి విషయం తెలిసిందే. తన వారసుడిగా తరువాయి 2లో

# దూసుకొస్తున్న 'మోంతా' తుపాను

- నేడు కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం
- రైళ్లు, విమాన సర్వీసుల రద్దు ఎపిలో విద్యాసంస్థలకు సెలవు
- సహాయక శిబిరాలకు తీర ప్రాంత ప్రజల తరలింపు



**అమరావతి/హైదరాబాద్ :** 'మోంతా' తుపాను దూసుకొస్తోంది. గంటకు 17 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. సముద్ర తీర ప్రాంతమంతటా తీవ్ర అలజడి నెలకొంది. తుపాన్ ప్రస్తుతం చెన్నైకి 480కి.మీ, కాకినాడకి 530కి.మీ., విశాఖపట్నానికి 560 కి.మీ దూరంలో కేంద్రీకతమై ఉంది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం ఉదయానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని, రాత్రికి కాకినాడ సమీపంలో తీరం దాటనున్నట్లు వాతావరణ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. ఈ సమయంలో గంటకు 90 110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ ప్రభావంతో కోస్తా జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వ ర్షాలు కురుస్తున్నాయి. తుపాను తీరానికి దగ్గరవుతున్నా కొద్దీ ప్రభా వం మరింత పెరుగుతుందని ఎపి విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇప్పటికే తుపాను ప్రభావం ఉన్న అన్ని జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించగా, కోస్తా మీదుగా ప్రయాణించే అనేక రైళ్ళను దక్షి ణ మధ్య రైల్వే రద్దు చేసింది. దాదాపు 97 రైళ్లు రద్దయ్యాయి. ప్రజలు అత్యవసరమైతేనే రైళ్లలో తరువాయి 2లో

### తెలంగాణలో భారీ వర్షాలు!

రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశామన్నారు. సోమవారం నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## ఆంక్షలు, నిరసనల మధ్య రేపు టాంజానియా ఎన్నికలు

**దోడోమా:** తూర్పు ఆఫ్రికాదేశం టాంజానియాలో అక్టోబరు 29న సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. దేశాధ్యక్షురాలు సమియా సులుహు హస్సన్ (65) మరోసారి అధ్యక్ష పదవి గెలుచుకునేందుకు ఉవ్విళ్ళూరుతున్నారు. 2021 మార్చిలో ఆమె పదవీ చేపట్టారు. దేశంలో ఆమెకు వ్యతిరేకత ఉన్నప్పటికీ అణచివేత చర్యలు కొనసాగుతున్నాయి. ఆమెకు వ్యతిరేకంగా నిరసనలు కూడా వ్యక్తం అవుతున్నాయి. నిరంకుశ పాలకురాలుగా ఆమె పేరు పొందారు. కొందరు ప్రతిపక్ష నాయకులు జైలుపాలయ్యారు. తీవ్ర ఆంక్షల మధ్య దేశంలో ఎన్నికలకు రంగం సిద్ధమైంది. టాంజానియా జాతీయ అసెంబ్లీలో 393 స్థానాలున్నాయి. 264 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. మహిళల కోసం 113 స్థానాలు రిజర్వు చేశారు. దేశాధ్యక్షురాలు పదిమందిని నామినేట్ చేస్తారు. ఒక ఎక్స్–అఫీషియో సభ్యుడు ఉంటారు. అటానమస్ ఐలాండ్ జాంజిబార్ నుండి ఐదుగురు సభ్యులు ఉంటారు.

# గాజాలో అంతర్జాతీయ దళాల అవసరమేంటి?

### నిలదీసిన జోర్డాన్ రాజు అబ్దుల్లా

**అమ్మన్:** గాజాలో అంతర్జాతీయ దళాలను మోహరించాల్సిన అవసరం ఏమిటని జోర్డార్ రాజు అబ్దుల్లా–2 నిలదీశారు. గాజాలో అంతర్జాతీయ శాంతిదళాల పేరుతో సైన్యాన్ని మోహరించాల్సిన అవసరం లేదని ఖరాఖండీగా చెప్పారు. గాజాకు తమ దేశ సైన్యాన్ని పంపించేది లేదని స్పష్టం చేశారు. ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, గాజాతో రాజకీయంగా తమదేశం చాలా సాన్నిహిత్యంగా ఉంటుందని, అందువల్ల తాము సైన్యం మోహరింపునకు దూరంగా ఉంటామన్నారు. జోర్డాన్‌లో సగానికిపైగా పాలస్తీనియన్లు ఉన్నారన్నారు. పైగా అనేక దశాబ్దాలుగా లక్షల మంది పాలస్తినా శరణార్థులు జోర్డాన్‌లో తలదాచుకుంటున్నారని చెప్పారు. గతంలో జరిగిన యుద్ధాల నుండి పారిపోయిన 20.30 లక్షల మంది పాలస్తీనియన్లను జోర్డాన్ స్వీకరించి ఆశ్రయం ఇచ్చిందని గుర్తుచేశారు.

వివిధ దేశాలతో కూడిన అంతర్జాతీయ దళాలను గాజాలో భద్రత నిమిత్తం మోహరించాల్సిన అవసరం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. గాజాలో మోహరించడానికి దళాలను పంపాలని కోరితే తిరస్కరించాలని ఆయన అన్నారు. ఒకవేళ ట్రంప్ శాంతి సాధన పేరుతో దళాలను మోహరించాలని చూస్తే ఆ జోలికి ఎవ్వరూ వెళ్ళరన్నారు. ఒకవేళ గాజాలోపల గాజా పోలీసులతో కలిసి కూర్చుని వారికి శిక్షణ ఇవ్వాలని అనుకుంటే అందుకు ఈజిప్టు, జోర్డాన్ దేశాలు సిద్ధంగా ఉంటాయని, కానీ గాజా చుట్టూ మోహరించి అంతర్జాతీయ దళాలు కాపలా కాసేందుకు రమ్మని పిలిస్తే మాత్రం అది సాధ్యపడే విషయం కాదని అన్నారు. గాజాలో హమాస్–ఇజ్రాయెల్ లేదా హమాస్, ఇతర మధ్య సంఘర్షణ కొనసాగించేందుకు అమెరికా ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. గాజాలో ట్రంప్ ప్రతిపాదించిన శాంతి సూత్రాల ప్రకారం పాలస్తినాలో ప్రభుత్వాన్ని స్థిరీకరించేందుకు పోలీసులకు శిక్షణ ఇచ్చేందుకు, వారి భద్రతను పెంపొందించేందుకు శిక్షణలకు మాత్రం తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

**రెడ్‌క్రాస్–ఈజిప్టు సాయంతో నిర్జీవ బందీలకోసం హమాస్ గాలింపు**

గాజా: రెడ్‌క్రాస్–ఈజిప్టు సహాయంతో ఇజ్రాయెల్‌కు చెందిన బందీల మృతదేహాల గాలింపు చర్యలను హమాస్ సంస్థ ఉద్ధృతం చేసింది. అక్టోబరు 11వ తేదీన హమాస్–ఇజ్రాయెల్ మధ్య ట్రంప్ కుదిర్చిన 20 అంశాల శాంతి ఒప్పందం మొదటి దశ అమలులోకి వచ్చింది. ఆ తర్వాత ఇప్పటివరకూ 20 మంది సజీవ బందీలను, మరో 15 మంది నిర్జీవ బందీలను ఇజ్రాయెల్‌కు హమాస్ స్వాధీనం చేసింది. గడచిన మంగళవారం తర్వాత ఇప్పటివరకూ మృతదేహాలను హమాస్ స్వాధీనం చేయలేదు. మరణించిన ఇజ్రాయెల్ బందీలలో నలుగురి మృతదేహాలు ఎక్కడున్నాయో తమకు తెలియడంలేదని, వాటి జాడ తెలుసుకునేందుకు, వాటిని తవ్వి తీసేందుకు భారీ సాంకేతిక పరికరాలు, క్రేన్లు కావాలని హమాస్ అడుగుతున్నది. ఇందుకు తిరస్కరించిన ఇజ్రాయెల్ ఎట్టకేలకు అంగీకరించడంతో ఆదివారంనాడు ఈజిప్టు భారీ ఎత్తున తవ్వకం పరికరాలను గాజాకు తరలించింది. రెడ్‌క్రాస్, ఈజిప్టు బృందాల సాయంతో హమాస్ మృతదేహాల కోసం గాలింపు ప్రారంభించింది. ఈ పరిణామాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా పర్యవేక్షిస్తున్నారు.



బందీల మృతదేహాలు ఎక్కడున్నాయో హమాస్‌కు తెలుసుననీ, ఉద్దేశపూర్వకంగానే హమాస్ జాప్యం చేస్తోందని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజిమన్ నెతన్యాహూ ఆరోపణలు చేస్తున్నారు. శత్రువుపై దాడి చేయడానికి తమకు ఎవ్వరి అనుమతీ అవసరం లేదని, లొంగిరాకపోతే హమాస్‌పై తిరిగి దాడులు చేస్తామని ఆయన పదే పదే హెచ్చరిస్తున్నారు. హమాస్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అక్టోబరు తొమ్మిదో తేదీన ట్రంప్ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిన 16 రోజుల తర్వాత కూడా గాజాలో ఇజ్రాయెల్ దాడులు ఏదో ఒకరూపేణా కొనసాగుతున్నాయి. ఈ 16 రోజుల దాడుల్లో 80 మంది పైగా మరణించారు.

**ఆహారం కోసం ఆగని పోరాటం**

గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం అమలులోకి వచ్చి రెండు వారాలుద దాటిపోయిన తర్వాత కూడా పాలస్తినా ప్రజలు లక్షలమంది ఆకలిపోరాటం చేస్తున్నారు. శుద్ధమైన త్రాగునీటికోసం ఎదురుచూస్తున్నారు. గాజాలోకి చాలా పరిమితంగా ఆహారం, ఇతర మానవతాసహాయ లారీలు ప్రవేశిస్తున్నాయి. రఫా క్రాసింగ్‌ను తెరిచేందుకు ఇజ్రాయెల్ తీవ్ర ఆంక్షలు విధించింది. నిర్జీవ బందీలు మిగిలిన 13 మందినీ స్వాధీనం చేస్తేనే తెరుస్తామని భీష్మించడంతో గాజాలో లక్షలమంది ఇంకా ఆకలి కేకలు పెడుతున్నారు. 15 వేలమంది పైగా ప్రజలు, ముఖ్యంగా పిల్లలను విదేశాలలో మెరుగైన చికిత్స కోసం తరలించాల్సి ఉంది. ఐక్యరాజ్యసమితి అధికారులు ఈ అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు.

## కామెరూన్‌లో హింస, నిరసనలమధ్య ప్రపంచ వృద్ధనేత పాల్‌బియా ఎనిమిదోసారి గెలుపు

**యౌండే:** సెంట్రల్ ఆఫ్రికాలో నైజీరియా పొరుగు దేశం కామెరూన్‌లో ఓట్ల లెక్కింపు నిజాయతీగా జరగాలని కోరుతూ ప్రజలు, ప్రతిపక్షాలు చేపట్టిన నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. ఈ నిరసన ప్రదర్శనల్లో భద్రతా దళాలతో జరిగిన ఘర్షణల్లో నలుగురు మరణించారు. ఈ పరిణామాలమధ్య అత్యంత వివాదాస్పదమైన ఎన్నికల్లో దేశాధ్యక్షుడిగా పాల్ బియా (92) వరుసగా ఎనిమిదోసారి ఎన్నికైనట్లు ప్రకటన వెలువడింది. మొత్తం 10 రీజియన్లకుగాను ఏడు రీజియన్లలో ఆయన గెలిచారు. ఆయనకు 53.7 శాతం ఓట్లు వచ్చాయి. ఆయన ప్రధాన ప్రత్యర్థి ఇస్సా చిరోమా బకారీకి 35.2 శాతం ఓట్లు లభించాయి. ఓటింగ్ జరిగిన తర్వాత (15 రోజులక్రితం) దేశాధ్యక్షుడుగా తానే గెలిచానని చిరోమా తనంతట తానే ప్రకటించుకున్నారు. పోలింగ్ ప్రక్రియలో మోసాలు జరిగాయని ఆయన ఆరోపించారు. పలు ఆంక్షలమధ్య ఈ పోలింగ్, ఓట్ల లెక్కింపు జరిగింది. ఇంగ్లీషు మాట్లాడే బమెండా సిటీ వంటి ప్రాంతాలను ఓటింగ్ నుండి మినహాయించారు. దీంతో ప్రజా నిరసన వెల్లువెత్తింది.

దీర్ఘకాలంగా దేశాధ్యక్షుడుగా ఉన్న పాల్ బియా 1980లో ఏకపార్టీవిధానం ప్రకటించారు. ఆ తర్వాత ఒత్తిళ్ళకు తలొగ్గి 1990లో బహుళపార్టీ విధానాన్ని సమ్మతించారు. ఐనప్పటికీ ఆయన అణచివేత విధానాలు అనుసరించారు. ఈ ఎన్నికలకు ముందునుండీ దేశంలో



ప్రతిపక్షాలు ఆయనను వ్యతిరేకిస్తున్నాయి. కొత్త మార్పులు రావాలని కోరుకుంటూ ప్రతిపక్షాల మద్దతుతో భారీ నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ఈ పరిణామాలమధ్య దేశాధ్యక్షుడిగా పాల్ బియా ఎన్నికైనట్లు రాజ్యాంగ మండలి సోమవారం ప్రకటించింది. ఆయనకు 53 శాతం ఓట్లు లభించినట్లు ప్రకటించింది. దీంతో ప్రపంచంలో అత్యంత వృద్ధుడైన దేశ నాయకుడుగా పాల్ బియా రికార్డుల్లోకి ఎక్కారు. ఆయన వయసు 92 సంవత్సరాలు. మరో ఏడు సంవత్సరాలపాటు ఆయన అధికారంలో కొనసాగుతారు. 1982 నుండి ఆయన దేశాధ్యక్ష పదవిలో కొనసాగుతున్నారు. కామెరూన్‌లో అక్టోబరు 12వ తేదీన అధ్యక్ష ఎన్నికలకు పోలింగ్ జరిగింది. ఆ దేశంలో 80 లక్షలమంది ఓటర్లు ఉన్నారు. ప్రజలకు సన్నిహితంగా ఉంటూ తమ సమస్యలు విని పరిష్కరించే నాయకులు కావాలని ఓటర్లు తమ అభిప్రాయాలను ఇప్పటికే వ్యక్తం చేశారు.

## కొనుగోళ్లపై అప్రమత్తం (మొదటి పేజీ తరువాయి)

రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని, 30 నుండి 45 రోజుల వరకు ధాన్యం కొనుగోళ్లలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ జరపాలని, ధాన్యం కొనుగోలులో రైతులకు ఎక్కడా ఆటంకాలు కలగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖాధికారులు సందర్శించి అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ధాన్యం కొనుగోలు సమయంలో అవినీతి చోటు చేసుకుంటే ఉపేక్షించేది లేదని, అవినీతి ఆరోపణలు వస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఈ తరహా ఆరోపణలకు తావు లేకుండా చూడాలని, ఇది రైతు పక్ష పాత ప్రభుత్వమని, ఏ కారణం చేతనైనా రైతులకు నష్టం వాటిల్లితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మంత్రి స్పష్టం చేశారు. అకాల వర్షాలు సంభవిస్తున్న నేపథ్యంలో వరి కోతలు నిలిపివేస్తే రైతులకు ఇబ్బంది ఉండదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించామని, ఇప్పటి వరకు 4,428 కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన 3,814 కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఇప్పటివరకు వరకు 22,433 మంది రైతుల నుండి ప్రభుత్వం 1,80,452 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, అందులో దొడ్డు రకం 73,628 మెట్రిక్ టన్నులు,సన్నాలు 1,06,824 మెట్రిక్ టన్నులు, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ.431.09 కోట్లు ఉంటుందని మంత్రి వివరించారు.

## మాలీలో చమురు సంక్షోభం

**బమకో:** పశ్చిమ ఆఫ్రికాలో అల్జీరియా పొరుగుదేశం మాలిలో చము రు సంక్షోభం తలెత్తింది. ప్రభుత్వం అధికారికంగా ఈ విషయం వెల్లడించింది. రెండు వారాలపాటు దేశంలో స్కూళ్ళు, విశ్వవిద్యాలయాలను మూసివేస్తున్నట్లు మాలి సైనిక ప్రభుత్వం ప్రకటించింది. ఐతే ప్రభుత్వ వాహనాలు, ప్రభుత్వ రవాణా, అత్యవసర సేవా విభాగాలకు మాత్రం చమురు సరఫరా చేస్తామని సంబంధిత మంత్రి సోమవారం ప్రకటించారు.అల్–ఖైదా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా పనిచేసే నస్రల్ ఉల్ ఇస్లాం, వా అల్ ముస్లిమీన్ సంస్థలు మాలీలోకి సెనెగల్, ఐవరీకోస్ట్‌ల నుండి వచ్చే చమురు, ఇతర కీలక సరఫరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నాయి. గడచిన రెండు నెలలుగా ఈ దాడులుజరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో చమురు కొనుగోళ్ళను నిలిపివేస్తూ మాలీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఉగ్రవాదులను కట్టిడి చేసేందుకు యత్నించడంతో దేశంలోకి వచ్చే చమురు రవాణా వ్యవస్థలపై ఈ దాడులు జరుగుతున్నాయి.

## అర్జెంటీనా మధ్యంతర ఎన్నికల్లో అధికార జేవియర్ మిలేయ్ గెలుపు

**బ్యూనస్ ఐర్స్:** అర్జెంటీనాలో జరిగిన మధ్యంతర శాసనసభ ఎన్నికల్లో దేశాధ్యక్షుడు జేవియన్ మిలేయ్‌కి చెందిన అధికారపార్టీ ఘన విజయం సాధించింది. దీంతో దేశంలో మరిన్ని సంస్కరణలు ప్రవేశపెడతామని జేవియర్‌మిలేయ్ ప్రకటించారు. ఇటీవలికాలంలో ఆయనకు పాపులారిటీ తగ్గింది. కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆయనకు ఆర్థికంగా దేశం కోలుకునేందుకు ఒక పెద్ద ప్యాకేజీని ప్రకటించారు. ఆ తర్వాత మిలేయ్ విమర్శలు ఎదుర్కొన్నారు. ప్రజలకు సబ్సిడీలలో కోతలు పెట్టినప్పటికీ ద్రవ్యోల్బణం సమస్య నుండి బయట పడేందుకు వారికి ఉపశమనం కలిగిందని విశ్లేషకుల అంచనా. దేశంలో ఆర్థిక సంస్కరణలను ముందుకు తీసుకువెళ్ళేందుకు ప్రజల ఆయనకు భారీ మద్దతు తెలియజేశారు. మిలేయ్ పాలనను తిరస్కరిస్తే దేశంలో ఆర్థిక సంక్షోభం తిరిగి వస్తుందని ప్రజలు భయపడి ఉంటారని ఒక రాజకీయ విశ్లేషకుడు పేర్కొన్నారు. కాగా అర్జెంటీనా పోలింగ్ సంస్థ జుబాన్ కార్డోబా డైరెక్టర్ గుస్తావో కార్డోబా స్పందిస్తూ, ఈ ఫలితాలను చూసి తాను ఆశ్చర్యపోతున్నాననీ, దేశంలో గత ప్రభుత్వాల తరహాలోనే మళ్ళీ సంక్షోభం తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనావేశారు.

## సందేహాస్పదం
(మొదటి పేజీ తరువాయి)

జాబితాల ప్రక్షాళన కార్యక్రమాన్ని సరిదిద్దడంకోసం సుప్రీంకోర్టు అనేకసార్లు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని గుర్తుచేశారు. ''ఓటర్ల జాబితాల ప్రక్షాళన ఎక్కడ జరిగినాగానీ, ఎన్నిక సంఘం ఉద్యోగులు ప్రతి ఇంటికీ వెళ్ళి కొత్త ఓటర్లను జాబితాలో చేర్చుకుంటారు, తొలగించాల్సిన ఓట్లను తొలగిస్తారు, కానీ బిహార్‌లో ఒక్క కొత్త ఓటరును కూడా జాబితాల్లో చేర్చలేదు, అదేవిధంగా ఈ ప్రక్షాళన సందర్భంగా 65 లక్షలమంది ఓటర్లను జాబితాల నుండి తొలగించారు. ఈ ప్రక్రియవల్ల అనేక ప్రశ్నలు తలెత్తాయి, అనేక సందేహాలు ఎంతోమందికి వచ్చాయి, వాటికి సమాధానాలు దొరకలేదు'' అని పవన్ ఖెరా ఘాటుగా స్పందించారు.

కర్ణాటక రాష్ట్రం అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓట్ల చోరీ బయట పడిన తర్వాత, ఓటర్ల జాబితాల నుండి అలాంటి పేర్లు తొలగించేందుకు కేంద్రీకృత కార్యక్రమాన్ని కొనసాగించామని సిట్ చెప్పింది. సిట్ దర్యాప్తు నివేదిక తర్వాత ఆ వివరాలన్నీ మా దృష్టికి వస్తాయని, అప్పుడు స్పందిస్తామని అన్నారు.

## తెలంగాణలో భారీ వర్షాలు!
(మొదటి పేజీ తరువాయి)

గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశామన్నారు. నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు.

## 12కు మించొద్దు
(మొదటి పేజీ తరువాయి)

అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు పత్తి రైతులు తమ పత్తిని అమ్ముకునేముందు తేమశాతాన్ని 12 శాతం మించకుండా చూసుకోవాలన్నారురు. కపాస్ కిసాన్ యాప్‌లో రిజిస్టర్ చేసుకోవడం కోసం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారిక బృందాలు జిల్లాలో పర్యటిస్తుంటారని, ఏఈఓలు, మార్కెట్ సెక్రటరీలు, జిల్లా మార్కెటింగ్ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే అందుబాటులో ఉన్న అధికారులను సంప్రదించవలసిందిగా రైతులను మంత్రి కోరారు.

అదేవిధంగా రైతుల సౌకర్యం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 5779 ని మార్కెటింగ్ శాఖ ఏర్పాటు చేసిందని, రైతులకు ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ నెంబర్ ను వెంటనే సంప్రదించగలరని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కాగా రాష్ట్రంలో పెసర, మినుము పంటలు 100 శాతం, సోయాబీన్ పంటలను 50 శాతం వరకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) కింద కొనుగోలు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

సోమవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న పంటలను కూడా కనీస మద్దతు ధర పథకంలో చేర్చాలని మరొక్క సారి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పిఎస్‌ఎస్ కింద చేపట్టనున్న పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తుమ్మల తో పాటు పాల్గొన్న వ్యవసాయశాఖ డైరెక్టర్, మార్కెటింగ్ డైరెక్టర్, టీజీ మార్క్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎరుపెక్కాలి
(మొదటి పేజీ తరువాయి)

కలవేణ శంకర్, బాలనరసింహ, వి.ఎస్ బోస్. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఎంఎల్‌సి నెల్లి కంటి సత్యం హాజరయ్యారు. కూనంనేని మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాల ప్రస్థానంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్మించిందని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి రజాకార్లను తరిమికొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు. దున్నేవానికే భూమి నినాదంతో దొరల గడిలను బద్దలు కొట్టి, పేదవాడికి భూములు పంచిందని, అధికారం లేకున్నా పేద ప్రజల పక్షాన నిలబడి వారికోసం, వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నదని కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మం వేదికగా జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభ ఓ చారిత్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని, ఇందుకోసం ప్రతి ప్రజాసంఘం నడుం బిగించాలని చెప్పారు. సిపిఐ పోరాటాలను ఉద్యమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ చరిత్రను వివరించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా 40 కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. శతవసంతాల ముగింపు సభ వేదికగా కమ్యూనిస్టు పార్టీ మరింత పురోగమన దిశగా ముందుకు సాగాలన్నారు. 5 లక్షల మందితో జరుగే సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఎల్‌ఐసిపై కూనంనేని స్పందిస్తూ ఎల్‌ఐసిలో ఉన్న దేశ ప్రజల సొమ్మును కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆదానికి ధారాదత్తం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్‌ఐసిలో ఉన్న రూ.33 వేల కోట్ల ప్రజల సొమ్మును సంక్షోభంలోఉన్న ఆదానీ కంపెనీకి కట్టబెట్టడం మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు నిదర్శనమన్నారు. ప్రధాని మోదీ పరిపాలనతో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు.

## మరింత ముమ్మరం
(మొదటి పేజీ తరువాయి)

మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్‌లు దిశ నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ విజయం సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు.

బిఆర్‌ఎస్ ప్రచారంలో బిఆర్‌ఎస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ధీటుగా ఎండగట్టాలన్నారు. ఎన్నికలో విజయం సాధించడం ద్వారా జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందనే విషయాన్ని ఓటర్ల దృష్టికి విస్తృతంగా తీసుకపోవాలని సూచించారు. సమావేశం అనంతరం మంత్రుల నివాస ప్రాంగణాల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామిలు తమకు అప్పగించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎవరికి వారికి బాధ్యతలను విభజించి, అప్ప చెప్పారు. పోలింగ్ శాతం పెరిగేందుకు నాయకులు కృషి చేయాలని మంత్రులు సూచించారు. ప్రతి 100 మంది ఓటర్లకు ఒకరిని ఇన్‌చార్జ్‌గా నియమించుకొని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకునే కార్యాచరణ రూపొందించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షోలను విజయవంతం చేయడం ద్వారా ప్రచారంలో మరింత జోష్ నింపాలని నాయకులు, కార్యకర్తలకు మంత్రులు పిలుపునిచ్చారు.

## దుసుకొస్తున్న 'మోంతా' తుపాను
(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణం చేయాలని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. విజయవాడలో కంట్రోల్ రూమ్ ద్వారా రైళ్ల రాకపోకలు, పరిస్థితులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. ప్రయాణికులు ఆయా రైళ్ల పరిస్థితులను తెలుసుకుని బయలుదేరాలని సూచించింది. భద్రత దృష్ట్యా తీసుకుంటున్న చర్యలకు ప్ర యాణికులు సహకరించాలని కోరింది. మరోప్రక్క విజయవాడ వి మానాశ్రయం మీదుగా రాకపోకలు సాగించే విమానాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. దిల్లీ వెళ్లే విమానాలు మినహా.. మి గిలిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులన్నింటీనీ రద్దు చేశారు. ఈ మేరకు ఇప్పటికే ప్రయాణికులకు సమాచారం ఇచ్చినట్లు ఎయిరిండియా ప్రకటన విడుదల చేసింది.

మరోవైపు విశాఖ నుంచి వెళ్లే ఎయిరిండియా, ఇండిగో విమాన సర్వీసులు కూడా రద్దయ్యాయి. తుపాన్ ప్రభావిత జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా కాపాడేందుకు అధికారయంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. తీర ప్రాంతమంతటా ఎన్టీఆర్‌ఎఫ్, ఎస్టీఆర్‌ఎఫ్ దళాలు మోహరించాయి. సహాయక శిబిరాలు ఏర్పాటు చేసి, తుపాన్ ప్రభావిత ప్రజలను తరలిస్తున్నారు. ఈదురుగాలులతో కూడిన వర్షాలకు మాగాణి, మెట్ట పంటలకు భారీ నష్టం వాటిల్లింది. మొంతా తుపాను ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుపాను బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రధానికి వివరించగా, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతను మంత్రి లోకేశ్‌కు ముఖ్యమంత్రి అప్పగించారు.

## నవంబరు 4నుంచి 'సర్' (మొదటి పేజీ తరువాయి)

దేశంలో ఎనిమిదిసార్లు ఓటర్ల జాబితాల ముమ్మర తనిఖీ సమీక్షా కార్యక్రమాలను కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిచేసిందని, ఈసారి తొమ్మిదో విడత ఈ కార్యక్రమాలను చేపట్టిందని చెప్పారు. ఇప్పటికే ఈ తొమ్మిదితో విడత 'సర్'లో మొదటి విడతను బిహార్ రాష్ట్రం లో పూర్తిచేశామని చెప్పారు. మొదటి దశలో ఎ లాంటి విజ్ఞప్తులూ లేకుండా పూర్తిచేసినట్లు చెప్పారు. ఎనిమిదో విడత ఓటర్ల జాబితాల ముమ్మర తనిఖీ సమీక్షా కార్యక్రమాలను 2002–04 సంవత్సరాలలో పూర్తి చేశామన్నారు.

**రాష్ట్రాలతో తగవులేదు...**

**ఇసి రాజ్యాంగ విధులు నిర్వహిస్తుంది**

''పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వానికీ ఎన్నికల సంఘానికీ మధ్య ఎలాంటి ఆటంకాలు లేవు, ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధంగా తన విధులు తాను నిర్వహిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతలు తను నిర్వహిస్తుంది'' అని సిఇసి జ్ఞానేశ్ కుమార్ అన్నారు. రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఎన్నికల సంఘానికి తమ వంతు సహాయ సహకారాలను సమకూర్చాల్సి ఉంటుందని, ఎన్నికల సంఘం ఎన్నికల నిమిత్తం ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తుందని, పోలింగ్ ప్రక్రియను నిర్వహించి తన రాజ్యాంగ విధులు పాటిస్తుందని చెప్పారు.

స్థానిక ఎన్నికల జరిగేటట్లయితే కేరళలో 'సర్' ప్రక్రియను వాయిదా వేస్తారా? అని పాత్రికేయులు ప్రశ్నించగా, స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్‌ను ఇంకా జారీ చేయాల్సి ఉందన్నారు. బిహార్‌లో ఓటర్ల జాబితాల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తిచేశాం, ఆ రాష్ట్రంలో 7.42 కోట్లమందితో ఓటర్ల తుది జాబితాలు సెప్టెంబరు 30న ప్రచురించాం, ఇప్పుడు నవంబరు ఆరో తేదీన ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ రెండు దశల్లో మొదలై 11వ తేదీ వరకూ జరుగుతుంది, నవంబరు 14న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తాం అని చెప్పారు.

ఎన్నికల సంఘం ఇప్పటికే రాష్ట్రాలలో ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్లతో రెండుసార్లు సదస్సులు నిర్వహించిందని, ఇప్పటికే వారు ఓటర్ల జాబితాలను వెబ్‌సైట్లలో పొందుపరిచారని చెప్పారు.

## చలనం లేదా?
(మొదటి పేజీ తరువాయి)

జరిమానాతో పాటు చర్యలకు ఆదేశిస్తామని పేర్కొన్నారు. ఢిల్లీ–ఎన్‌సిఆర్ రీజీయన్‌లో వీధి శునకాలకు సంబంధించిన అంశాన్ని కొన్ని నెలల కింద సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుంది. విచారణ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ సమస్య ఎలా ఉందనే అంశాన్ని తెలపాలని రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆదేశాలు పాటించని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్‌సిఆర్ పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వార్తలు వచ్చాయి. దీనిని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, ఢిల్లీ, ఎన్‌సిఆర్ పరిధిలోని నగరాలు, పట్టణాల్లో వీధి కుక్కల కోసం 5వేలు చొప్పున శాశ్వత షెల్టర్లను ఏర్పాటు చేయాలని పేర్కొంది.

8 వారాల్లోపు అన్ని వీధి కుక్కులను షెల్టర్లకు తరలించాలని ఆగస్టు 11న జస్టిస్ జెబి పర్దీవాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తీవ్రమైన తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో షెల్టర్ల నిర్వహణ కోసం భారీగా ఖర్చు అవుతుందని ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అంచనా వేశారు. రోజూ వాటి నిర్వహణపై రూ.11 కోట్ల (ఒక్కో కుక్కపై రూ. 110) ఖర్చు వస్తుందని అన్నారు. వీధి కుక్కలకు సంబంధించిన ఆహారం, నీరు, సంరక్షణ, పారిశుధ్యం, వైద్య చికిత్స, రవాణా సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, ఉద్యోగుల వేతనాలపై డబ్బును వెచ్చించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే క్రమంలోనే జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఆగస్టు 11న వచ్చిన అభ్యంతరాలపై విచారణ చేపట్టింది. రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడినుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచి పెట్టాలని పేర్కొంది. షెల్టర్లకు తరలించాలని తీర్పును సవరించింది. అలాగే ఆదేశాల అమలుకు సంబంధించి అఫిడవిట్లు దాఖలు చేయాలని రెండు నెలల సమయం ఇచ్చింది.

## జస్టిస్ సూర్యకాంత్ (మొదటి పేజీ తరువాయి)

నియామకం కోసం పదవీవిరమణ చేయబోతున్న సిజెఐ సిఫారసును సముచిత సమయంలో నిర్వహిస్తారు అని కేంద్ర న్యాయ శాఖ మంత్రి చెప్పారు. ప్రస్తుత సిజెఐ వదవీ విరమణకు ఒక నెల రోజుల ముందు తన సహచర ప్రధాన న్యాయమూర్తి పేరును సిఫారసు చేయడం సాంప్రదాయకంగా వస్తోంది. హర్యానా రాష్ట్రంలోని హిస్సార్ జిల్లాలో ఒక మధ్యతరగతి కుటుంబంలో 1962 ఫిబ్రవరి 10న జన్మించారు, ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా 2019 మే 24న అయ్యారు.

దేశంలోనే అత్యున్నత జ్యుడీషియల్ ఆఫీస్ అయిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో రెండు దశాబ్దాల పాటు సేవలందించిన మంచి అనుభవం జస్టిస్ సూర్యకాంత్‌కు ఉన్నది. ఆర్టికల్ 370, వాక్‌స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వంపై మైలురాయిగా నిలిచిపోయే తీర్పులను జస్టిస్ సూర్యకాంత్ ఇచ్చి ఉన్నారు. వలసరాజ్యాల కాలంనాటి దేశద్రోహ చట్టాన్ని నిలిపివేసిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఒకరు. ప్రభుత్వ సమీక్ష జరిగే వరకూ దాని కింద కొత్త ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయకూడదని ఆదేశించారు. బిహార్‌లో స్పె షల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) సమయంలో ముసాయిదా ఓటర్ల జాబితా నుండి మినహాయించబడిన 65లక్షళ మంది వివరాలను బహిర్గతం చేయాలని ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నొక్కిచెప్పే ఒక ఉత్తర్వులో ఎన్నికల సంఘం ఆదేశించింది.

సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్లు సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళల కోసం రిజర్వ్ చేయాలని ఆదేశించిన ఘనత జస్టిస్ సూర్యకాంత్‌దే అన్నారు. రక్షణ దళాల కోసం వన్ ర్యాంక్‌వన్ పెన్షన్ (ఒఆర్ఒపి) పథకాన్ని ఆయన సమర్థించారు.

1967 అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయ మైనారిటీ హోదాను పున: పరిశీలించడానికి మార్గం సుగమం చేస్తూ ఇచ్చిన తీర్పును ఆమోదించిన ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ ఒకరుగా ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022న పంజాబ్ పర్యటన సందర్భంగా జరిగిన భద్రతా ఉల్లంఘనను దర్యాప్తు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఇందు మల్హోత్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీని నియమించిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ కూడా ఒకరు. అలాంటి విషయాలకు 'ఒక జ్యుడీషియల్ శిక్షణ మైండ్ అవసరం' అని అన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఏం చర్యలు తీసుకునేదీ చెప్పండి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలోని భూదాన్, గైరాన్ భూములను ఐఏఎస్/ఐపీఎస్ ఆఫీసర్లు, వాళ్ల కుటుంబసభ్యుల పేరిట రిజిస్ట్రేషన్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో దీనిపై దర్యాప్తు చేయాలని ఈడీ పోలీసులకు రాసిన లేఖపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని రాష్ట్రాన్ని హైకోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించిన బాధ్యులపై చర్యలు ఏం తీసుకున్నారో చెప్పాలంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) లేఖ ఆధారంగా పోలీసులు ఏం చేయబోతున్నారో తదుపరి విచారణ నాటికి తెలియజేయాలంది. విచారణ నవంబర్ 3కు వాయిదా వేసింది. సర్వే నంబర్ 181లోని కొంత భూమిపై యాజమాన్య హక్కు ఉందని దస్తగిర్ షరీఫ్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ సోమవారం విచారించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారంతా ప్రభుత్వంలో ఉన్నతాధికారులుగా ఉన్నారని, తప్పుడు పత్రాలు, ఫోర్జరీలతో భూదాన్ బోర్డు భూమిని కాజేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని పిటిషనర్ వాదన. ఈడీ లేఖపై పోలీసులు ఏం చేయబోయేదీ తెలుసుకుని వివరాలు చెప్పేందుకు గడువు కావాలని ప్రభుత్వం కోరింది. దీంతో విచారణ వచ్చే వారానికి వాయిదా పడింది.

## మార్కెట్‌యార్డ్ కార్మికులకు న్యాయం జరిగేలా కృషి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తానని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ, దడువాయి, చాటా, స్వీపర్స్ వర్కర్స్‌కు కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షలు ఇన్సూరెన్స్ తరహాలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం చెల్లించేలా ఒత్తిడి తీసుకురావాలని ఎంఎల్‌సి నెల్లికంటి సత్యంకు ఎఐటియుసి నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.విలాస్, వై.ఓమయ్య, నందూరి కరుణ కుమా రి, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మునీశ్వర్, ఖమ్మం జిల్లా ఎఐటియుసి కార్యదర్శి రామాంజనేయులు ఎంఎల్‌సి సత్యంను కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో ఎంఎల్‌సి సత్యం స్పందిస్తూ రాష్ట్రంలోని వ్యవసాయ మార్కె ట్ యార్డ్ హమాలీ, దడువాయి, చాటా, స్వీపర్స్ కార్మికులకు రూ.5లక్షల ఇన్సూరెన్స్‌ను అందించేలా శాసనమండలి వేదికగా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ముందువ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తున్న కార్మికుల రిటైర్‌మెంట్ వయస్సును 58 ఏళ్ల నుంచి 65 సంవత్సరాలకు పెంచడంతో వారి సమస్యలను ఎఐటియుసి ప్రతినిధుల బృందం ఎంఎల్‌సి సత్యం దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికుల ఆడపిల్లల చదువుకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం చేస్తామని గొప్ప చెప్పి, అమలు మాత్రం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మార్కెట్ యార్డులోని పాలకవర్గంలో చట్టం ప్రకారం నియామకాలలో భాగంగా హమాలీ, దడువాయి కార్మికులను మార్కెట్ కమిటీలో నియమించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సిందిగా ఎంఎల్‌సిని కోరారు.

## డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు నిరంతర పోరాటం

### ప్రొఫెసర్ ఎం.కోదండరామ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** సామాజిక రుగ్మతలకు మూల కారణమైన గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలించేందుకు నిరంతర పోరాటం చేయాలని టిజెఎస్ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర భాష, సంస్కృతిక, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సలహా కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్ పిలుపునిచ్చారు. గ్రామంలో ఒకరిద్దరు చొప్పున డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రజా నాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో ''ఎంజాయ్ పేరుతో గంజాయ్'' వద్దు అనే నినాదంతో హైదరాబాద్‌లోని నిజాం కళాశాల ఆడిటోరియంలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 'బస్సు కళా జాత' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రను కోదండరామ్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఆడిటోరియంలో 'మనిషి విలువలు, డ్రగ్స్ భారిన పడుతున్న విద్యార్థులు' ఆ కుటుంబ పరిస్థితులపైన ప్రదర్శించిన వీది నాటకం విద్యార్థులను ఎంతో ఆకట్టుకున్నది. డ్రగ్స్‌కు సంబంధించి పలు గేయాలను ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించారు. అనంతరం కోదండరామ్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి పిలువని చెడు స్నేహితులని, ఈ వ్యసనాలు మనిషి శరీరాన్ని, మెదడును, మనసును నియంత్రిస్తాయని తెలిపారు. ఒకసారి డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని, ఆ వ్యసనం నుంచి బయటపడడం చాలా కష్టమని, వ్యాసనాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఈ వ్యసనాలు ఆర్థిక విధ్వంసాన్ని సృష్టిస్తుందని, పర్యావరణానికి నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అతి కొద్ది మంది సంపన్నులకే పరిమితమైన డ్రగ్స్ ప్రస్తుతం గ్రామాలకు కూడా చేరిందని, వీటి నిర్మూలనకు విస్తృతమైన ప్రచారం చేపట్టాలని కోదండరామ్ సూచించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు బస్సుజాత చేపడుతున్న ప్రజా నాట్య మండలిని ఆయన అభినందించారు. నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.వి.రాజశేఖర్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయికి అలవాటు పడితే భవిష్యత్ అంధాకారంగా మారుతుందని, వ్యసనాలకు అంద రూ దూరంగా ఉండాలని సూచించారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి పట్ల రాష్ట్ర వ్యాప్తంగా మరింత అవగాహన కల్పించేందుకు బస్సుజాతను నిర్వహిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర భాష, సంస్కృతిక, సామాజిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సలహా కమిటీ సభ్యులు పల్లె నర్సింహ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు జాతను నిర్వహిస్తున్నామని, పాలమూరు, మహాత్మాగాంధీ, కాకతీయ, శాతవహన, తెలంగాణ యూనివర్సిటీలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాంకళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రేణుక, కళాశాల కో ఆర్డినేటర్లు మంజుల, వెంకటేశ్వర్లు, సుదర్శన్, తెలంగాణ ప్రజా నాట్యమండలి ఉపాధ్యక్షులు కె.లక్ష్మీనారాయణ, కె.ఉప్పలయ్య, సహాయ కార్యదర్శి ఎ.రవి, కళాకారులు రాము, సైదులు, విజయ్, శ్యామ్, రాము పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం..



మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన డిజిపి శివధర్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానం. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి, ఏడాదికి కనీసం 2 నుండి 4 సార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 8,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు, వారిలో చాలా మందికి సకాలంలో రక్తం అందకపోవడం ఒక కారణం' అని రాష్ట్ర డిజిపి బి.శివధర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో పేట్లబురుజులో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంకు ముఖ్యఅతిథిగా హాజరైన బి.శివధర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల సంస్మరణ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల మహోన్నత త్యాగాలకు నివాళిగా.. సామాజిక సేవ పట్ల తమ నిబద్ధతను చాటుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. తలసేమియా రోగులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరం అవుతుందని. థలసేమియా అనేది అవగాహనతో నివారించదగిన వ్యాధి అని పేర్కొంటూ, కోవిడ్ సమయంలో సైబరాబాద్ కమిషనర్‌గా విసి సజ్జనార్ గారు చేసిన సేవలను స్మరించుకుంటూ, ఇంత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, దాతలను అభినందించారు. హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ.. 'యువత రక్తదానంలో స్వచ్ఛందంగా పాల్గొని, థలసేమియా నివారణపై అవగాహన కార్యక్రమాలలో చురుకుగా ఉండాలి' అని విజ్ఞప్తి చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఈ మెగా శిబిరం ఏర్పాటు చేసినట్లు పునరుద్ఘాటించారు. ఈ రోజు సేకరించిన బ్లడ్ యూనిట్లను తలసేమియా రోగులకు అందజేస్తాం,' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిపి (క్రైమ్) ఎం.శ్రీనివాస్, జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్, సిఎఆర్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి, ఎస్‌బి డిసిపి కె.అపూర్వారావు, ట్రాఫిక్ డిసిపి అర్.వెంకటేశ్వర్లు, సౌత్‌వెస్ట్ జోన్ డిసిపి జి.చంద్రమోహన్,ఉమెన్ సేఫ్టి డిజిపి పి.లావణ్య నాయక్ జాదవ్ లతో పాటు డాక్టర్లు పాల్గొన్నారు.

## మూడు రోజుల పాటు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్




### డిసెంబర్ 12–14 వరకు ఎఐవైఎఫ్ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ శత జయంతి వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ అఖిల భారత యువ జన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు, వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సత్య నారాయణ రెడ్డి భవన్‌లో డిసెంబర్ 12–14 వరకు జరగనున్న వర్క్‌షాప్‌కు సంబంధించిన వాల్ పోస్టరును సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యాలయంలోని రాజ్ బహదూర్ హాల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు మాట్లాడుతూ సిపిఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో స్థాపించన నాటి నుండి నేటి వరకు అంతరాలు లేని సమసమాజ స్థాపనే ధ్యేయంగా మొక్కవోని ధైర్యంతో అనేక కష్ట నష్టాలను ఎదుర్కొంటూ ప్రజా సమస్యలపై రాజీ లేని ఉద్యమాలను నిర్మిస్తున్నదన్నారు. మహత్తర పోరాట పటిమ కలిగిన సిపిఐ ఈ 100 ఏళ్ల చరిత్రను ప్రజలకు తెలియజేసి ప్రజా బాహుల్యంలో ఎర్రజెండాను ముందుకు తీసుకెళ్లడానికి ఎఐవైఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. యువ కమ్యూనిస్టులుగా ఈ దేశంలోప్రజల జీవన పరిస్థితులను, ఆర్థిక వనరులను మెరుగుపర్చాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరంతరం అనేక పోరాటాలు నిర్మిస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, లింగం రవి, శ్రీమాన్, చేపూరి కొండల్, కార్యవర్గ సభ్యులు రాజేష్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయ్

### మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని అవమానిస్తారా?
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండిసంజయ్




**ప్రజాపక్షం/కరీంనగర్ :** రాష్ట్ర కేబినెట్‌లోని కొందరు మంత్రులు మహిళా అధికారులను ఇంటికి పిలిపించుకుని ఇబ్బంది పెడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణ జరిపి నివేదిక తెప్పించుకోవాలని కోరారు. అలాంటి మంత్రులను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎంఐఎంకు చెందిన రౌడీషీటర్లు పోలీసులను చంపినా, హత్యాయత్నం చేసేస్థాయికి పేట్రేగిపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోందన్నారు. జూబ్లీహిల్స్‌లో ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం కాళ్లు పట్టుకునే స్థాయికి కాంగ్రెస్ దిగజారిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులోకి రావాలంటే యూపి తరహాలో రౌడీషీటర్లపై ఉక్కు పాదం మోపాలని డిమాండ్ చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 నుంచి నవంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో సోమవారం కరీంనగర్‌లోని మేరా యువ భారత్ కార్యాలయంలో మాజీ మేయర్ సునీల్‌రావు, బిజెపి కరీంనగర్, రెడ్డబోయిన గోపి తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. భారతదేశ ఐక్యత కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. భారత్‌తోనే కాకుండా తెలంగాణతోనూ ఉన్న అనుబంధం గురించి ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లాలో విద్యార్థులు, యువతతో కలిసి పాదయాత్రలు చేయాలని సంకల్పించిందని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించి యువతలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయం మానుకోవాలని, డిసిపి చైతన్యపై హత్యాయత్నం చేసిన రౌడీషీటర్‌పై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎఐ మార్ఫింగ్ వీడియోలపై చిరంజీవి ఫిర్యాదు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** టాలీవుడ్ అగ్ర నటుడు, మెగాస్టార్ చిరంజీవి తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా కొన్ని వెబ్‌సైట్లు వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ఉపయోగించి, తన ముఖాన్ని మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలను సృష్టిస్తున్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. చిరంజీవి ఫిర్యాదు మేరకు పోలీసులు ఐటి చట్టంలోని సెక్షన్లు 67, 67ఏ, భారతీయ న్యాయ సంహిత (బిఎన్‌ఎస్)లోని సెక్షన్లు 79, 294, 296, 336(4)తో పాటు పలు ఇతర చట్టాల కింద కేసు నమోదు చేశారు. తన పేరు, ఫొటోలు, పోలికలను ఉపయోగించి కొన్ని వెబ్‌సైట్లు ఏఐ టెక్నాలజీతో నకిలీ అశ్లీల వీడియోలను రూపొందించి, ప్రచురించి, ప్రచారం చేస్తున్నాయని చిరంజీవి ఆరోపించారు. 'మీనాక్షి' అనే మహిళతో పాటు ఇతరులతో తాను అసభ్యకరమైన లైంగిక చర్యలలో పాల్గొన్నట్లుగా ఈ వీడియోలను సృష్టించారని ఆయన తెలిపారు. 'ఈ వీడియోలు పూర్తిగా నకిలీవి. వీటిని డీప్‌ఫేక్ పోర్నోగ్రఫీగా పిలిచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో సృష్టించారు. నా ముఖ కవళికలను, రూపాన్ని చట్టవిరుద్ధంగా మార్ఫింగ్ చేసి అశ్లీల కంటెంట్‌గా మార్చారు' అని చిరంజీవి తన ఫిర్యాదులో వివరించారు. ఈ వీడియోలను రూపొందించడం, అప్‌లోడ్ చేయడం, ప్రచారం చేయడంలో పాలుపంచుకున్న అన్ని వెబ్‌సైట్లు, వ్యక్తులు, సంస్థలపై తక్షణమే క్రిమినల్, టెక్నికల్ విచారణ చేపట్టాలని ఆయన పోలీసులను కోరారు. ఇంటర్నెట్ నుంచి ఈ కంటెంట్‌ను వెంటనే బ్లాక్ చేసి, తొలగించాలని డిమాండ్ చేశారు. తాను ఒక ప్రముఖ సినీ నటుడిగా, ప్రజా ప్రతినిధిగా, కేంద్ర మాజీ మంత్రిగా చిత్ర పరిశ్రమకు, సమాజానికి ఎనలేని సేవలందించానని చిరంజీవి గుర్తుచేశారు. 'దశాబ్దాలుగా ఎంతో కష్టపడి, నిజాయితీతో పనిచేసి ఒక కళాకారుడిగా, పౌరుడిగా గౌరవాన్ని, మర్యాదను సంపాదించుకున్నాను. నా సినిమాలు కూడా ఎప్పుడూ సమగ్రత, కరుణ వంటి విలువలను ప్రతిబింబిస్తాయి. సామాజిక సేవ ఫ్యాషన్‌గా మారక ముందే నేను ఆరోగ్య సంరక్షణ, విద్య, రక్తదానం, విపత్తు సహాయం వంటి కార్యక్రమాలు చేపట్టాను' అని ఆయన పేర్కొన్నారు. ఈ డీప్‌ఫేక్ వీడియోల వల్ల తాను కష్టపడి సంపాదించుకున్న కీర్తి ప్రతిష్ఠలకు తీవ్రమైన, కోలుకోలేని నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో తనపై ఉన్న సద్భావాన్ని దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే ఈ నకిలీ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇది తన గోప్యత, గౌరవం, మర్యాదలకు భంగం కలిగించడమేనని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద లభించిన హక్కులను ఉల్లంఘించడమేనని స్పష్టం చేశారు. ఈ వీడియోల ప్రచురణ వెనుక వ్యవస్థీకృత, హానికరమైన కుట్ర దాగి ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

## ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో 'ఫ్రెండ్స్ ప్యానల్' ఘన విజయం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో టియుడబ్ల్యుజె మద్దతు ఇచ్చిన 'ఫ్రెండ్స్ ప్యానల్' ఘన విజయం సాధించింది. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎస్.విజయకుమార్ రెడ్డి (774ఓట్లు), ప్రధాన కార్యదర్శిగా వరికుప్పల రమేశ్ (472 ఓట్లు), ఉపాధ్యక్షులుగా ఎ.రాజేష్ (395 ఓట్లు), అత్తలూరి అరుణ (మహిళా విభాగం – 532 ఓట్లు), సంయుక్త కార్యదర్శులుగా చిలుకూరి హరిప్రసాద్ (600 ఓట్లు), వి.బాపురావు (443 ఓట్లు), కోశాధికారిగా వైట్ల రమేశ్ (457 ఓట్లు) ఎన్నికయ్యారు. మొత్తం 15 స్థానాలకు ఆదివారం జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి స్థానాలతో సహా 11 స్థానాలను ఫ్రెండ్స్ ప్యానల్ కైవసం చేసుకోగా కేవలం మూడు స్థానాలలో ఇతరులు గెలిచారు. పోలింగ్ తరువాత ఆదివారం అర్ధరాత్రి వరకు జరిగిన ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులు (జనరల్) మర్యాద రమాదేవి (625 ఓట్లు), శిగ శంకర్ (456 ఓట్లు), కస్తూరి శ్రీనివాస్(448 ఓట్లు), వనం నాగరాజు(390 ఓట్లు), ఎన్.శ్రీనివాస్ రెడ్డి (367ఓట్లు), ఎం.రచన (361 ఓట్లు), డి.అశోక్ (336 ఓట్లు) గెలిచారు. కాగా 8వ స్థానంలో అమిత్‌భట్టు, ఎన్‌వివి.సత్యనారాయణకు సమానమైన 329 ఓట్లు వచ్చాయి. కాగా కార్యవర్గ సభ్యులుగా మహిళా విభాగంలో ఎన్.ఉమాదేవి (608 ఓట్లు), కళ్యాణం రాజేశ్వరి (544 ఓట్లు) ఎన్నికయ్యారు.

**జర్నలిస్టులకు టియుడబ్ల్యుజె కృతజ్ఞతలు**

ప్రతిష్టాత్మకంగా, హోరాహోరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో టియుడబ్ల్యుజె మద్దతుతో పోటీ చేసిన ఫ్రెండ్స్ ప్యానెల్ ఘన విజయం సాధించించడం పట్ల తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ మొత్తాన్ని అనూహ్య మెజారిటీతో గెలిపించుకుని, టియూడబ్ల్యూజె పట్ల ఉన్న విశ్వాసాన్ని, అభిమానాన్ని చాటుకున్న హైదరాబాద్ జర్నలిస్టులకు ఆయన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని విరాహత్ అలీ తెలిపారు.


ఫారం-సి

(చట్టంలోని సెక్షన్-11 కింద 10A మినహాయింపు ఇవ్వబడింది)

(రూల్ 6/12 చూడండి)

తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యూ (LA) విభాగం

గెజిట్ నెంబర్: GHMC-43 తేది: 15.10.2025

No. B/497/2025. తేది: 15.10.2025

తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్ దృష్టికి హైదరాబాద్ జిల్లాలోని అమీర్‌పేట మండలం, బేగంపేట్ గ్రామంలో ప్రజా ప్రయోజనాల ఉద్దేశం కోసం అంటే హైదరాబాద్ జిల్లాలోని బేగంపేట్ ఫ్లైఓవర్ వెంబడి 22 అడుగుల వెడల్పుగల సర్వీస్ రోడ్డు కోసం మొత్తం **35.87 చదరపు గజాల** కంటే ఎక్కువ లేదా అంతకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న ప్రామాణిక కొలత భూమిని అక్విజీషన్ చేయడానికి దీని సమగ్ర వివరాల వివరణ క్రింది విధంగా ఉన్నది. ఇది నిర్ణయం కోసం ప్రతిపాదించబడింది.

| క్ర. సం. | ఆవరణనెం. | టైటిల్ రకం | భూమి రకం | విస్తీర్ణం చ.గ.లలో | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు | | నిర్మాణములు: రకం | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 7-1-22/8 /A,B,C & D | - | - | 35.87 | ఆనంద్ సింగ్ | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | - |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావసం, పునరావాసంలో న్యాయమైన పరిహారం,పారదర్శకత హక్కు చట్టం 2013 (సెంట్రల్ యాక్ట్ నెం.30/2013)లోని సెక్షన్-11(1) నిబంధనల ప్రకారం చేయబడింది. ఇది భూసేకరణ, పునరావాసం, పునరావాసంలో పరిహారం, పారదర్శకత హక్కు (తెలంగాణ సవరణ)చట్టం 2016 (2017 చట్టం నెంబర్ 21) ద్వారా సవరించబడింది.

పనివేళల్లో ఏపని దినంలోనైనా జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్‌ను తనిఖీ చేయవచ్చు. తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్-కమ్-సముచిత ప్రభుత్వ అధికారికి అంటే GHMC, హైదరాబాద్‌లోని ప్రత్యేక భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మరియు అతని సర్వే సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయాలి. ఏదైనా భూమిని చదును చేయడం, భూగర్భంలో తవ్వాలి లేదా బోర్ వేయడం మరియు ఆ చట్టంలోని సెక్షన్-12లో పేర్కొన్న విధంగా వారి పనిని సరిగ్గా అమలుచేయడానికి అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టాలి.

చట్టంలోని సెక్షన్ 11 (4) ప్రకారం, నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఏ వ్యక్తి కూడా భూమిని విక్రయించడం లేదా కొనుగోలు చేయడం లేదా లావాదేవికి పాల్పడకూడదు.

ఈ అక్విజేషన్‌కు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే మరియు ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరవై రోజులు)లోపు భూమిపై ఆసక్తి ఉన్న వ్యక్తితో చర్చల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న / ప్రభావితమైన అందరు వ్యక్తుల నుండి క్లెయిమ్‌లను కలెక్టర్ లేదా ఆథరైజ్డ్ అధికారికి సెక్షన్ 15 కింద అందించాలి.

**గమనిక : గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ ఆదేశానికి అనుగుణంగా 2006 యొక్క W.P.No. 26701, తేదీ : 06-06-2022, ఈ ఫారం-C నోటిఫికేషన్ జారీ చేయబడింది.**

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA), GHMC, హైదరాబాద్.

సం/- స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్

DIPR RO NO. 766/LA/PP/ADVT/AGENCY/2025-26



శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం (పర్ణశాల)
ఇందిరానగర్ కాలనీ, ఖమ్మం పట్టణం మరియు జిల్లా.

ఆర్.సి.నెం. SSRCSD/2025 టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన తేది: 24.10.2025

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం (పర్ణశాల), ఖమ్మం జిల్లా, ఖమ్మం పట్టణం, ఇందిరానగర్ కాలనీ దేవాలయమునకు చెందిన ఈ క్రింద తెలిపిన షాపులను కిరాయికి యిచ్చుట కొరకు తేది 04.11.2025 మంగళవారం నాడు ఉదయం 11.00 గంటలకు దేవాలయ ఆవరణలో టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించబడును.

| క్ర.సం. | వివరములు | డిపాజిట్ రూ. | కాలపరిమితి |
|---|---|---|---|
| 01 | షాపు నెం. 2 | 50,000/- | 01.01.2026 నుండి 31.12.2028 వరకు (మూడు సంవత్సరములు) |
| 02 | షాపు నెం. 4 | 50,000/- | |
| 03 | షాపు నెం. 7 | 50,000/- | |
| 04 | షాపు నెం. 8 | 50,000/- | |

టెండరుకం-బహిరంగ వేలం షరతులు

1) ఇట్టి టెండరులో పాల్గొను వారు పైన తెలిపిన డిపాజిట్ డి.డి. ద్వారా/నగదు రూపేణా కార్యనిర్వహణాధికారి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం (పర్ణశాల), ఇందిరానగర్ కాలని, ఖమ్మం పట్టణం వారి పేరున చెల్లించి పాటలో పాల్గొనవలెను.
2) బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులు.
3) పాట నిలిపివేయుటకు, రద్దు చేయుటకు దేవస్థానము నిర్వహణాధికారికి పూర్తి అధికారము కలదు.

మిగతా షరతులు పాటముందు ప్రకటించబడును. వివరములకు 8374998709 ద్వారా గాని, కార్యలయములో గాని సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి,
శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం (పర్ణశాల), ఇందిరానగర్ కాలనీ, ఖమ్మం పట్టణం
మొబైల్ : 8374998709

DIPR R.O. No. : 9757-PP/CL/ADVT/1/2025-26, Date: 27-10-2025



ఎండోమెంట్ విభాగం
శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానము
మద్దిమడుగు గ్రామం, పదర మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.

No. 81/SPASD/2025 ఇ-ప్రొక్యూర్‌మెంట్-సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రకటన తేది: 27.10.2025

ఇందుమూలముగా సమస్త వ్యాపారులకు, స్థానికులకు, భక్తులకు తెలియచేయునది ఏమనగ! శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానము నందు 2025-2026 సం.నకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్-సీల్డ్ టెండర్-కమ్-బహిరంగ వేలము ప్రక్రియలు ఈ క్రింద పేర్కొన్న హక్కులకి గాను ఐదవ మారు తేది: 07.11.2025, శుక్రవారము ఉ॥ 11.00 గం.లకు శ్రీయుత సహాయ కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, మహబూబ్ నగర్ వారి కార్యాలయము నందు నిర్వహించబడును. ఆసక్తిగల వారు ఇట్టి ప్రక్రియలలో పాల్గొనగలరని కోరుచున్నాము.

| క్ర.సం. | పద్దుల వివరములు | కాల పరిమితి | డిపాజిట్ |
|---|---|---|---|
| 1. | కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు | 15-11-2025 నుండి 14-11-2026 వరకు | రూ.5,00,000/- |
| 2. | పాదరక్షలు భద్రపరచు కౌంటరు నిర్వహణ హక్కు | 15-11-2025 నుండి 14-11-2026 వరకు | రూ.20,000/- |

**వేలము ప్రక్రియలో పాల్గొనువారు ఈ క్రింది నిబంధనలకు లోబడి వేలము పాటలో పాల్గొనవలసి యుంటుంది.**

1. వేలమునకు ముందుగా నిర్ణీత డిపాజిట్ డి.డి. రూములో మాత్రమే చెల్లించి వేలములో పాల్గొనవలెను.
2. ఇట్టి వేలము పాటలో పాల్గొనదలచిన వారు వేలము గురించి http://tender.telanganagov.inలో చూడవచ్చును.
3. తేది: 07-11-2025, శుక్రవారము రోజున ఉ. 11.00 గం.లకు సీల్డు టెండర్లు, 12.00 గం.లకు బహిరంగ వేలము తదుపరి మ. 1.00 గం.కు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ బిడ్డింగ్ చూడబడును.
4. ఆసక్తిగలవారు - ఇ-ప్రొక్యూర్‌మెంట్, సీల్డు టెండరు, బహిరంగ వేలము మూడు పద్ధతులలో దేనిలోనైనా పాల్గొనవచ్చును.
5. ఇ-ప్రొక్యూర్‌మెంట్, సీల్డు టెండరు, బహిరంగ వేలము (3) పద్ధతులలో అధిక మొత్తాన్ని మాత్రమే అంగీకరించబడును.
6. మిగతా పూర్తి వివరములకు కార్యనిర్వహణాధికారి కార్యాలయములో సంప్రదించగలరు.

నోట్: 1. డిపాజిట్ రూపాయలు డి.డి. ద్వారా మాత్రమే చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.
2. డి.డి. తీయవలసిన చిరునామా: 'కార్యనిర్వహణాధికారి, శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవస్థానము, మద్దిమడుగు గ్రా., పదర మం., నాగర్ కర్నూల్ జిల్లా.

కార్యనిర్వహణాధికారి
సెల్: 9949446308, 9676619532



ఎండోమెంట్ విభాగం
శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానము
మద్దిమడుగు గ్రామం, పదర మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

Rc. No. 82/SPASD/2025 తేది: 28.10.2025

నాగర్‌కర్నూల్ జిల్లా, పదర మండలం, మద్దిమడుగు గ్రామంలో శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారి దేవస్థానమునకు ఒక (1) సంవత్సర కాలానికి అనగా 01.12.2025 నుండి 30.11.2026 వరకు **ప్రొవిజన్ల సరఫరా** కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ పై టెండర్లను ఆహ్వానించడమైనది. వివరాలకు ఈ క్రింది వెబ్‌సైట్‌ను సందర్శించండి: **https://tender.telangana.gov.in** (లేదా) **9949446308, 9676613532** నంబర్లలో సంప్రదించవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

DIPR R.O. No. : 9809-PP/CL/ADVT/1/2025-26, Date: 27-10-2025



# జనరల్
STATE & REGIONAL NEWS



హైదరాబాద్‌లోని రవీంద్రభారతి సమావేశమందిరంలో సెన్సార్‌బోర్డు మాజీ సభ్యుడు చిలువేరు రఘురామ్ రచించిన చారిత్రక నాటకం 'సత్యాన్వేషి' పుస్తకావిష్కరణ దృశ్యం

## 28వ తేదీన రిజిష్టర్ల తనిఖీ

ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న 58 మంది అభ్యర్థులు తమ రోజువారీ ఖర్చులను నమోదు చేసే 3 రిజిష్టర్లను మూడు సార్లు ఎన్నికల వ్యయ పరిశీలకుల ఎదుట తనిఖీ చేయించుకోవాలని జూబ్లీహిల్స్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ్ కుమార్ లాల్, సహాయ వ్యయ పరిశీలకులు జి.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 28న మొదటిసారి, నవంబర్ 3 వ తేదీన రెండోసారి, 9న మూడోసారి ఉంటుందని తెలిపారు. అభ్యర్థి నామినేషన్ వేసినప్పటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు రూ.10 వేలకు మించి వ్యక్తికి కానీ, సంస్థకు కానీ నగదు లావాదేవీలు జరపవద్దన్నారు. చెక్కుల రూపంలోనే ఉండాలని సూచించారు.

## తమ మంత్రివర్గంలోనే మంత్రులకు స్వేచ్ఛ..

బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రగతిభవన్ వద్ద మంత్రులను నిలబెట్టలేదా..?:..మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ప్రజాపక్షం/హైదారబాద్:** పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించి బిఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుని, స్టువర్ట్ పురం దొంగలను మించిన బందిపోట్లు అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. తాము కాదని, బిఆర్ఎస్ నాయకులే దండుపాళ్యం ముఠా సభ్యులని ఎద్దేవా చేశారు. తమ మంత్రివర్గంలో ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ ఉన్నదని, కానీ నాటి బిఆర్ఎస్ హాయంలో మంత్రులను ప్రగతిభవన్ గేట్ల వద్దనే నిలబెట్టారని విమర్శించారు. హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌ఎలు నాగరాజు, మందుల సామ్యాల్, వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ , ఎంఎల్‌సిలు బల్మూరు వెంకట్, అద్దంకి దయాకర్, ఎంపి అనిల్ యాదవ్‌తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దళితులు, బలహీన వర్గాలకు చెందిన మంత్రులను , మంత్రివర్గానిన అవమానించడం సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న వ్యాఖ్యాలు కేవలం ప్రభుత్వాన్ని కాదని, తెలంగాణ దళితులను అవమానపర్చడమేనని అన్నారు. సిద్ధిపేట దేవాలయంలో చర్చకు తాను సవాల్ విసిరితే బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తోకముడిచారని అన్నారు. దళితులపైన తుపాకులు పెట్టి బెదిరించిన రోజులు గుర్తున్నాయా? అని ఆయన హరీష్ రావును ప్రశ్నించారు. తాము కెసిఆర్ లాంటి వెన్నుపోటు రాజకీయాలు చేయమని, తాను కాంగ్రెస్ జెండా, ప్రజా విశ్వాసంపైనే నిలబడే వ్యక్తిని అని అన్నారు. కాళేశ్వరం అవినీతి, అసైన్డ్ భూముల కబ్జా, లిక్కర్ దందాలు , ఇవన్నీ దండుపాళ్యం కంటే ఘోరమైన దోపిడీలని, కవితను తీహార్ జైలులో ఎందుకు పెట్టారో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని మంత్రి అన్నారు. మంత్రి వర్గం, సిఎంపైన చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు , కెటిఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అద్దంకి దయాకర్ మాట్లాడుతూ మంత్రివర్గంలో ఉన్న నలుగురు మంత్రులను కించపర్చడం దారుణమన్నారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న గన్‌కల్చర్

చర్యలు తీసుకోవడంలో సర్కార్ విఫలం:రాంచందర్ రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామ చందర్ రావు అన్నారు. సాధారణ ప్రజలకే కాదని, పోలీసులకూ రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గన్‌కల్చర్ పెరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే, రౌడీ షీటర్లపై కేసు లు ఎత్తివేస్తుందన్నారు. వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందని ఎద్దేవా చేశారు. మజ్లిస్‌తో కలిసి శాంతి భద్రతలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి రోజురోజు కూ దిగజారిపోతోందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు బేడీ లు వేస్తే., కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల కాళ్లు పట్టు కునే దుస్థితికి తీసుకొచ్చిందని విమర్శించారు. రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. రైతులు ధాన్యాన్ని అమ్మలేని స్థితిలో ఉన్నారన్నా రు. రిటైర్ అయ్యిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్, పింఛన్ ఇవ్వడం లేద ని చెప్పారు. రెండేండ్లుగా బెనిఫిట్స్ రావడం లేదని ముఖ్యమంత్రికి లేఖ రా శానని, కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. ఐదు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఉద్యోగులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు.

## పోస్టులను భర్తీ చేయండి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** స్టాఫ్ నర్సుల పోస్ట్ పరీక్షలకు హాజరైన వాళ్లలో కోర్టుకు వచ్చిన 11 మంది అభ్యర్థులకు వెయిటేజ్ మార్కులు కలపాలని హైకోర్టు ఆదేశించింది. వెయిటేజ్ మార్కులు కలిపిన అనంతరం పిటిషనర్లు ఉద్యోగాల భర్తీకి అర్హత సాధిస్తే గతంలో ఆదేశించిన మేరకు ఖాళీగా ఉంచి 11 పోస్టుల్లో వాళ్లను నియమించాలంది. స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయకుండా 11 పోస్టులను ఖాళీగా ఉంచాలని గత జనవరిలో మధ్యంతర ఆదేశాలను జారీ చేశామంది. వెయిటేజ్ మార్కుల కలిపాక పిటిషనర్లు అర్హత పొందితే వాళ్లను ఆ పోస్టుల్లో నియమించాలని వైద్య, ఆరోగ్య సర్వీసెస్ నియామక బోర్డును ఆదేశించింది. నోటిఫికేషన్లో పేర్కొన్న ఓఎంఆర్ విధానానికి బదులు కంప్యూటరీకరణ ద్వారా పరీక్ష పెట్టి పోస్టుల భర్తీ ప్రక్రియను నిర్మల మరో 11 మంది వేసిన పిటిషన్లపై జస్టిస్ ఎన్. రాజేశ్వరరావు ఇటీవల తుది ఉత్తర్వులు జారీ చేశారు. పిటిషన్లపై విచారణను క్లోజ్ చేశారు.

## ఘనంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వం విజిలెన్స్ అవగాహన వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. బిఆర్‌వి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజిలెన్స్ మాజీ కమిషనర్ ఎంజి గోపాల్ హాజరై ప్రారంభించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవం ఈ నెల 27 నుండి నవంబర్ 02 వరకు దేశ వ్యాప్తంగా జరుగుతుంది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి శిఖాగోయల్‌తో కలిసి ఆయన విజిలెన్స్ లోగోతో పాటు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్ 144321ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ..ప్రజా సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం X, ఇన్‌స్ట్రాగ్రామ్‌లతో పాటు దాని అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న సమాచారాన్ని వీటి ద్వారా ప్రజలకు నేరుగా వీలు కల్పించినట్లయ్యిందని ఆయన అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్‌లను కూడా ఆవిష్కరించారు. ఈ పోస్టర్లు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాలలో అవగాహన కోసం ప్రదర్శించబడతాయన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట డైరెక్టర్ ఎఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈ సంవత్సరం షేర్డ్ రెస్పాన్సిబిలిటీ, విజిలెన్స్ నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. విజిలెన్స్ డిజి శిఖా గోయల్ మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో సమగ్రతను కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.




# రూ.3 లక్షలకు శిశువు విక్రయం

● తోబుట్టువులు అడ్డుకున్నా కరగని తల్లి మనస్సు ● తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాలో కలకలం



**ప్రజాపక్షం/నల్లగొండ :** అమ్మా చెల్లిని అమ్మొద్దే.. నీకు దండం పెడతాను..చెల్లిని మనమే ఉంచుకుందాం అంటూ ఆడబిడ్డలు తల్లి కాళ్ళ మీద పడి ఎక్కి ఎక్కీ ఏడ్చినా ఆ తల్లి మనసు కరగ లేదు. నాలుగో కాన్పులో పుట్టిన ఆడ శిశువును కర్కశంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారికి అమ్ముకున్నారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాలో కలకలం రేపింది. జిల్లాలో మరోసారి శిశు విక్రయాలు బయటపడ్డాయి. దళారులు గిరిజన తండాలను లక్ష్యంగా చేసుకుని దందా సాగిస్తున్నారు. ఆడపిల్లల వివక్ష, ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా తీసుకుని తిరుమలగిరిసాగర్ (మం) ఎల్లాపురం తండాకు చెందిన దంపతులు తమ నలుగురు ఆడపిల్లల్లో ఇద్దరిని గుంటూరు వారికి అమ్మేసినట్లు సమాచారం.శిశు విక్రయానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లాపురం తండాకు చెందిన కొర్ర బాబు, పార్వతి దంపతులకు ఇప్పటికే ముగ్గురు ఆడపిల్లలు. మూడో కాన్పులో జన్మించిన ఆడ శిశువు కూడా కనిపించకుండా పోయింది. ఆ శిశువును కూడా అమ్ము కున్నారని కొంతమంది ఆరోపిస్తుండగా చనిపోయిందని తల్లిదండ్రులు చెబుతున్నారు. 20 రోజుల క్రితం నాలుగో కాన్పులో జన్మించిన ఆడ శిశువును సాకలేమని భావించిన తల్లిదండ్రులు ఆ శిశువును అమ్మకానికి పెట్టారు. దళారుల ద్వారా ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారికి రెండు రోజుల క్రితం రూ.3 లక్షలకు విక్రయించినట్లు సమాచారం.

జిల్లాలో ఆగిపోయినవని భావిస్తున్న ఆడ శిశువు విక్రయాలు మరోసారి వెలుగులోకి రావడం అధికార యంత్రాంగాన్ని కలవరపాటుకు గురిచేసింది. విషయం బయటకు పొక్కగానే ఐసిడిఎస్ అధికారులు తండాకు వెళ్లి విచారణ మొదలుపెట్టారు.

## బిఆర్ఎస్‌పై ఇసికి కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి సోమవారం రిటర్నింగ్ అధికారి సాయిరాంకు ఫిర్యాదు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలో భాగంగా చర్చిలకు వెళ్లి ప్రచారం చేస్తున్నట్లు ఆధారాలను ఆర్.ఓకి అందచేశారు. అభ్యర్థి పేరు, ఫొటోతో కూడిన ఓటర్ స్లిప్స్ పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదులో వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశామని మీడియా సెల్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. చర్చిలలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ నేతలు ఓటరు పోల్ చిట్టీలను పంచుతూ అడ్డంగా దొరికారన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాళి ఉల్లంఘనకు పాల్పడుతున్న బిఆర్ఎస్ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని కోరారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అధికార దుర్వినియోగం చేసినట్టే, ఇప్పుడు కూడా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దయాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. బల్మూరి వెంకట్ మాట్లాడుతూ కెసిఆర్ గురించి మాట్లాడితే దుబాయ్ శేఖర్ అనే పిలవాల్సి వస్తుందన్నారు. బిఆర్ఎస్ తన సొంత మీడియాలో ప్రకటనలు ఇస్తోందని, వాటిని అభ్యర్థి లెక్కలో జమ కట్టాలన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. శ్రీగణేష్ మాట్లాడుతూ ఎన్నికలను ఆదర్శంగా నిర్వహించాలని మేం ప్రయత్నిస్తున్నామని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం సరికాదన్నారు.

## బిఆర్ఎస్ పరిస్థితి రోజు రోజుకు దిగజారి పోతుంది

రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజు రోజుకు దిగజారి పోతుందని తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి పేర్కొన్నారు. గాంధీభవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శోభారాణి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికలు అనేవి బిఆర్ఎస్ పార్టీకి ఫైనల్ పరీక్షలు లాంటివని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చావు దెబ్బ తగిలినా ఆ పార్టీ నేతలకు బుద్ధిరాలేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎంఎల్‌ఎ మాగంటి గోపినాథ్ చనిపోయిన బాధలో సునీత ఉంటే వారిని ఎన్నికల బరిలో దించి సానుభూతి గా బిఆర్ఎస్ పార్టీ వాడుకుంటోందని అన్నారు. పిసిసి మాజీ అధ్యక్షులు పిజెఆర్ చనిపోయాక ఆయన కుటుంబ సభ్యులు గతంలో కెసిఆర్ అపోయింట్మెంట్ కోసం గంటలు తరబడి ఎదురుచూపులు తప్పలేదని గుర్తు చేశారు. గతంలో ఎంఎల్‌ఎలు చనిపోతే బిఆర్ఎస్ పార్టీ అక్కడ ఎన్నికలు తీసుకొని వచ్చిన నీచమైన పార్టీ కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ 10 ఏళ్ళు పాలన లో తెలంగాణ ప్రజలు చూశారు, అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా కొట్టారన్నారు. బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు మహిళలకు గౌరవం ఇచ్చే సంప్రదాయం లేదన్నారు. గత 10 ఏళ్ళలో క్యాబినెట్ లో మహిళలకు అవకాశం ఇవ్వలేదని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 10 ఏళ్ళలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేసింది శూన్యం అని ఆరోపించారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఎంఎల్‌ఎ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బిసి బిడ్డకు అవకాశం ఇచ్చిందన్నారు. 22 కేసులు , పిడి యాక్ట్ ఉన్న సల్మాన్ ఖాన్ ను బిఆర్ఎస్ పార్టీ లోకి ఎలా తీసుకున్నారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ ఉనికి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలుగా విడిపోయిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో కవిత పూసగొచ్చినట్లుగా వివరించిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వల్ల మాగంటి సునీత పరువు పోయిందన్నారు. రాజకీయాల తో మాగంటి సునీత కు సంబంధం లేదన్నారు. బలవంతంగా జూబ్లీహిల్స్ అభ్యర్థి గా బరిలోకి దించారన్నారు. టో డ్రైవర్లు పై ప్రేమ ఉన్నట్టు బిఆర్ఎస్ పార్టీ నేతలు నటిస్తున్నారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు ఏమి చేశారని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్ రవాణా అవకాశం ఇస్తే బిఆర్ ఎస్ భరించలేకపోతుందన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ ఎన్ని నాటకాలు ఆడినా కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని ఆమె స్పష్టం చేశారు.

## శ్రీరామ్ సాగర్-2కు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు

ఎంసిపిఐ(యు) డిమాండ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** శ్రీరామ్ సాగర్ సాగునీటి ప్రాజెక్టు రెండవ దశకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు కాకుండ దామోదర్ రెడ్డి పేరును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం సిగ్గుచేటని ఎంసిపిఐ(యు) గాదగోని రవి ఎఐకెఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వల్లెపు ఉపేందర్ రెడ్డి అన్నారు. శ్రీరామ్ సాగర్ రెండవ దశ ప్రాజెక్టుకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు సమాఖ్య (ఎఐకెఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదు ఓంకార్ భవన్‌లోని బిఎన్ హాల్ లో సోమవారం రౌండ్ టేబ్ల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబ్ల్ సమావేశంలో గాదగోని రవి, వల్లెపు ఉపేందర్ రెడ్డి, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకటయ్య రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, బి.ఎన్.రెడ్డి కుమారుడు భీమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అల్లుడు మల్లు కపోతం రెడ్డి, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనే కుమారస్వామి ఎ న్ రెడ్డి హంసారెడ్డి, కుంభం సుకన్య, వంగాల రాగసుధ,అంగడి పుష్ప, తాండ్ర కళావత, వనం సుధాకర్ (జూబ్లీహిల్స్ అభ్యర్థి), మంద రవి,గడ్డం నాగార్జున, పల్లె మురళి, మాస్ సావిత్రి, కాశి, శ్రీకాంత్, గుండెబోయిన చంద్రయ్య, సింగతి మల్లికార్జున్, వక్కల కిషన్,కుర్ర రవీందర్ గౌడ మోహన్ నాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ సాగర్ సాగునీటి ప్రాజెక్టు రెండవ దశకు పోరాటయోధుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాల్సిందేనని వ్యక్తలు ముక్త కంఠంతో డిమాండ్ చేశారు.

## దివ్యాంగులకు ప్రత్యేక 'స్వయం సహాయక సంఘాలు'

**50వేల మందిని గుర్తించిన అధికార యంత్రాంగం**
**త్వరలో లాంఛనంగా ప్రారంభించనున్న సిఎం**

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మహిళా స్వయం సహాయక సంఘాల నమూనాలోనే 'దివ్యాంగుల కోసం ప్రత్యేక స్వయం సహాయక సంఘాలను (ఎస్‌హెచ్‌జి) ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలను ప్రారంభించింది. ఎస్‌హెచ్‌జిల ఏర్పాటు, వాటి నిర్వహణలో విశేష అనుభవం కలిగిన తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖకు ఈ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సర్ప్) దివ్యాంగుల ఆర్థిక సాధికారత లక్ష్యంగా ప్రత్యేక స్వ యం సహాయక సంఘాల ఏర్పాటును వేగవంతంగా ముందుకు తీసుకెళ్తోంది. 'దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల' ఏర్పాటు కార్యక్రమాన్ని సిఎం రేవంత్‌రెడ్డి త్వరలోనే లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 50వేల మంది దివ్యాంగులను గుర్తించారు. దివ్యాంగులలో ఉన్న ఒంటరితనాన్ని తొలగించి, వారిని సమాజంలో భాగస్వామ్యులుగా నిలబెట్టి, వారిని ఆర్థికంగా బలోపేతం చే యడం ప్రధాన లక్ష్యంగా ఈ స్వయం సహాయక సంఘాలు రూపుదిద్దుకుంటున్నాయి. ఇలాంటి సంఘాల ద్వారా దివ్యాంగులు తమ సమస్యలను పరస్పరం పంచుకోవడంతో పాటు, ఉమ్మడిగా పరిష్కార మార్గాలను అన్వేషించే వేదికలుగా నిలవనున్నాయని అధికార యాంత్రాంగం చెబుతుంది. ఇప్పటి వరకు 50వేల మందిని గుర్తించా రు. వీరిని సభ్యులగా సుమారు 4800 స్వయం సహాయక సంఘాల ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. మహిళా సమాఖ్య ద్వారా ది వ్యాంగుల సమాచారాన్ని సేకరిస్తున్నారు. కాగా ఒక్కో సంఘంలో కనీ సం ఐదుగురు సభ్యులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సం ఘాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా సభ్యులుగా చేరవచ్చు. మహిళా సాధికారతను దృష్టిలో ఉంచుకుని సంఘాల్లో అధ్యక్షులుగా మహిళలే ఉండేలా నిబంధనలు రూపొందించారు. తద్వారా మహిళా దివ్యాంగుల నాయకత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు, నిర్ణయాధికారంలో వారికి ప్రాధాన్యత లభిస్తుంది.

### సంఘాల ద్వారా చిన్న తరహా వ్యాపారాలు

స్వయం సహాయక సంఘాల ద్వారా సభ్యులు చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు పొం దే అవకాశాలు కల్పిస్తారు. బ్యాంకు లింకేజీ సౌకర్యం ద్వారా రుణ సదుపాయాలు, ఆదాయ వృద్ధికి తోడ్పడే ఆర్థిక సహకారం కూడా అం దిస్తారు. దివ్యాంగుల నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పన, బ్యాంకు లింకేజ్ ద్వారా ఆర్థిక స్వావలంబన సాధన వంటి అంశాలపై దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు దృష్టి సారించనున్నాయి. కాగా మహిళా స్వయం సహాయక సంఘాల విజయవంతమైన ప్రయాణానికి ఆదర్శంగా నిలిచిన ఇందిరా మహిళా శక్తి (ఐఎంఎస్) కార్యక్రమం ద్వారా ఇప్పటికే రాష్ట్ర మహిళలు ఎన్నో రంగాల్లో రాణిస్తున్నారు. ప్రతి సంవత్సరం రూ.25 వేల కోట్లకు పైగా బ్యాంకు రుణాలు పొందుతున్న ఈ సంఘాలు, సకాలంలో వడ్డీలు చెల్లిస్తూ ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు.

### దివ్యాంగుల ప్రత్యేక గ్రూపులు : మంత్రి సీతక్క

దివ్యాంగుల కోసం ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. దీంతో సెర్ప్ సంస్థ ఇప్పటికే క్షేత్రస్థాయి అధ్యయనం పూర్తి చేసి, ప్రత్యేక అధికారులను నియమించింది. త్వరలో దివ్యాంగుల సంఘాల ఖాతాల్లో రివాల్వింగ్ ఫండ్ జమ చేయనున్నారు. దివ్యాంగులు కూడా ఇతరుల మాదిరిగా ఆర్థికంగా ఎదిగి, సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. దివ్యాంగుకలు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

# అభ్యర్థులకు గుర్తులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక బరిలో మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నారు. నోటాతో కలిపి మొత్తం 59 మంది పోటీలో నిలిచారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నుంచి ముగ్గురు అభ్యర్థులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల నుంచి 26 మంది, స్వతంత్రులుగా 29 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఇప్పటికే అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు పూర్తి చేశారు. నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు. ఉపఎన్నిక నిర్వహణ కోసం 139 ప్రాంతాలలో 407 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం ఇప్పటివరకు 102 విజ్ఞప్తులు అందాయని అధికారులు తెలిపారు. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రతి పోలింగ్ కేంద్రంలో నాలుగు బ్యాలెట్ యూనిట్లు సీరీస్ శ్రేణిలో అమర్చనున్నారు. వాటిని కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ యంత్రాలతో అనుసంధానిస్తారు. ఈ ఎన్నికలో మొత్తం 569 కంట్రోల్ యూనిట్లు, 2,442 బ్యాలెట్ యూనిట్లు, 610 వివిప్యాట్ యంత్రాలు వినియోగించనున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారులు చెప్పారు.

## ప్రయాణికులకు ఆర్‌టిసి పెద్దపీట

టిజిఎస్ ఆర్‌టిసి విసి, ఎండి నాగిరెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కర్నూల్ సమీపంలో ఇటీవల ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదం జరిగిన నేపథ్యంలో, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత నిస్తూ టిజిఎస్ ఆర్‌టిసి సురక్షిత రవాణా సేవలను మరింత బలోపేతం చేస్తోందని సంస్థ వి.సి, ఎం.డి. వై. నాగిరెడ్డి అన్నారు. మియాపూర్1 డిపోను సోమవారం సందర్శించారు. బస్సులను స్వయంగా తనిఖీ చేశారు. మియాపూర్1 డిపోలోని లహరి స్లీపర్, లహరి ఏసి స్లీపర్ కం సీటర్, రాజధాని, సూపర్ లగ్జరీ బస్సులను పరిశీలించిన ఆయన, అందులో అమర్చిన ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫైర్ డిటెక్షన్ అలారంలు, ఫైర్ సప్రెషన్ సిస్టంల పనితీరును సమీక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు అనుసరించాల్సిన స్టాండర్డ్ ప్రోటోల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. డ్రైవర్లకు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు మార్గదర్శకాలు ఇచ్చిన ఆయన, బస్సులన్నింటిలో ఎమర్జెన్సీ డోర్‌లు, అద్దాలను పగలగొట్టే బ్రేకర్లు, అగ్నిమాపక పరికరాలు వంటి సదుపాయాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. బస్సులు బయలుదేరే ముందు ప్రయాణికులకు వెల్కమ్ మెసేజ్‌తో పాటు సేఫ్టీ సూచనలు తెలియజేయాలని సూచించారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ముందుగా ప్రయాణికుల ప్రాణరక్షణకే ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికులకు నిరంతర సురక్షిత రవాణా సేవలు అందించేందుకు సిబ్బంది కట్టుబడి ఉండాలని నాగిరెడ్డి పిలుపునిచ్చారు. టిజిఎస్ ఆర్‌టిసి సురక్షిత ప్రయాణానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, సేఫ్ జర్నీతోనే అనేక ప్రాణాలు రక్షించబడతాయని, ఈ బాధ్యతను ఎప్పటికీ మరిచిపోకూడదని నాగిరెడ్డి అన్నారు.

## పిహెచ్‌డి డిగ్రీ సాధించిన

# ఐజి రమేష్‌కు డిజిపి అభినందనలు



**హైదరాబాద్:** ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) డిగ్రీ అవార్డు కు అర్హత సాధించిన ఐజి ఎం.రమేష్‌ను డిజి పి బి.శివధర్ రెడ్డి అభినందించారు.''తెలంగాణ రాష్ట్రంలో పోలీసింగ్ పనితీరుపై టెక్నాలజీ ప్రభావం'' అనే శీర్షికతో ఐజి రమేష్ పరిశోధన థీసిస్‌ను బిజినెస్ మేనేజ్‌మెంట్ అనే అంశం కింద సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఎం.రమేష్ విద్యావిషయక విజయాన్ని ఈ సందర్భంగా ప్రశంసించారు. పోలీసింగ్, టెక్నాలజీకి సమకాలీన సందర్భోచితమైన అంశంపై పరిశోధన చేయడంలో ఆయన చేసిన కృషిని డిజిపి ప్రశంసించారు. ఈ పిహెచ్‌డి తెలంగాణ పోలీసు శాఖకు అంకితం చేస్తున్నాని ఐజి ఎం. రమేష్ అన్నారు. టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా వారు కోరుకునే పని జీవిత సమతుల్యతను సాధించవచ్చని చెబుతూ ఐజి రమేష్ తన సొంత విభాగం సిబ్బంది కోసం చేసిన తన పరిశోధనకు పిహెచ్‌డి లభించింది. 'తెలంగాణ రాష్ట్రంలో పోలీసింగ్ పనితీరుపై సాంకేతికత ప్రభావం' అనే థీసిస్ కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి మేనేజ్‌మెంట్‌లో పిహెచ్‌డి. సిసిటివిలు, ఎఐఆధారిత విశ్లేషణలు, టిఎస్‌సిఒపి, హాక్‌ఐ, ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ వంటి సాంకేతిక సాధనాలు క్షేత్ర కా ర్యకలాపాలు, పారదర్శకత, పౌరుల నిశ్చితార్థాన్ని ఎలా మెరుగుపరిచాయో ఈ అధ్యయనం స్పష్టం చేసింది. నేరాల గుర్తింపు, సేవా సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ ( ఎఎఫ్ఐఎస్), ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఎఎన్‌పిఆర్), డిజిటల్ పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ వంటి వ్యవస్థల ప్రభావాన్ని ఈ పరిశోదన హైలైట్ చేసింది. ఈ పరిశోధన సాంకేతికత ఆధారిత, వనరులసమర్థవంతమైన 'స్మార్ట్ పోలీసింగ్' కోసం ఒక వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను అందించింది. టెక్ పెట్టుబడి యొక్క ప్రయోజనాలను లెక్కించడం, చురుకైన పాలనను ప్రోత్సహించడం, డేటా గోప్యత, సిబ్బంది నిరంతర డిజిటల్ నైపుణ్యం అవసరం వంటి సవాళ్లను పరిష్కరించేటప్పుడు ఈ పరిశోదన ఉపయోగపడుతుంది. జవాబుదారీతనంతో పాటు పౌర స్నేహపూర్వక పోలీసింగ్‌ను ఇందులో స్పష్టం చేశారు. టెక్‌ఎనేబుల్డ్ ఫోర్స్ కోసం సమగ్ర శిక్షణను ప్రతిపాదించడం ద్వారా, ఈ అధ్యయనం తెలంగాణ మరియు అంతకు మించి భవిష్యత్, నైతిక, ప్రభావవంతమైన పోలీసింగ్‌కు ఒక నమూనాగా పనిచేస్తుంది.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ముస్తఫాబాద్ ఇకపై కబీర్‌ధామ్ ..

**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో మరో గ్రామం పేరు మారనుంది. లఖింపూర్ ఖేరి జిల్లాలోని ముస్తఫాబాద్ గ్రామం పేరును 'కబీర్‌ధామ్'గా మార్చనున్నట్టు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. ఈ మేరకు తమ ప్రభుత్వం ఒక అధికారిక ప్రతిపాదనను కోరుతుందని, అవసరమైన పరిపాలనా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అప్పటి పాలకులు మార్చిన పేర్లను తిరిగి పునరుద్ధరించడం గతంలోనూ తమ ప్రభుత్వం చేసిందని తెలిపారు. స్మృతి మహోత్సవ్‌మేళా2025లోయోగి అదిత్యానాథ్ సోమవారం మాట్లాడుతూ, గతంలో పాలకులు ప్రభుత్వ ధనంతో శానవాటికలకు సరిహద్దు గోడలను నిర్మించేవారని, ఇప్పుడు ప్రభుత్వ ధనాన్ని మత, సాంస్కృతిక ప్రాధాన్యత ఉన్న స్థలాలనుఅభివృద్ధి చేసేందుకు వినియోగిస్తున్నామని చెప్పారు. సెక్యులరిజం పేరుతో ఒక ప్రాంతం పేరును మార్చడం హిపోక్రసీ అనీ, సెక్యులరిజం సాకుతో వారసత్వాన్ని తుడిచివేసేశకంముగిసిందన్నారు. ఇటీవల తాను వచ్చినప్పుడు ఇక్కడి గ్రామం పేరు ముస్తఫాబాద్ అని చెప్పారని, ఎంతమంది ముస్లింలు నివసిస్తున్నారనిఅడిగినప్పుడుఒక్కరుకూడా లేరని చెప్పారని యోగి అన్నారు.

సిజెఐపై షూ విసిరిన లాయర్ రాకేశ్ కిషోర్‌పై...

## కోర్టు ధిక్కార చర్యలకు 'నో' : 'సుప్రీం'

### అతడిపై చర్యలకు సిజెఐ బి.ఆర్.గవాయ్ విముఖత చూపారని ధర్మాసనం వెల్లడి



**న్యూఢిల్లీ:** భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై 'షూ' విసరడం ద్వారా దాడికి యత్నించిన న్యాయవాది రాకేశ్ కిషోర్‌పై కోర్టు ధిక్కార చర్యలకు అనుమతించబోమని సుప్రీంకోర్టు స్పష్ట చేసింది. ఈ విషయమై సిజెఐ బి.ఆర్.గవాయ్ ఎటువంటి కేసు నమోదు చేయలేదని, అతడిపై చర్యలు చేపట్టడానికి సిజెఐ బి.ఆర్.గవాయ్ విముఖత చూపారని సుప్రీంకోర్టు తెలిపింది. కోర్టులో నినాదాలు చేయడం, బూట్లు విసరడం కోర్టు ధిక్కార కేసు అని, కానీ అదంతా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలా ? వద్దా? అనేది జడ్జిపై ఆధారపడి ఉంటుందని న్యాయమూర్తులు జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ ద్విసభ్య ధర్మాసనం తెలిపింది.కోర్టు ధిక్కార నోటీసు జారీ చేయడం వల్ల సిజెఐపై షూ దాడికి యత్నించిన వ్యక్తికి అనవసర ప్రాధాన్యత పెరుగుతుందని, ఆ సంఘటన జీవితకాలం గుర్తుంచుకునేలా ప్రాధాన్యత పెంచినట్లు అవుతుంది అని ధర్మాసనం తెలిపింది. ఈ సంఘటన దాని సహజ మరణాన్ని పొందేందుకు తప్పకుండా అనుమతించాలని కూడా ధర్మాసనం వివరించింది.అక్టోబరు 6న సుప్రీంకోర్టు కార్యకలాపాల సమయంలో సిజెఐ వైపు షూ విసిరిన 71ఏళ్ల న్యాయవాది రాకేశ్ కిషోర్‌పై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సిబిఎ) దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఇలాంటి సంఘటనలను నివారించడానికి మార్గదర్శకాలను రూపొందించే విషయాన్ని పరిశీలిస్తామని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. వివిధ కోర్టులలో షూ విసిరే సంఘటనల వంటి వివరాలను క్రోడీకరించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహ్‌తాను అత్యున్నత న్యాయస్థానం కోరింది. అక్టోబరు 6న దిగ్భ్రాంతికర భద్రతా ఉల్లంఘనలో న్యాయవాది రాకేశ్ కిశోర్ కోర్టు గదిలో సిజెఐ వైపునకు షూ విసిరేందుకు యత్నించాడు. దీంతో బార్ కౌన్సిల్ ఇండియా అతడి లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసింది. కోర్టు కార్యకలాపాల సమయంలో జరిగిన ఆకస్మిక సంఘటన సమయంలో, అనంతరం కూడా అవాక్కైన సిజెఐ బి.ఆర్.గవాయ్ కోర్టు అధికారులు, కోర్టు గదిలోని భద్రతా సిబ్బందితో దానిని 'విస్మరించమని', తప్పు చేసిన న్యాయవాదిని హెచ్చరికతో విడుదల చేయాలని కోరారు. ఈ ఘటనపై ప్రధానమంత్రి భారత ప్రధాన న్యాయమూర్తితో మాట్లాడారు. ఈ సంఘటన వివిధ వర్గాలలో విస్తృత ఖండనకు దారితీసింది.

## డిజిటల్ అరెస్ట్ మోసాలపై 'సుప్రీం' తీవ్ర ఆందోళన



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా పెరుగుతున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మోసాల్లో డిజిటల్ కేటుగాళ్లు.. తమను తాము పోలీసు, సిబిఐ, ఇడి అధికారులుగా ప్రదర్శించుకుని, తప్పుడు కోర్టు ఆదేశాలు చూపించి అమాయకుల నుంచి డబ్బు దోచేస్తున్నారు. ఈ సైబర్ క్రైమ్‌లు 'సిస్టమ్‌లో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి' అని సుప్రీంకోర్టు హెచ్చరించింది. సుమోటోగా కేసును విచారణకు తీసుకున్న జస్టిస్ సూర్య కాంత్, జయమల్య బాగ్చీలతో కూడిన బెంచ్, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఈ మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ఎఫ్‌ఐఆర్‌ల వివరాలు, దర్యాప్తు పురోగతి, ఫిర్యాదుల సంఖ్య వంటి సమాచారాన్ని అందించాలని కోర్టు రాష్ట్రాల్నీ, యుటిలను ఆదేశించింది. నవంబర్ 3న మరోసారి విచారణ జరుపుతామని చెప్పింది. ఈ అంశం మీద సిబిఐ దర్యాప్తు చేపట్టాలా, లేదా? అనే అంశంపై కోర్టు నిర్ణయాన్ని వెలువరించనుంది. ఈ క్రైమ్‌లు పాన్‌ఇండియా స్థాయిలో, అంతర్జాతీయ లింకులతో (మయన్మార్, థాయ్‌లాండ్ నుంచి) జరుగుతున్నాయని గుర్తించి, అన్ని కేసులను సబిఐకి అప్పగించే అవకాశం ఉందని సూచించింది. సబిఐకి ఈ కేసులను డీల్ చేయడానికి అదనపు వనరులు, సైబర్ ఎక్స్‌పర్టులు అవసరమా? అని కూడా కోర్టు ప్రశ్నించింది. సబిఐ ప్రతినిధి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కొన్ని కేసులపై ఇప్పటికే దర్యాప్తు జరుగుతోందని కోర్టుకు తెలిపారు. ఈ మోసాలు ప్రత్యేకించి సీనియర్ సిటిజన్స్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ఉదాహరణకు హర్యానా అంబాలాలో ఒక వృద్ధ దంపతుల నుంచి రూ.1.05 కోట్లు మోసం చేసిన కేసు (సెప్టెంబర్ 2025) ఆధారంగా కోర్టు స్పందించింది.

## ఎస్‌ఐఆర్‌పై తొందరొద్దు

### ఇసికి జమ్ముకశ్మీర్ సిఎం సూచన



**శ్రీనగర్ :** దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్)కు ఎన్నికల కమిషన్ తొందరపడకూడదని జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సూచించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు వేచి ఉండాలన్నారు. ఎస్‌ఐఆర్‌కు సంబంధించి ఇసి కీలక ప్రకటన చేయడానికి ముందు జమ్ముకశ్మీర్ సిఎం స్పందించారు. అసెంబ్లీ సభ కార్యకలాపాలు సోమవారం వాయిదా పడిన తర్వాత తన కార్యాలయ ఛాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. బిహార్‌లో ఎస్ఐఆర్ గురించి ఇప్పటికే భయాలు ఉన్నాయని, ఈ ప్రక్రియ వల్ల దీన్ని చేపట్టే వారికి ఏమైనా ప్రయోజనాలు ఉంటాయో లేదో ఇంకా స్పష్టంగా తెలియదన్నారు. బిహార్‌లో ఎన్నికలు పూర్తి చేయనివ్వండి, అప్పుడు అది ప్రయోజనకరంగా ఉందో లేదో చూద్దాం. అప్పుడు దేశంలోని మిగిలిన ప్రాంతాలలో దీనిని అమలు చేయడం గురించి మనం మాట్లాడుకోవచ్చు అని ఆయన అన్నారు. దేశవ్యాప్త ఎస్‌ఐఆర్‌కు తొందరపడవద్దని ఆయన పోల్స్ సంఘానికి సూచించారు. లేకపోతే భారత ఎన్నికల సంఘం తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయి, ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీ ఒత్తిడిలో పనిచేస్తున్నట్లు అనిపిస్తుందని, ఇంతకు ముందు కూడా దీనిని చూశామని అన్నారు. జమ్ముకశ్మీర్‌లో సరిహద్దుల పునర్విభజన ప్రజల ప్రయోజనం కోసం కాదు, ఒక రాజకీయ పార్టీ కోసం జరిగిందన్నారు. కొత్త సీట్లు విభజన, వాటిని సృష్టించబడిన విధానం నేరుగా ఒక రాజకీయ పార్టీకి మాత్రమే ప్రయోజనం చేకూర్చిందని, ఇసి ఇలాంటి తప్పు చేయకూడదన్నారు. జమ్ముకశ్మీర్‌లోని నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎన్నిక కోసం నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి), బిజెపి మధ్య అవగాహన ఉందనే కథనాలను అబ్దుల్లా తోసిపుచ్చారు. ఎన్‌సి మూడు సీట్లు గెలుచుకున్నప్పటికీ, గత వారం జరిగిన పోలింగ్‌లో బిజెపి ఒక స్థానంలో విజయం సాధించింది. కాగా, అబ్దుల్లా అలాంటి కథనాలను తిరస్కరిస్తూ తమ మధ్య ఎటువంటి అవగాహన లేదని స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో బిజెపిని నేరుగా ఎదుర్కొనే ఏకైక పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ అని అర్థం చేసుకోవాలని, మరెవరి వల్లా అది సాధ్యం కాదన్నారు. తాము రహస్య ఒప్పందాలు కుదుర్చుకునే వారిం కాదన్నారు. ఒకవేల అలా చేయాల్సి వస్తే బహిరంగంగా చేసి ఉండేవాళ్ళమన్నారు. పాలన దెబ్బతినకుండా తన ప్రభుత్వం, కేంద్రం మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని అబ్దుల్లా అన్నారు. అయితే, ప్రభుత్వాల మధ్య సంబంధాలలో, ఎన్‌సి, బిజెపి మధ్య సంబంధాలలో భారీ వ్యత్యాసం ఉందని ఆయన ఎత్తి చూపారు. ఎన్‌సి, బిజెపి మధ్య ఎటువంటి సంబంధం లేదు, భవిష్యత్తులోనూ ఏర్పడదన్నారు. రాజ్యసభ ఎన్నికలు 'ఫిక్స్‌డ్ మ్యాచ్' అని హంద్వారా ఎమ్మెల్యే సజాద్ గని లోన్ చేసిన ఆరోపణకు స్పందిస్తూ, తాను పాల్గొనడానికి కూడా సిద్ధంగా లేనప్పుడు ఒక వ్యక్తి ఎన్నికలపై ఎందుకు వ్యాఖ్యానిస్తాడో తనకు అర్థం కావడం లేదని అబ్దుల్లా అన్నారు. రాజ్యసభ ఎన్నికల ఫలితంపై మీడియా ఆశ్చర్యంగా వ్యవహరిస్తున్నట్లు అబ్దుల్లా అన్నారు. క్రాస్ ఓటింగ్ చేసిన లేదా ఉద్దేశపూర్వకంగా తమ ఓట్లను వృథా చేసిన ఎమ్మెల్యేల పేర్లు బహిరంగంగా బయటకు రావాలని తాను కోరుకుంటున్నానని ఎన్‌సి నాయకుడు అన్నారు. 'నాలుగు ఓట్లు బిజెపికి అనుకూలంగా పడ్డాయి, బిజెపి ప్రజలను ఆకర్షించడానికి ప్రయత్నించిందని, వారు ఏ ప్రాతిపదికన ఆకర్షితులయ్యారో, కాషాయ పార్టీ మాత్రమే సమాధానం చెప్పగలదన్నారు.

## తొక్కిసలాట బాధిత కుటుంబాలతో విజయ్ భేటీ



**చెన్నై :** తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట జరిగిన నెల రోజుల తరువాత బాధిత కుటుంబాలను నటుడు, టివికె చీఫ్ విజయ్ సోమవాం మహాబలిపురంలో కలిశారు. సమావేశ వేదిక అయిన ఓ రిసార్ట్‌కు కరూర్ నుండి మొత్తం 37 కుటుంబాలను తరలించినట్లు తమిళగ వెట్రీ కజగం (టివికె) వర్గాలు తెలిపాయి.ఇది ఒక రహస్య సమావేశమని, తమ నాయకుడు వారిని వ్యక్తిగతంగా కలిశారని, బాధిత కటుంబాలకు భోజనం కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ కుటుంబాలకు విద్య, స్వయం ఉపాధి, గృహనిర్మాణంతో పాటు ఆర్థిక సహాయం అందిస్తామని విజయ్ హామీ ఇచ్చారని వర్గాలు తెలిపాయి. అయితే బాధిత కుటుంబాలను మహాబలిపురానికి తరలించినందుకు వారికి విజయ్ క్షమాపణలు చెప్పారు. అధికారుల నుండి అనుమతి పొందలేక పోయినందున తాను కరూర్‌ను సందర్శించలేనన్నారు. త్వరలోనే కరూర్‌లో వారిని తప్పకుండా సందర్శిస్తానని ఆయన హామీ ఇచ్చారు. భావోద్వేగానికి గురైన టీవీకే చీఫ్.. ఈ విషాద ఘటనకు వారి క్షమాపణ కోరారు. తమ ప్రియమైన వారి నష్టాన్ని తాను ఎప్పటికీ భర్తీ చేయలేకపోయినా, బాధిత కుటుంబాలను తన సొంత కుటుంబాలలా చూసుకుంటానని మూడు గంటలకు పైగా జరిగిన వ్యక్తిగత సమావేశంలో ఆయన చెప్పారని పార్టీ వర్గాలు తెలిపాయి. ముందుగా, బాధితుల కుటుంబ సభ్యులను ఐదు బస్సుల్లో తీసుకువచ్చి. మధ్యాహ్నం ఇక్కడి నుండి దాదాపు 400 కి.మీ దూరంలో ఉన్న కరూర్‌కు తిరిగి తీసుకువెళతారని ఆ వర్గాలు తెలిపాయి. విజయ్ తన ప్రియమైన వారిని విడిచి వెళ్ళిన కుటుంబాలను వ్యక్తిగతంగా కలవడానికి, తన సంతాపాన్ని తెలియజేయడానికి వీలుగా రిసార్ట్‌లో విజయ్ టివికె సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సెప్టెంబర్ 27న విజయ్ ప్రసంగించిన టివికె సమావేశంలో జరిగిన తొక్కిసలాటలో 41 మందిప్రాణాలుకోల్పోగా,60మందికి పైగా గాయపడ్డారు. విజయ్ తన సంతాపాన్ని, సానుభూతిని ప్రకటించిన రిసార్ట్‌ను సందర్శించవద్దని టివికె నాయకత్వం అంతకుముందు తన కార్యకర్తలను ఆదేశించింది. తొక్కిసలాట కారణంగా నిలిపివేయబడినతనరాజకీయ ప్రచార కార్యక్రమాన్ని విజయ్ తిరిగిప్రారంభించేఅవకాశంఉందని తెలిపింది.

## అంబులెన్స్‌లు ఎద్దులబండ్లుగా మారాయ్

### ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై ఎస్‌పి చీఫ్ అఖిలేశ్ యాదవ్ ధ్వజం




**హమీర్‌పూర్/లక్నో :** ఉత్తరప్రదేశ్ హమీర్‌పూర్ జిల్లాలో ఒక గర్భిణి బురద, నీటితో నిండిన, చదును చేయని రోడ్డు గుండా ఎద్దుల బండిపై ఆసుపత్రికి తీసుకెళ్తున్న వీడియో వైరల్ కావడంపై సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో అంబులెన్స్ బాధిత ఇంటివరకుచేరుకోలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ఆరోగ్య మంత్రి ఉత్సవ ప్రదర్శనలకు వెళ్లడం మానుకుని ప్రజల కష్టాల పట్ల శ్రద్ధ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం అంబులెన్స్‌లను ఎద్దులబండ్లుగా మారుస్తుందని ఆరోపిస్తూ అఖిలేశ్ ఒక వీడియోను ఎక్స్‌లో షేర్ చేశారు. ఉత్తర ప్రదేశ్‌లో ఎలాంటి అభివృద్ధి జరుగుతుందని ప్రశ్నించారు. బిజెపి దుష్ట పాలనలో అంబులెన్స్‌లు ఎద్దులబండ్లుగా మారాయని,ట్రిలియన్‌డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఎద్దుల బండ్లపై నడుస్తుందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తన తదుపరి క్షేత్ర పర్యటనలో రోడ్లు, అంబులెన్స్‌ల పరిస్థితిని పరిశీలించాలని, అవసరమైతే ఢిల్లీ బైనాక్యులర్లు లేదా డ్రోన్‌లను ఉపయోగించాలని డిమాండ్ చేశారు. కాగా, రోడ్డు సరిగా లేక ఓ గర్భిణి ఆసుపత్రికి ఎద్దులబండిలో వెళ్లిన ఘటన శనివారం పర్సద్వా దేరా గౌ ఘాట్ చాని గ్రామం లో జరిగింది. బురదమయమైన, చదును చేయని రోడ్డు కారణంగా అంబులెన్స్ చిక్కుకుపోవడంతోగర్భిణినిఆమె 60ఏళ్ల మామ కృష్ణ కుమార్ కేవత్ ఎద్దుల బండిపై ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సిసోలోర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తీసుకెళ్లాడు. చిత్తడినేలలు, అసమానమైన ట్రాక్ ద్వారా ప్రయాణం దాదాపు మూడు గంటలు పట్టింది. ప్రసవానికిఇంకా రెండు రోజులుమాత్రమే ఉందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేసి, ప్రాథమిక చికిత్స తర్వాత ఆమెను డిశ్చార్జ్ చేశారు. ప్రతి వర్షాకాలంలో ఈ ప్రాంతంలోని దాదాపు 500 మంది నివాసితులు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రోడ్డు బురదమయంగా మారి, సమీప పట్టణాల నుండి వారిని వేరు చేస్తుందని స్థానికులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తమ భుజాలపై లేదా ఎద్దుల బండ్లపై రోగులను మోసుకెళ్లడం తప్ప తమకు వేరే మార్గం లేదని సామాజిక కార్యకర్త అరుణ్ నిషాద్ పేర్కొన్నారు. గత సంవత్సరంమార్చిలోగ్రామస్తులు సరైన రోడ్డును డిమాండ్ చేస్తూ ఆరు రోజుల నిరసన చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత నిర్మాణం ప్రారంభమవుతుందని అప్పటి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ వారికి హామీ ఇచ్చారని, కానీ ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం గడిచినా ఎటువంటి పని ప్రారంభించలేదని ఆయన అన్నారు. తమ గ్రామాన్ని ప్రధాన రహదారినెట్‌వర్క్‌కుఅనుసంధానించే రహదారి నిర్మాణం జరిగేలా చూడాలని జిల్లా యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యేకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## డిఎంకె, కాంగ్రెస్ ఒకే మార్గంలో ప్రయాణం

**చెన్నై :** డిఎంకె, తమ మిత్రపక్షమైన కాంగ్రెస్ ఒకప్పుడు వేర్వేరు మార్గాల్లో నడిచి ఉండవచ్చు కానీ ఇప్పుడు దేశ ప్రయోజనాల దృష్ట్యా ఒకే వైపు ఉన్నాయని అధికార డిఎంకె అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టం చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో తనకున్న స్నేహపూర్వక సంబంధాలను డిఎంకె చీఫ్ హైలైట్ చేస్తూ, కాంగ్రెస్ నాయకుడు తనను అన్నయ్యగా భావిస్తున్నారని అన్నారు. విరుధునగర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడి కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరైన సిఎం మీడియాతో మాట్లాడారు.

## యుద్ధ తరహా పరిస్థితులకు సిద్ధం

### సరిహద్దుల్లో ఎప్పుడైనా, ఏదైనా జరగొచ్చు : రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ:** యుద్ధ తరహా పరిస్థితులు ఎదుర్కోవడానికి దేశం ఎల్లప్పుడూ అనివార్యంగా సిద్ధంగా ఉండాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో సోమవారం ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఏడాది మే నెలలో పాకిస్థాన్‌తో జరిగిన నాలుగు రోజుల సైనిక సంఘర్షణ తరహా పరిస్థితులేవైనా సరిహద్దుల వెంట ఎప్పుడైనా జరగవచ్చుననీ, అందువల్ల అలాంటి వాటిని ఎదుర్కోవడానికి దేశం సిద్ధంగా ఉండాలని అన్నారు.'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా భారతదేశం స్పందించి గట్టి సమాధానం చెప్పినప్పటికీ కూడా దీనిని ఒక ఉదాహరణగా తీసుకుని అధ్యయనం చేసి భవిష్యత్తులో ఎదురయ్యే జాతీయ భద్రతా సవాళ్ళ ప్రతిఘటన కార్యాచరణకు ఒక ప్రణాళికగా పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఈ ఏడాది మే 7 నుండి 10వ తేదీ వరకూ నిగిప శక్తిమంతమైన సైనికచర్య సందర్భంగా దేశీయంగా ఉత్పత్తి చేసిన సైనిక పరికరాలనే సమర్థవంతంగా ఉపయోగించామని చెప్పారు. ఈ పరికరాలే దేశానికి ప్రాంతీయంగా, అంతర్జాతీయంగా కీర్తిని తెచ్చిపెట్టాయన్నారు.''ఆపరేషన్ సిందూర్''ను ఒక ఉదాహరణగా తీసుకుని అధ్యయనం చేయాలి, భవిష్యత్ కార్యాచరణకోసం పాఠాలు నేర్వాలి, మరోసారి సరిహద్దుల్లో ఎక్కడైనా, ఎప్పుడైనా, ఇలాంటి ఘటన ఏదైనా జరగవచ్చుననే విషయాన్ని ఈ సైనిక చర్యరుజువుచేసింది''అన్నారు.అందువల్ల మనం యుద్ధంతరహాపరిస్థితులనుఎదుర్కోవడానికిఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి, ప్రస్తుతం ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితులు నెలకుని ఉన్నాయి, ఈ పరిస్థితులపై ప్రతి రంగంలోనూ చాలా లోతైన అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది, ఈ అనిశ్చితికి దేశీయాకరణ సాధించడం ఒక్కటే ప్రధాన మార్గం, అందుకు మనం సన్నాహాలు చేసుకోవాలి,సవాళ్ళు ఎదుర్కోవాలంటే దేశీయంగా మనల్ని మనం సిద్ధం చేసుకోవడం ముఖ్యం అన్నారు. ''బాగా వేళ్ళూనుకున్న ప్రపంచవ్యవస్థ ఇప్పుడు బలహీనంగా ఉంది, రోజు రోజుకూ అనేక ప్రాంతాలలో సంఘర్షణాత్మక మండలాలు పెరుగుతున్నాయి, అందువల్ల భారత దేశం తన భద్రతను, భద్రతా వ్యూహాలను పునర్నిర్వచించుకోవాల్సిన అవసరం ఉంది, భారతదేశ 'ఆకాశ్' క్షిపణ వ్యవస్థ శక్తిసామర్థ్యాలను యావత్ ప్రపంచం కళ్ళారా చూసింది, బ్రహ్మోస్,అక్షతీర్ గగనతల రక్షణ నియంత్రణ వ్యవస్థను, ఇతర దేశీయ పరికరాల సామర్థ్యాలను యావత్ ప్రపంచం గమనించింది, దేశీయంగా మనం తయారు చేసుకున్న పరికరాలు, వేదికలను ఆపరేషన్ సిందూర్ సందర్భంగా సమర్థంగా ఉపయోగించుకుని చూపిం చాం'' అన్నారు. ఎంతో పరాక్రమవంతులైన భారతదేశ సైనికబలగాలకే ఈ సైనిక చర్యల విజయ ఘనత చెందుతుందన్నారు. దేశ సైన్యం, నావికాదళం, వైమానికదళంతోపాటుమరోవైపు భారత పరిశ్రమ కూడా ఒక కీలక మూలస్తంభం, పెద్ద కవచం అన్నారు.


**PRATAP NARENDER REDDY COLLEGE OF PHARMACY**
( Approved by AICTE, PCI and Affiliated to JNTUH )
1-117&1-118 Peddashapur (Vill) Shamshabad (M), Rangareddy (Dist) - 509329
Ph: 08413-255255, 99129140488, 9441113576, 95733064547

B.PHARMACY/ PHARMA-D/. M.PHARMACY Spot / Category-B Adnissions - 2025 - 26

| COURSE | B.Pharmacy | Pharma - D | EAMCET CODE PNRP |
|---|---|---|---|
| Intake | 100 | 30 | |
| 'B' Cat. Seats | 30 | 09 | |

PEGCET - Category - B Admissions - 2025 - 26

| COURSE (M. Pharmacy) | Intake | 'B' Cat | PGECET CODE PNRP1 |
|---|---|---|---|
| Pharmaceutics | 15 | 04 | |
| Pharmaceutical Analysis | 15 | 04 | |

Application forms and instructions to the candidates can be obtained from the College office, filled application forms can be submitted in the college office , admission will be made as per the guidelines of TGCHE and Govt of TG.
Sd/- Principal

**CHILKUR BALAJI COLLEGE OF PHARMACY**
( Approved by AICTE, PCI and Affiliated to JNTUH )
Azeeznagar (Vill) Moinabad (M), Rangareddy (Dist) - 509325
Ph: 9290403667, 6302464946

B.PHARMACY/ PHARMA-D/. M.PHARMACY Spot / Category-B Adnissions - 2025 - 26

| COURSE | B.Pharmacy | Pharma - D | EAMCET CODE CBCP |
|---|---|---|---|
| Intake | 100 | 30 | |
| 'B' Cat. Seats | 30 | 09 | |

PEGCET - Category - B Admissions - 2025 - 26

| COURSE (M. Pharmacy) | Intake | 'B' Cat | PGECET CODE CBCP1 |
|---|---|---|---|
| Pharmaceutics | 15 | 04 | |
| Pharmaceutical Analysis | 15 | 04 | |

Application forms and instructions to the candidates can be obtained from the College office, filled application forms can be submitted in the college office , admission will be made as per the guidelines of TGCHE and Govt of TG.
Sd/- Principal

**VISION College Of Pharmacy Sciences & Research**
( Approved by AICTE, PCI and Affiliated to JNTUH )
RNS. Colony, Boduppal, Medipally (M), Medchal - Malkajgiri (Dist) - 509329
Ph:82297101215,8297101206

B.PHARMACY/ PHARMA-D/. M.PHARMACY Spot / Category-B Adnissions - 2025 - 26

| COURSE | B.Pharmacy | Pharma - D | EAMCET CODE VPRG |
|---|---|---|---|
| Intake | 100 | 30 | |
| 'B' Cat. Seats | 30 | 09 | |

PEGCET - Category - B Admissions - 2025 - 26

| COURSE (M. Pharmacy) | Intake | 'B' Cat | PGECET CODE VPRG1 |
|---|---|---|---|
| Pharmaceutics | 15 | 04 | |
| Pharmaceutical Analysis | 15 | 04 | |
| Regulatory Affairs | 15 | 04 | |

Application forms and instructions to the candidates can be obtained from the College office, filled application forms can be submitted in the college office , admission will be made as per the guidelines of TGCHE and Govt of TG.
Sd/- Principal


**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 332 OF 2025**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant

VERSUS

**M.BHARATH & OTHERS** ...Opponents

1. Mudigonda Bharath S/O Sarvesham Aged About 47 Years Occ: Business. R/O. H.No.5-1- 3,Kothur, Hanamkonda.
2. Adluri Ramesh Chary S/O Rajamouli Aged About 60 Years Occ: Medical officer Damera . R/O. H.No. 7-3-31,Machilibazar, Hanamkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case, will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS, WARANGAL**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 333 OF 2025**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** ..... Disputant

VERSUS

**D.PADMA & OTHERS** ......Opponents

1. Deshaboina Padma W/O Rammurthy Aged About 46 Years Occ: Business. R/O. H.No. 2-9-697/3, NGO's Colony, Hanamkonda.
2. Deshaboina Rammurthy S/O Narsaiah Aged About 59 Years Occ:Driver Kakathiya University Warangal. R/O. H.No. 2-9-697/3, NGO's Colony, Hanamkonda.
3. Nakkala Yadagiri S/O Ilaiah Aged About 50 Years Occ:Book Keeper Kakathiya University Warangal. R/O. H.No. 2-4-1326/1, Gandhinagar, Hanamkonda.
4. Chigiri Pranaykumar S/O Mondaiah Aged About 55 Years Occ:Asst.Registrar Kakathiya University Warangal. R/O. H.No.2-1-1267;Naimnagar, Hanamkonda.
5. Thota Prabhakar S/O Ilaiah Aged About 58 Years Occ:Care Taker-II Kakathiya University Warangal. R/O. H.No.55-1-451, Bheemram, Hanamkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 334 OF 2025**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** ..... Disputant

VERSUS

**G.SHIVA & OTHERS** ...Opponents

1. Gottimukkula Shiva S/O Srinivas Aged About 32 Years Occ: Business. R/O. H.No.10- 11-102, Ramavari Street, Girmajipet, Warangal.
2. Konda Kiran S/O Narsaiah Aged About 35 Years Occ:Business.R/O. H.No.2- 18, Shayampet, Jagampalli, Peddakodepaka, Warangal.
3. Gottimukkula Srinivas S/O Laxminarayana Aged About 53 Years Occ: Chainman at Director of Town & Country Plainning at warangal.R/O. H.No. 10-11-102, Ramavari Street, Girmajipet, Warangal.
4. Mittapalli Venugopal Rao S/O Janardhan Aged About 57 Years Occ: Superintendent at Director of Town & Country Plainning at warangal. R/O. H.No.8-7-17/B,Girmjipet, Opp: CKM Hospital, Warangal.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 335 OF 2025**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant

VERSUS

**M.SAMPATH & OTHERS** .....Opponents

1. Muddangula Sampath S/O Kommalu Aged About 40 Years Occ: Civil Contractor. R/O. H.No. 4-85/1, Ashoknagar, Khanapur, Pakal ashoknagar, Warangal.
2. Vattam Veeraswamy S/O Kannaiah Aged About 43 Years Occ: Teacher MPPS Masamally. R/O. H.No. 2-35-1,Sadhireddy Pally, Warangal.
3. Vattam Venkatesh S/O Laxmaiah Aged About 38 Years Occ: Teacher Govt. TWAHS Sadhireddy pally. R/O. H.No. 2-47, Sadhireddy Pally, Warangal.
4. Goggali Venkanna S/O Veeraiah Aged About 41 Years Occ:Teacher. R/O. H.No. 6-15, Ashoknagar, Khanapur, Pakal ashoknagar, Warangal.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR / DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 336 OF 2025**

Between:-

**M/s. Shriram chits (India) Pvt Ltd., Warangal-I Branch, Rep by its GPA Holder cum Legal Managar,** .....Disputant

VERSUS

**M.BHARATH & OTHERS** ......Opponents

2. Mudigonda Thirupathi S/O Sarvesham Aged About 43 Years Occ: Business. R/O. H.No. 5-1-3, Kothur, Hanamkonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

**BEFORE THE HON'BLE CHIT ARBITRATOR THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATOR AT WARANGAL**

**ABR. NO. 337 OF 2025**

Between:-

**M/s. Advaita Chit Funds India Pvt. Ltd., Hanamkonda Branch, Rep by its GPA Holder cum Foreman,** .....Disputant

VERSUS

**G.PRADEEP REDDY & OTHERS** ......Opponents

1. Sri. Gottimukkula Pradeep Reddy, S/o, Sambireddy, Age: 25 Yrs, Occu: Business, R/o:H.No:5-9-93/1, Sikhwada, Kishanpura, Hnaumakonda.
2. Sri. Siripuram Chandra Mouli, S/o, Rajaiah, Age: 52 Yrs, Occu: S.G.T, R/o: H.No: 8-4-90/A, Gandhinagar, Near Lic Office, Siricilla, Karimnagar.
3. Sri. Nalla Bhoomaiah, S/o, Gangaram, Age: 50 Yrs, Occu: G.H.M. R/o:H.No:5-83. Vill: Manoharraopet, Mdl: Korutla, Dist: Jagtyal.
4. Sri. Madagani Raghu Nandan, S/o, Narsimha, Age: 51 Yrs, Occu: S.A, R/o: H.No: 4-3-180/2, Padmanagar, Jagityal.
5. Sri. Chitti Jagadish, S/o, Rajanna, Age: 52 Yrs, Occu: Asst. Director, R/o:H.No:1-9-1117/A, Postal Colony, Hanumakonda.
6. Sri. Bochu Prasada Rao, S/o, Saraiah, Age: 44 Yrs, Occu: S.A.R/o:H.No:2-1-761, Lashkarbazar, Naimnagar, Hanumakonda.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is posted on. **07.11.2025** for your appearance. On that day you have you appear in person at **11-00 a.m** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

**CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS WARANGAL.**

ప్రజాపక్షం
మంగళవారం, 28 అక్టోబరు

# చైనా 15వ పంచవర్ష ప్రణాళిక

ప్రణాళికాబద్ధ అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలు సరైన మార్గసూచికలు. మన దేశంలో స్వాతంత్ర్య పోరాటకాలంలో మొగ్గతొడిగిన ప్రణాళికావిధానం, స్వాతంత్ర్యానంతరం ప్రాణం పోసుకుంది. నవ స్వతంత్ర దేశాలకు ఆశాజ్యోతిగా వెలుగొందిన సోవియట్ యూనియన్ అనుసరించిన ప్రణాళికా విధానం భారత్ లాంటి దేశాలకు ప్రేరణ అయింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం మిశ్రమ ఆర్థిక వ్యవస్థతోపాటు పంచవర్ష ప్రణాళిక విధానం ఎంచుకుంది. దేశ అవసరాలు, అవకాశాలు, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికా సంఘం దేశాభివృద్ధికి రూపశిల్పి అయింది. నెహ్రూ పొడగిట్టని బిజెపివారు కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి నీతి ఆయోగ్ ఏర్పాటు చేసుకున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ఆదేశిక శిఖరాలకు చేరిన ప్రభుత్వరంగాన్ని ధ్వంసం చేస్తూ ప్రైవేటురంగానికి పెద్దపీట వేస్తున్నారు. కాగా మన పొరుగు దేశమైన సోషలిస్టు చైనా ప్రజా రిపబ్లిక్ ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధిని కొనసాగిస్తూ ప్రపంచంలో అమెరికా తదుపరి రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ద్రవ్యోల్బణ భారం, వాణిజ్య యుద్ధాలు, భౌగోళిక–రాజకీయ సంఘర్షణలతో సతమతమవుతున్న వాతావరణంలో చైనా కమ్యూనిస్టు పార్టీ 20వ కేంద్ర కమిటీ నాల్గవ ప్లీనరీ సమావేశం అక్టోబర్ 23న 15వ పంచవర్ష ప్రణాళిక( 2026–2030) సిఫారసులు ఆమోదించింది. అది గత 5సంవత్సరాల విజయాలను పటిష్ఠం చేసుకుంటూ స్వావలంబన, సమష్టి సంక్షేమంతో కూడిన భవిష్యత్ నిర్మాణానికి బాటలు వేస్తుంది. 2035 నాటికి సోషలిస్టు ఆధునికీకరణ చైనా లక్ష్యం. ప్రపంచం అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతుండగా, క్రమశిక్షణాయుత పరిపాలనకు, దీర్ఘకాలిక దృష్టికి, లాభాలకన్నా ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వటానికీ ఇది సాక్ష్యంగా నిలుస్తుంది.

చైనా 14వ ప్రణాళిక కాలంలో (2021–2025)5.5 శాతం చొప్పున సగటు వార్షిక వృద్ధిరేటు నమోదు చేసింది. అంటే ఆర్థిక వ్యవస్థకు 35ట్రిలియన్ యువాన్‌లు జతచేసిం ది. కోట్లాది మందిని దారిద్ర్యం నుండి గట్టెక్కించటంలో, విద్య, ఆరోగ్య సదుపాయాలు పెంపుచేయటంలో, పారిశ్రామికాభివృద్ధిలో అది ప్రతిఫలించింది.

15వ పంచవర్ష ప్రణాళికకు ఆరు మార్గదర్శక సూత్రాలపై ఆధారపడింది. స్థూలం గా పార్టీ నాయకత్వం, ప్రజలకు ప్రథమ ప్రాధాన్యత, అధిక నాణ్యతతో కూడిన అభివృద్ధిని అనుసరించటం, సంస్కరణలు ముందుకు తీసుకెళ్లటం, శక్తిమంతమైన పాలనతో మార్కెట్లను సమర్థవంతంగా సమతౌల్యంతో నిర్వహించటం, వృద్ధి, భద్రత రెండింటినీ పరిరక్షించటం. బయటనుండి ఎదురవుతున్న సుంకాల సవాళ్లు, సరఫరా చెయిన్‌లకు అంతరాయం వంటి ఇబ్బందులను ఎదుర్కొంటూనే జి జిన్‌పింగ్ నాయకత్వంలో పార్టీ దృఢసంకల్పంతో ముందుకు సాగుతుందని ప్లీనరీ పునరుద్ఘాటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహా ఆధునిక టెక్నాలజీలను ఉపయోగించుకుంటూ ఆధునిక పరిశ్రమల వ్యవస్థను నిర్మించాలని ఆదేశించింది. చైనాను అణచివేయటానికి బయటనుండి ఉత్పన్నమయ్యే తుపానులను తిప్పికొట్టటానికి సైన్స్ – టెక్నాలజీలో స్వావలంబన ఆవశ్యకతను వక్కాణించింది.

దేశీయ మార్కెట్‌ను బలోపేతం చేయటం, వ్యవసాయాన్ని వేగవంతంగా ఆధునికీకరించటం, పట్టణ–గ్రామీణ అభివృద్ధిని సంలీనం చేయటాన్ని ఈ ప్రణాళిక నిర్దేశించింది. అసమానతలు పెరుగుతున్న ప్రపంచంలో ఉమ్మడి సౌభాగ్యాన్ని సమకూర్చే అభివృద్ధి నమూనాను చైనా ఎంచుకుంది. 'అందమైన చైనాను నిర్మించుదాం' బ్యానర్ కింద హరిత పరివర్తనకు ప్రాధాన్యత ఇస్తున్నది. పునరుజ్జీవ ఇంధన వ్యవస్థల ఏర్పాటులో చైనా ఇప్పటికే ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉంది.

వాణిజ్యం, పెట్టుబడిలో కొత్త పుంతలు తొక్కటంతోపాటు జాతీయ భద్రత పటిష్టతకై భద్రతా వ్యవస్థను ఆధునికీకరించాలని ప్లీనరీ వక్కాణించింది. చైనా, ఆధిపత్యంకన్నా దౌత్యానికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పింది. ఆఫ్రికానుండి లాటిన్ అమెరికా వరకు బెల్ట్–రోడ్డు కారిడార్‌ల నిర్మాణ చొరవను రుణ ఉచ్చుగా విమర్శకులు ఆరోపణలు చేయటాన్ని ఖండిస్తూ, అది మౌలిక వసతులను, సామర్థ్యాలను నిర్మించే భాగస్వామ్యం అని నొక్కి చెప్పింది.

ఈ ప్రణాళికను నిరంకుశ పెత్తందారీ బ్లూప్రింట్‌గా వాషింగ్టన్, బ్రస్సెల్స్‌లో విమర్శకులు ఖండించవచ్చు. అయితే 140కోట్ల ప్రజల వాణిని, చరిత్ర పాఠాలను వినడంవల్ల చైనా నమూనా వర్థిల్లుతున్నది. పశ్చిమ దేశాలు స్వల్పకాలిక ఎన్నికల విజయాలను ఉద్దేశించిన ప్రణాళికలు అనుసరిస్తుంటే, చైనా, పదేళ్ల ముందు అవసరాలతో ప్రణాళిక రచిస్తుంది. డిజిటల్ కాలానికి సోషలిజాన్ని అనువర్తింపజేస్తున్నది. ఈ ప్రయాణంలో 15వ ప్రణాళిక ఒక లింకు.

# దారుణాల భూమి...ఉత్తరప్రదేశ్



అరవింద్ రాజ్ స్వరూప్
సిపిఐ యుపి రాష్ట్ర సమితి కార్యదర్శి

భారతీయ జనతా పార్టీ పాలనలో దళితులపై పెరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉత్తరప్రదేశ్ (యుపి) రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తోంది. రాష్ట్రస్థాయిలో కూడా ఇటువంటి దురాగతాలను సిపిఐ వ్యతిరేకిస్తోంది. దళితులపై పెరుగుతున్న దారుణాలకు వ్యతిరేకంగా పార్టీ జిల్లా శాఖల అధ్వర్యంలో 2025 అక్టోబర్ 16న ఉత్తరప్రదేశ్ అంత టా ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించి అధికారులకు మెమోరాండం సమర్పించడం ద్వారా పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. రాష్ట్రవ్యాప్తం గా ఉన్న పార్టీ జిల్లా శాఖలు జిల్లా యంత్రాంగం ద్వారా గౌరవ రాష్ట్రపతికి ఒక మెమోరాండం సమర్పించాయి. మీడియా, వార్తాపత్రికల లో దళితులు, మహిళలు లేదా మతపరమైన మైనారిటీలపై జరిగిన దారుణాల గురించి చదవకుండా లేదా వినకుండా ఒక్క రోజు కూడా గడవదని ఆ మెమోరాండం పేర్కొంది.

ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం తన రోజువారీ ప్రచారంలో రాష్ట్రాన్ని ఆదర్శవంతమైన రాష్ట్రంగా చెప్పుకుంటోంది. వాస్తవానికి, క్షేత్రస్థాయిలో పరిస్థితి అలా లేదు. ప్రతిరోజూ, మీరు ఒక వార్తాపత్రికను తీసుకుంటే, ఎక్కడో ఒకచోట దళితులపై జరిగిన దారుణాలకు సంబంధించిన సంఘటనలు కనిపిస్తూనే ఉంటాయి. భూస్వామ్య, మనువాద, మతతత్వ, కార్పొరేట్ ఆధారిత వర్గ ఆలోచనలను జాతీయవాదం ముసుగులో ఉన్న రాష్ట్రంలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం నిజంగా అనుసరిస్తోంది. అక్టోబర్ మొదటి పక్షం రోజుల్లో యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంఘటనలు రాష్ట్రంలో చోటుచేసుకున్నాయి. రాయ్‌బరేలిలో హరిఓం వాల్మీకి అనే దళితుడిని దారుణంగా హత్య చేశారు. కులతత్వంతో నరనరాన విషం కమ్ముకున్న ఒక న్యాయవాది సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తిపై బూటు విసిరే నేరానికి ఒడిగట్టాడు. హర్యానాలోని దళిత ఐపిఎస్ అధికారి పురాన్ కుమార్ ఎంతో మానసిక గాయానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. లక్నో జిల్లాలోని బంత్రా పట్టణంలో 11వ తరగతి విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగినప్పటికీ యుపి ప్రభుత్వం కనీసం ఖండించలేదు.

''భారతదేశంలో నేరాలు 2023'' పేరుతో సెప్టెంబర్ 30, 2025న నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) తాజా నివేదికలో, యుపిలో నేరాలు అత్యధికంగా జరిగినట్టు పేర్కొంది. ఉత్తరప్రదేశ్ (యుపి) భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం. 2023లో యుపిలో దాదాపు 7.92 లక్షల మొత్తం గుర్తించదగిన నేరాలు నమోదయ్యాయి (దాని జనాభా నిష్పత్తిలో అత్యధికం), యుపిలో నేరాల రేటు 2022లో 171.6గా ఉంది. 2023లో నేరాల సంఖ్య భారీగా పెరిగింది. మొత్తం కేసులు 8 శాతం పెరిగాయి. తీవ్రమైన నేరాలలో హత్య, అటువంటి నేరాలకు పాల్పడిన వారి సంఖ్య: 3,206 కేసులు. కిడ్నాప్ కేసులు:16,663 (దేశంలో అత్యధికం, 2022లో 16,262 నుంచి పెరుగుదల). ఉత్తరప్రదేశ్‌లో నేరాల రేటు 2022 లో 171.6 గా ఉంది, ఇది 2023లో పెరిగింది. ఆ సంవత్సరం మొత్తం కేసులు ఎనిమిది శాతం పెరిగాయి. తీవ్రమైన నేరాలలో హత్య కేసులు 3,206; కిడ్నాప్ కేసులు 16,663 (దేశంలో అత్యధికం 2022 లో 16,262 నుంచి పెరుగుదల) నమోదయ్యాయి. ఈ రేటు జాతీయ సగటు కంటే అత్యధికం. మహిళలపై మొత్తం నేరం కేసులు యుపిలో దాదాపు 59,445 నమోదయ్యాయి. ఇంత పెద్ద సంఖ్యలో కేసులు నమోదుకావడం దేశంలోనే అత్యధికం. నేరాల రేటు లక్షకు 58.6 గా ఉంది. వరకట్న మరణాలు 7,151 కేసులు నమోదయ్యాయి. ఇవి కూడా దేశంలోనే అత్యధికం. భర్త, బంధువుల క్రూరత్వానికి సంబంధించిన కేసులు కూడా అత్యధికంగానే నమోదయ్యాయి. అత్యాచార కేసులు3,516చోటు చేసుకున్నాయి. ఇందుకు సంబంధించి రాజస్థాన్ తర్వాత యుపి అగ్రస్థానంలో ఉంది.రాజస్థాన్‌లో 5078 కేసులు నమోదయ్యాయి. కిడ్నాపింగ్, హైజాక్ కేసులు అత్యధిక సంఖ్యలోనే నమోదయ్యాయి.




పిల్లలపై నేరాలకు సంబంధించి చూస్తే మొత్తం 18,852 కేసులు నమోదయ్యాయి. ఇందుకు సంబంధించి మధ్యప్రదేశ్ 22,393, మహారాష్ట్ర 22,390 తర్వాత స్థానంలో యుపి ఉన్నది. నేరాల రేటు లక్షకు 22.1 గా ఉంది, పోక్సో చట్టం కింద 10,089 కేసులు నమోదయ్యాయి. సైబర్ నేరాలకు సంబంధించి మొత్తం 10,794 కేసులు నమోదయ్యాయి. (తెలంగాణ 18,236, కర్నాటక 21,889 తర్వాత యుపిది మూడో స్థానం). రాష్ట్రంలో ఈ నేరాల పెరుగుదల తీరు ఇలావుంది. 2022లో 10,117 కేసులు మాత్రమే నమోదయ్యాయి. షెడ్యూల్డ్ కులాలు, తెగలపై (ఎస్‌సి, ఎస్‌టిలు) నేరాలకు సంబంధించి ఎస్‌సిలపై 15,130 కేసులు (దేశంలోనే అత్యధికం. మొత్తం 57,789లో 26%).






ఎస్‌టిలపై కేసులకు సంబంధించి రాజస్థాన్, మధ్యప్రదేశ్ తర్వాత మూడో స్థానంలో ఉంది. అయితే, జాతీయ సగటు కంటే ఇక్కడి కేసుల రేటు ఎక్కువే. దిగ్భ్రాంతి కలిగించే ఈ గణాంకాలు స్వయంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో విడుదలయ్యాయి. ఈ గణాంకాలు చాలా భయపెడుతున్నాయి. అందువల్ల పైన పేర్కొన్న నేరాల సంఖ్యలు ఏమాత్రం ఊహాజనితంకాదు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు విరుద్ధమైన ఒక తత్వశాస్త్రం, కథనం, ఎస్‌సి, ఎస్‌టిలు, మహిళలపై జరిగే దారుణాల వెనుక ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ గట్టిగా విశ్వసిస్తోంది. దేశ, రాష్ట్ర ప్రజలు ఈ విధమైన విచ్ఛిన్నకర, విధ్వంసకర కుయుక్తుల ను ఏమాత్రం అంగీకరించరనేది విస్పష్టం. ఈ విధమైన భయానక నేరాలకు అడ్డుకట్టవేయాలి. దోషులపై తక్షణం, కఠిన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధిత ప్రజలకు అన్ని విధాలుగా తగినంత ఆర్థిక, సామాజిక, భావోద్వేగ మద్దతును అందించాలి.

*(న్యూయేజ్ అక్టోబర్ 26 నవంబర్1 సంచిక)*

# ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం ఎక్కడ?



ప్రొ.టి.ప్రభాకర్‌రెడ్డి
ఆర్థిక శాస్త్రవేత్త

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాల పనితీరు ఎంత పారదర్శకంగా ఉంటే ప్రజలు అంత నమ్మకాన్ని చూపిస్తారు. ప్రజలకు దగ్గరగా ఉండి, వారి అవసరాలను గుర్తించి, వాటికై పనిచేస్తే అవి మళ్లీమళ్లీ అధికారంలోకి రావడానికి అవకాశాలు మెండు. పదేళ్ల పరిపాలనలో బి.ఆర్.ఎస్ తన పెట్టుబడిదారి పోకడలతో, భూస్వామ్య లక్షణాలతో, కార్పొరేట్లతో స్నేహంచేసి సామాన్య ప్రజలని మరచిపోయింది. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసి, అభివృద్ధి అంకెలగారడీతో ప్రజలను నమ్మించి రెండు మార్లు సఫలీకృతమైనప్పటికిని మూడోసారి బోర్లాపడింది. పరిపాలన డొల్లతనం ప్రజలకి అర్థమై బి.ఆర్.ఎస్ పైన ఏ మాత్రం నమ్మకం లేకుండా పోయింది. దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్టులోని ఇబ్బందులు ప్రజలకు ఇప్పుడిప్పుడే ప్రస్ఫుటంగా కనబడుతున్నాయి.

ఇదిలా ఉంటే నిన్నటి వార్తల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల్లో దాదాపుగా 15,000 కోట్ల రూపాయలు దారిమళ్లినట్లుగా వార్తాకథనాలు మరోకవైపు కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకి పిఎఫ్, ఇపిఎఫ్‌లు లేవు. వారి జీతాలు సమయానికి రావు. ఎందుకీ వివక్ష?

బిఆర్‌ఎస్ చెప్పుకునే అభివృద్ధి వలన ఎవరికి మేలు జరిగింది? సామాన్య మానవునికి ఏమైనా ఒరిగిందా? భూమిలేని నిరుపేదలకి భూమి పంచి ఇచ్చారా? ధరణి వలన ఎన్ని లక్షల రైతులకి ఇబ్బందులు ఎదురయ్యాయి చెప్పగలరా? పరిపాలనలో పారదర్శకత ఏది? జవాబుదారీతనం ఎక్కడ? దీనికి బాధ్యులైన ప్రజాప్రతినిధులతో పాటు అధికారులని కూడా బాధ్యులని ఎందుకు చేయరు?

ప్రస్తుతం కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలుగా 6 గ్యారంటీలు, సంక్షేమ కార్యక్రమాలని ఎంతవరకు అమలు చేసింది? ఇది ప్రజలకి తెలియాలి. అంతే కాకుండా ప్రభుత్వ ఖర్చులని రివ్యూ చేసి పారదర్శకంగా చూపినట్లయితే ప్రజలు పన్నులు చెల్లించడానికి వెనుకాడరు. దీనినే పబ్లిక్ ఎక్స్‌పెండీచర్ రివ్యూ అంటారు. దీని వలన ఏఏ స్కీముల ద్వారా ఎంత ఖర్చు చేశారు మరియు లబ్ధిదారులు ఎంతమంది తెలుస్తుంది.

ఇకపోతే ఒకవైపు యువత ఉపాధి అవకాశాలకై ఆశగా చూస్తుంటే రిటైర్డ్ ఉద్యోగుల నియామకాలు ఎందుకు? దీనికి కారకులు ఎవరు? నీళ్లు, నిధులు, నియామకాలు అనే సెంటిమెంట్‌తో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎలాంటి వ్యక్తులు పరిపాలిస్తున్నారు. తెలంగాణ మేధావులు, సామాజిక కార్యకర్తలు మరియు రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తుల సలహాలు ఎందుకు తీసుకోకూడదు?

**నిధుల సమీకరణ మరియు లభివృద్ధి :**

రాష్ట్రాలు, నిధుల సమీకరణకై ప్రభుత్వ ఖర్చుల రివ్యూ (పిఇఆర్) ప్రతి సంవత్సరం జరిపించాలి. ద్రవ్యలోటుని పూడ్చటానికి చర్యలు చేపట్టాలి. కొత్తగా ఏర్పడిన చిన్న రాష్ట్రానికి కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా అధిక నిధులు పొందేట్లుగా కృషి చేయాలి. పనితీరు ఆధారిత గ్రాంటులని పొందాలి. రాజ్యాంగ పరంగా ఏర్పడిన రాష్ట్రానికి సమతుల్య అభివృద్ధికై అదనపు వనరులు వచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి. (Need based) అవసరాలకి అనుగుణంగా నిధులకై కోరాలి. అంతేకాని ఇప్పటికే 37శాతం అప్పులతో సతమతమవుతున్నపుడు లీకేజీలను అరికట్టాలి. ప్రభుత్వ ధనాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ ఖర్చులతో లీకేజీలని అరికట్టినట్లయితే సాలీనా 30వేల కోట్ల రూపాయలు ఆదా అవుతాయని ఒక అంచనా.

> ప్రజలకి మెరుగైన వైద్య సౌకర్యాలు, విద్యార్థులకి నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్య కల్పించాలి. మార్కెట్ ఆధారిత స్కిల్ ట్రైనింగ్‌లని ప్రోత్సహించండి. ఉన్నత విద్య ఉపాధి పొందేట్లుగా డిజైన్ చేయండి. అంతర్జాతీయంగా ఉపయోగపడాలి. తెలంగాణ రాష్ట్ర విద్యాపాలసీపై మేధావుల సలహాలని తీసుకోండి. తెలంగాణ స్థితిగతులను అర్థం చేసుకున్న ఆర్థిక శాస్త్రవేత్తలని ప్లానింగ్ బోర్డులోకి ఆహ్వానించండి. తెలంగాణ SHG మోడల్‌ని ప్రపంచానికి చాటిచెప్పండి.

అంతే కాకుండా ప్రజావ్యయాలను సమీక్షించడం ద్వారా దాదాపుగా 25వేల కోట్ల నిధులు లభిస్తాయని ఒక అధ్యయనంలో వెల్లడైంది. కావున పాదర్శకత పాటిస్తూ సలహాలు స్వీకరించండి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఖర్చుల రివ్యూ జరిపి, ప్రజల కొరకై వెబ్‌సైట్‌లో పెట్టాలి. తద్వారా ప్రజలు ప్రభుత్వానికి చేరువవుతారు.


ఇకపోతే ప్రజలు పౌర ఆధారిత పరిపాలన కావాలని అడుగుతున్నారు. సంవత్సరానికి ఒక్కసారైనా ప్రజలకి ఎలాంటి అభివృద్ధి, సంక్షేమం, వీటి మధ్య సమతుల్యతకై సర్వేల ద్వారా తెలుసుకోవాలి. సమాజిక రిజిస్ట్రీని తయారు చేయాలి. తద్వారా నిజమైన లబ్ధిదారులు ఎవరో తెలుసుకోగలుగుతాం.

ప్రజలకి కావలసినవి ఇచ్చేటట్లుగా పరిపాలన సాగాలి. అంతే గాని ఫార్ములా రేసులు, ఫ్యూచర్ సిటీలు మరియు కృత్రిమ బీచ్‌లు అక్కరలేదు. ఉచితాలు వద్దు ఇతరులపై భారం అవుతాయి. రైతులకి సాగునీరు, పిదప గిట్టుబాటు ధర, రైతు కూలీలకి ఉపాధి, యువత మరియు మహిళలకి ఉపాధి అవకాశాలు, ప్రజలకి మెరుగైన వైద్య సౌకర్యాలు, విద్యార్థులకి నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్య కల్పించాలి. మార్కెట్ ఆధారిత స్కిల్ ట్రైనింగ్‌లని ప్రోత్సహించండి. ఉన్నత విద్య ఉపాధి పొందేట్లుగా డిజైన్ చేయండి. అంతర్జాతీయంగా ఉపయోగపడాలి. తెలంగాణ రాష్ట్ర విద్యాపాలసీపై మేధావుల సలహాలని తీసుకోండి. తెలంగాణ స్థితిగతులను అర్థం చేసుకున్న ఆర్థిక శాస్త్రవేత్తలని ప్లానింగ్ బోర్డులోకి ఆహ్వానించండి. తెలంగాణ SHG మోడల్‌ని ప్రపంచానికి చాటిచెప్పండి.

ఇదంతా అధికారులు ప్రజలతో మమేకమై చర్చించి రాబట్టాలి. ఈ ప్రక్రియలో సామాజిక శాస్త్రవేత్తలని భాగస్వాములు చేయండి. చివరగా, ప్రజల అభీష్టం మేరకే పరిపాలన సాగాలి. ప్రజలని కేంద్ర బిందువుగా తీసుకొని వారితో కలిసి పనిచేయాలి. ప్రతి పైసా లెక్క చూపాలి. అప్పుడే పౌరఆధారిత పరిపాలన ఇవ్వగలం. తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి సాధ్యపడుతుంది. వెనకబడిన, నిమ్న వర్గాలవారిని అభివృద్ధిలో భాగస్వాములని చేయాలి. ఆర్థిక సమానత్వానికి అందరం కలిసి పనిచేద్దాం.

# నిబద్ధత, సాధికారితకు పేరు 'రాఘవాచారి'

లోతైన విశ్లేషణ, పదునైన వ్యాఖ్యానం, ఏ రంగంలో ఏ అంశంపైనైనా సాధికారిత, నిబద్ధత, అతి సాధారణ జీవి తం, కలుపుగోలుతనం, చక్కని స్నేహభావం తదితర ప్రత్యేకతలన్నీ కలగలిస్తే సి.రాఘవాచారి. నిబద్ధత, విశ్లేషణాత్మక జర్నలిజం ఆయన నైజం. స్నేహశీలి, ఆకర్షణీయమైన స్ఫురద్రూపి. పత్రికా రచనలో తానే మేటి చక్రవర్తిగా వెలుగొందారు. తెలుగు పత్రికారంగానికి ఆయన చేసిన సేవలను తెలుగువారు నిత్యం స్మరించుకుంటూనే ఉంటారు. తక్కువగా రాయడం నియమంగా పెట్టుకున్న సంపాదకుడు కనుక విశ్లేషణలో తొందరపాటు ఉండేదికాదు. రాయడంకన్నా ప్రసంగించడానికే ఎక్కువ ఇష్టపడేవారు.



అక్టోబర్ 28, ఆరవ వర్ధంతి

సభారంజకంగా ఔచిత్యంతో మాట్లాడగల దిట్ట. విద్యార్థి దశలోనే ఆయనపై ముఖ్దూం మొహియుద్దీన్, శ్రీశ్రీ ప్రభావం పడింది. న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించిన రాఘవాచారి న్యాయవాద వృత్తిని కాకుండా పాత్రికేయ రంగాన్ని ఎంచుకున్నారు. తనదైన శైలిలో ఎన్నెన్నో వినూత్నమైన సంపాదకీయాలు రాసి 'విశాలాంధ్ర' పత్రికకు సొబగులు తెచ్చారు. చరిత్ర లోతుల్ని శోధించి గంభీరంగా మాట్లాడే నేర్పు ఆయన సొంతం. నిరంతర విద్యార్థి. ఆయన అధ్యయనం విస్తారం.. వైవిధ్యభరితం. సంస్కృతం, తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో ఆయన పండితుడు. ప్రాచీన సాహిత్యం, మార్క్సిస్ట్ గ్రంథాలపై ఆయనకు గట్టి పట్టు.

వృత్తిలో, ప్రవృత్తిలోనూ సిద్ధాంతకర్తగా నిలిచి మూడు దశాబ్దాలు పైగా విశాలాంధ్ర సంపాదకులుగా చైతన్యం రగిలించి ఎందరిలోనూ స్ఫూర్తి నింపిన చక్రవర్తుల రాఘవాచారి వర్ధంతిన నేడు పత్రికాలోకం, పాఠకలోకం ఆయనను స్మరించుకుని నివాళులర్పిస్తున్నది. సిసలైన సంపాదకుడు, లోతయిన అధ్యయనశీలి, ఆకట్టుకునే వక్త, సంభాషణా చతురుడు, మృదువైన జీవితంలో విలువలకు గాక జీతమే విలువైనదనుకుని ఉంటే అయన ప్రధాన తెలుగు పత్రికలకే కాదు ఇంగ్లీషు పత్రికలకు సైతం ఎడిటర్ అయి ఉండేవారు. ఎక్కడికక్కడ త్యజిస్తూ, చాలా సాధారణ జీవితం సాగించారు. ఆయన జీవితాంతం కమ్యూనిస్టుగానే బతికారు. జీవితంలో, వృత్తిలో పాటించిన విలువలు చిరస్మరణీయం.

రాఘవాచారి సంపాదకీయాలపై విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలు జరిగాయి. ఆయన జీవితకాలంలో ఎవరి పైనా ఆగ్రహం వ్యక్తం చేయడం, కేకలు వేయడం, నిష్ఠూరంగా మాట్లాడటం, ద్వేష పూరిత వ్యాఖ్యలు చేయడం, చెడు గా మాట్లాడటం చూడలేదని చెపుతారు. విలువలు, నైతికతలోనూ ఆయన ఎక్కడా రాజీ పడలేదు. ఏటా విజయవాడలో, హైదరాబాద్‌లో నిర్వహించే పుస్తక మహోత్సవాల్లో ప్రతీరోజు స్టాళ్లనూ సందర్శించి పుస్తక విక్రేతలను, పాఠకులనూ ప్రోత్సహించారు.

1939 సెప్టెంబరు 10వ తేదీన వరంగల్ జిల్లా శాతాపురంలో సంప్రదాయ కుటుంబంలో పుట్టినా కట్టుబాట్లను తెంచుకుని, కమ్యూనిస్టు భావజాలం వైపు ప్రయాణించి, పత్రికా రంగంలో వేలాది మందికి ఆదర్శప్రాయంగా నిలిచిన అక్షరాల చక్రవర్తి రాఘవాచారి. ఆయనది అక్షర తూణీరం. ఎవరినీ నొప్పించకపోవడం మాత్రమేకాదు అవసరమైనచోట పదునుగా సమయస్ఫూర్తితో ఛలోక్తి విసిరేవారు.

'విశాలాంధ్ర'దినపత్రిక బాధ్యతల నుంచి వైదొలిగిన తర్వాత కూడా విజయవాడలోనే ప్రధానంగా ఉన్నందున రాఘవాచారిని చాలామంది విజయవాడ వ్యక్తిగా పరిగణిస్తారు. ఆకాశవాణి విజయవాడ కేంద్రం వారికి చక్కని వేదిక. ఉషశ్రీ వారికి మంచి మిత్రులు. యువతరానికి ఆయన జీవితం ఎంతో స్ఫూర్తి.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్‌కు ప్రధాన కార్యదర్శిగా, సమాచార, పౌరసంబంధాల శాఖ పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం నియమించిన డాక్టర్ నరేంద్ర లూథర్ కమిటీలో సభ్యులుగా వ్యవహరించారు.

చివరిదాకా ప్రజలకోసం అంకితమయ్యారు. నిత్య చైతన్యంతో నిలిచిన మనిషి. ఆధునిక రుషి. పాత్రికేయులకే కాదు, కమ్యూనిస్టులకు, మేధావులకు, నిజాయతీగా బతకాలని బలంగా నమ్మే ప్రతి ఒక్కరికీ ఆయన స్ఫూర్తి. కొంతకాలం అనారోగ్యంతో బాధపడి, 81వ ఏట 2019 అక్టోబర్ 28 తెల్లవారుఝామున ఆ హాసవదనం మాయమైంది. ఆ అధ్యయనం నిలిచిపోయింది, ప్రసంగాలు మూగవోయాయి. జర్నలిస్టుగా, సామాజిక వేత్తగా రాఘవాచారి అందించిన సేవలను గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎపి ప్రెస్ అకాడమీకి చక్రవర్తుల రాఘవాచారి పేరు స్థిరపరచి ఆయనను గౌరవించింది.

**నందిరాజు రాధాకృష్ణ,**
98481 28215

# యానిమేషన్... ఓ కళ.. ఓ అద్భుతం..

మనకు సుపరిచితమైన స్పైడర్ మాన్, మిక్కీ మౌస్, డొనాల్డ్ డక్, టామ్ అండ్ జెర్రీ, ఫిలిమ్ అవతార్, బాహుబలి సినిమా, పౌరాణిక గాథల యానిమేషన్ చిత్రాలు లాంటి పాత్రల ప్రభావం మన మనసుల్లో సుస్థిరంగా నాటుకున్నాయి. షార్ట్ వాణిజ్య ప్రకటనలతో మొదలు పూర్తి నిడివిగల చలన చిత్రాల వరకు ఆనిమేషన్ కళకు సృజన జోడించి వినియోగించే స్థాయికి టెక్నాలజీ చేరడం సంతోషదాయకం. సమాజ శ్రేయస్సు కోరే పలు అంశాలను ఆనిమేషన్ కళలో ప్రత్యేకతలుగా, సరళంగా, స్పష్టంగా, అర్థవంతంగా, ఆకర్షణీయంగా తక్కువ సమయంలో గొప్ప భావాలను వ్యక్తం చేయవచ్చు.

28 అక్టోబర్ 1892లో తొలి సారి పారిస్లో యానిమేషన్ చిత్రం ప్రదర్శించడం జరిగింది. దీనికి గుర్తుగా యానిమేషన్ కళకు పెరిగిన అపార ఆదరణను దృష్టిలో ఉంచుకొని వాణిజ్య, చలనచిత్ర రంగాల్లో దాని ప్రాముఖ్యతను వివరించే సదుద్దేశ్యంతో ఇంటర్నేషనల్ యానిమేటెడ్ ఫిలిమ్ అసోసియేషన్ నేతృత్వంలో 2002 నుండి ప్రతియేటా 28 అక్టోబర్ రోజున 'అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవం(ఇంటర్నేషనల్ యానిమేషన్ డే)' పాటిస్తున్నారు. యానిమేషన్ కళకు సృజనను జతకలిపి నూతనత్వాన్ని ఆపాదించడం, యానిమేషన్ కళ వైపుకు యువతను ఆకర్షించడం, యానిమేషన్లో వినూత్న భావాలను జోడించడం, యానిమేషన్ ఆర్ట్ గురించి కార్యశాలలు నిర్వహించడం, ప్రఖ్యాత యానిమేషన్ ఫిలిమ్‌లను ప్రదర్శించడం, యానిమేషన్ కళ వెనుక దాగిన వైజ్ఞానిక శాస్త్రాన్ని వివరించడం, యానిమేషన్ కళలో నిష్ణాతులను సన్మానించడం లాంటి అంశాలను చర్చించేందుకు అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవ వేదికలను వినియోగించుకుంటారు.

ప్రపంచవ్యాప్తంగా యానిమేషన్ ప్రక్రియకు విద్య, వినోదం, వాణిజ్యం, మార్కెటింగ్, శాస్త్రీయ అవగాహన, సృజనశీల కళ, గేమింగ్, సిమ్యులేషన్, సినిమా, షార్ట్ ఫిల్మ్, మెడికల్, రిటైల్, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మాన్యుఫాక్చరింగ్ లాంటి రంగాల్లో అనంతమైన అవకాశాలు, ప్రయోజనాలు ఉన్నాయి. నిజ జీవితాన్ని నకలు చేస్తూ బొమ్మల కదలికలతో చిత్రాలు తీయడాన్ని యానిమేషన్ నైపుణ్య కళ అంటారు. వాస్తవికతకు ఊహను జోడించి అందరికీ అర్థం అయ్యేలా సరళ, వినోదాత్మక చిత్రాల ద్వారా సందేశాన్ని ఇవ్వడం యానిమేషన్ ప్రత్యేకత. స్వల్ప వ్యవధిలో అధిక ప్రభావం చూపగల సామర్థ్యం యానిమేషన్ కళకు ఉంటుంది. యానిమేషన్‌లో సంప్రదాయ, 2డి, 3డి, మోషన్ గ్రాఫిక్స్, స్టాప్ మోషన్, కటౌట్ అండ్ కల్లాజ్, రోటోస్కోపింగ్, సెల్ యానిమేషన్ మొదలగు రకాలు ఉన్నాయి. సాధారణ జనాలతో కాకుండా వ్యాపారవర్గాలలో కూడా ఆనిమేషన్ కళ ప్రధాన భూమికను నిర్వహిస్తున్నది. డిజిటల్ విప్లవం, అంతర్జాల ప్రభంజనం నేపథ్యంలో ఆనిమేషన్ కళకు అపార ఆదరణ లభించింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ముఖ్యంగా సినిమాలు, టివీల్లో యానిమేషన్ కళ ప్రవేశంతో ఆ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. అన్ని వర్గాల, వయసుల ప్రజలను యానిమేషన్ కళ ఆకర్షిస్తున్నది. యానిమేషన్ వీడియోలతో సందేశాలను సులభంగా ఇవ్వడం, ఊహాత్మక పరిధికి అవధులు లేకపోవడంతో సృజనశీలత పెరగడం, వైద్యరంగంలో వినియోగపడడం, ఆకర్షనీయంగా ఉండడం, సులభంగా అవగాహనకు రావడం, వాణిజ్య ప్రకటనలతో ఆకర్షించడం, తేలికగా వేగంగా ప్రజలకు చేరడం, కంటికి ఇంపైన రంగుల చిత్రాలు తీయగలగడం లాంటి ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. 1906లో స్టువార్ట్ బ్లాక్టన్ మొదటి ఆనిమేషన్ చిత్రం 'హ్యూమరస్ ఫేజెస్ ఆఫ్ ఫన్నీ ఫేసెస్' తీయడం జరిగింది. 1928లో వాల్ట్ డిస్నీ 'స్టీంబోట్ విల్లి' అనబడే ప్రథమ యానిమేటెడ్ కార్టూన్ ఫిల్మ్ తీయడం జరిగింది. 1937లో మొదటి పూర్తి నిడివిగల యానిమేటెడ్ 'స్నోవైట్' అనే చలనచిత్రాన్ని వాల్ట్ డిస్నీ తీశారు. 1993లో 3డి యానిమేషన్ సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి వచ్చింది. ఆధునిక డిజిటల్ యుగపు యువత యానిమేషన్ కళ పట్ల ఆసక్తిని పెంచుకొని, ఆ రంగాన్ని తమ వృత్తిగా ఎంచుకొని, మరింత సృజనను జోడించి ప్రపంచ మానవాళికి నవ్య యానిమేషన్ దృశ్య రుచులను చూపుతారని ఆశిద్దాం.

**(28 అక్టోబర్ 'అంతర్జాతీయ యానిమేషన్ దినోత్సవం' సందర్భంగా)**

## డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని నిరసన



**ప్రజాపక్షం/చర్లపల్లి:** కాలనీకి మంజూరైన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని డిసి కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని డిసి(డక్కన్ క్రానికల్)కాలనీలో గత రెండు వారాల క్రితం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డ్రైనేజీ పైప్‌లైన్ త్వరలో ప్రారంభిస్తామని తెలిపారని రాజకీయంగా డ్రైనేజీ పైప్‌లైన్ పనులు నిర్మాణం చేయకుండా అడ్డు పడుతున్నారని వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఉప్పల్ వాటర్ వర్క్స్ ఆఫీసు వద్ద నిరసన కార్యక్ర మం చేపట్టి రాజకీయాలకు పోకుండా డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులకు కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు.

## మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి



**ప్రజాపక్షం/వికారాబాద్:** వికారాబాద్ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయింది అని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనం లో జిల్లాలోని 59 మద్యం షాపులకు లాటరీ ద్వారా కలెక్టర్ అధ్వర్యంలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ సజావుగా జరిగింది. 59మంది టెండర్లు వేశారు. ఇందులో వికారాబాద్ సర్కిల్‌లోని 12 షాపులకు, తాండూర్ 18, పరిగి 15, కొడంగల్ 8, మోమిన్‌పేట్ 6 మద్యం షాపులకు టెండర్లు తీసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి, ట్రైనింగ్ కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్, అబ్కారీ పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి గుంతలో పడి అక్కాచెల్లెళ్లు మృతి

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్:** పశువులకు నీరు తాగించడానికి పోయి నీటి గుంతలో ఇద్దరు అక్కాచ్లెల్లు పడి మృతి చెందిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో అంకుషాపూర్ గ్రామానికి చెందిన మల్లేష్‌కు ఇద్దరు కుమార్తెలు హరిణి(16) ఇంటర్ కేంద్రీయ విద్యాలయంలో చదువుతుంది. గ్రాయతి (13)తొమ్మిదో తరగతి చదువుతోంది. స్కూలుకు సెలవు కావడంతో తమ పశువులకు నీళ్లను తాగించడానికి వెళ్లి నీటి గుంతలో పడి ఇద్దరు విద్యార్థులు గల్లంతయ్యారు. హైడ్రా సిబ్బంది నీటిలో మునిగిపోయిన విద్యార్థులను రాత్రి 10 గంటల ప్రాంతంలో వెలికి తీశారు. ఇద్దరు కుమార్తెలను చూసిన తల్లిదండ్రులు బోరున విలపించారు.

## ప్రైవేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీల స్కీమ్స్‌ల జిఓను సవరించాలి: జెఎసి నాయకులు

**ప్రజాపక్షం/కుత్బుల్లాపూర్ :** సిఎస్సీ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన స్కీమ్స్‌ల జీఓ నెం.12ను సవరించాలని, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం సిఐటియు కార్యాలయంలో పల్లా దేవేందర్ రెడ్డి, బిఓసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఎఐటియుసి) అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బిఓసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గన్నారపు రమేష్ వంగూర్ రాములు సిఐటియు, ఎం.హన్మేశ్, సాంబశివుడు టియుసిఐ, అనురాధ, యాదన్న ఐఎఫ్‌టియు ఐలన్న బిఎన్‌ఆర్‌యుకెఎస్, కుమార్, చంద్రమౌళి స్ఫూర్తి కార్మిక సంఘం, రాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలి. కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించకుండా ప్రభుత్వం, కార్మికశాఖ అధికారులు ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టి గొట్టారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దారిమళ్లిస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌కు నిధులు వెంటనే మంజూరు చేసి రెన్యువల్ కానీ 12లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయాలన్నింటిపై వెంటనే కార్మిక మంత్రికి వినతిపత్రం ఇవ్వాలనీ తీర్మినించారు. అలాగే నవంబర్ 10వ తేదీన హైదరాబాద్‌లోనిఅన్నీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరపాలని నిర్ణయించారు.

## గుదిబండలా మారిన డంపింగ్ యార్డ్

**ప్రజాపక్షం /కుత్బుల్లాపూర్ :** ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ నేడు ప్రజలకు గుదిబండలా మారిందని, జగద్గిరిగుట్టలోని డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగద్గిరిగుట్ట హెచ్.ఎం.టి ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులతో పాటు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. రోజు పలు బస్తీల్లోంచి చెత్త సేకరించిన వాహనాలు ఇక్కడకు వచ్చి చెత్తను డంప్ చేసే సమయంలో రాంకీ యాజమాన్యం, మున్సిపల్ అధికారుల అశ్రద్ధ వల్ల ప్రజలు నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ చెత్త కారణంగా దోమల బెడద, దుర్వాసనతో స్థానిక ప్రజలకు డెంగ్యూ, మలేరియా లాంటి వైరల్ జ్వరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇకనైనా అధికారులు, యాజమాన్యం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## సకాలంలో పనులు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/చర్లపల్లి :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకొని రావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. సోమవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని మీనాక్షి నగర్‌లో పర్యటించి అక్కడ కొనసాగుతున్న పనులను పరిశీలించి ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేయటం వల్ల స్థానికులు ఇబ్బందులకు గురికాకుండా ఉంటారన్నారు. డ్రైనేజి పనులను సైతం వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కాలనీ అధ్యక్షుడు సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి నర్సింగరావు, బిఆర్ఎస్ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## పూజచేస్తే కోట్లు వస్తాయంటూ మోసగిస్తున్న ముఠా అరెస్ట్

**ప్రజాపక్షం/దుండిగల్:** బారీష్ పూజచేస్తే పెట్టిన డబ్బుకు రెట్టింపు ఆదాయం వస్తుందంటూ బురిడీ కొట్టి ప్రసాదంలో మత్తుమందు ఇచ్చి డబ్బుతో ఉడాయిస్తూ ఘరానా మోసానికి పాల్పడుతున్న ముఠా సభ్యులను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కు నెట్టిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించిన మేడ్చల్ డిసిపి ఎన్.కొటిరెడ్డి, పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం అమాయకులను నమ్మించి బారీష్ పూజచేస్తే వర్షంలా డబ్బు వస్తుందంటూ ఘరానా మోసానికి పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గండిమైసమ్మ చౌరస్తా మహావీర్ కాంప్లెక్స్‌లో ఉండే బసవరాజ్‌ను నమ్మించి ఈ నెల 18న 3.30 గంటలకు పూజ చేసేందుకు ఒప్పించారన్నారు. పూజలో పెట్టిన డబ్బుకు బారీష్ రూపంలో రెట్టింపు వస్తుందంటూ నమ్మబలకడంతో 25 లక్షలు పూజలో పెట్టినట్లు ఆయన తెలిపాడు. పూజ అనంతరం ప్రసాదంలో మత్తుమందు కలిపి ఇవ్వగా తీసుకున్న బాధితులు స్పృహకోల్పోయాక 25 లక్షలతో నిందితులు ఉడాయించినట్లు తెలిపాడు. ఈ నెల 21న బాధితుడు ఫిర్యాదు చేయడంతో మేడ్చల్ ఎసిపి సిహెచ్ శంకర్ రెడ్డి, మేడ్చల్ సిసిఎస్ ఎసిపి వై.నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో దుండిగల్ సిఐ పి.సతీష్‌ఒ,డిఐ బాల్ రెడ్డి,మేడ్చెల్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌తో బృందాన్ని ఏర్పాటుచేసి గండిమైసమ్మ చౌరస్తాలో ఈ నెల 26న అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నలుగురు నిందితులు నిజామాబాద్ జిల్లాకు చెందిన సోఫా మేకర్‌గా పనిచేస్తూ బహదూర్‌పురలో ఉంటున్న మహమ్మద్ ఇర్ఫాన్(44)ను కామారెడ్డి జిల్లాకు చెందిన ఫిల్మ్ ఆర్టిగా పనిచేస్తున్న గుగులోత్ రవీందర్ (40)ని, మేడ్చెల్ జిల్లా కుత్బుల్లాపూర్ సాయి బాబా నగర్ కు చెందిన కవిరా సాయి బాబా (41)ని, ఖైరతాబాద్ కు చెందిన ఠాకూర్ మనోహర్ సింగ్ (39)ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కుపంపిస్తున్నట్లు తెలిపాడు, ప్రధాన నిందితుడు అబ్దుల్ కయ్యూమ్ పరారీలో ఉన్నట్లు నిందితుల నుండి 8 లక్షల 50 వేల నగదుక ఎయిర్ గన్, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపాడు.

# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలు




**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆధ్వర్యంలో మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్, జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎక్సైజ్ యూనిట్ పరిధుల్లోని సోమవారం నిర్వహించిన లక్కీ డ్రాల ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు. 2025–27 సంవత్సరాలకు గాను రెండేళ్ల కాల పరిమితితో ఈ రెండు యూనిట్లలోని 206 మద్యం దుకాణాల కు వచ్చిన 11,231 దరఖాస్తుల్లో నుండి దరఖాస్తుదారులు, ఎక్సైజ్ అధికారుల సమక్షంలో కేటాయించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి మొదటిగా డిప్ తీయగా వచ్చిన టోకెన్ నంబర్ 53కు చెందిన దరఖాస్తుదారుడు ఆల్వాల్‌కు చెందిన ఓంకార్‌గౌడ్‌కు అనుమతి పత్రం అందించారు. జిల్లాలోని మేడ్చల్,V మల్కాజిగిరి ఎక్సైజ్ యూనిట్ల పరిధిలో ఉన్న 206 మద్యం దుకాణాలకు గాను టెండర్లు ఆహ్వానించగా ఈ రెండు యూనిట్ల లో దాఖలైన ధరఖాస్తులు చెల్లించిన దరఖాస్తు రుసుంల ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ. 325కోట్ల ఆదాయం సమకూరింది. నూతనంగా లక్కీ డ్రా ద్వారా పొందిన మద్యం దుకాణాలు ఈ ఏడాది డిసెంబర్ ఒకటో తేదీ నుండి తమ దుకాణాలను రెండేళ్ల పాటు నడిపిస్తారు.








## అట్రాసిటి కేసులు జాప్యం లేకుండా పూర్తి

### ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి నిబద్ధతతో దర్యాప్తుచేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలసి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ల్యాండ్ సర్వీస్ ప్రత్యేక నిధి, అట్రాసిటీస్ కేసులపై జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎసిపిల వద్ద ఉన్న పెండింగ్ కేసులు, వాటి పురోగతి వివరాలను తెల్సుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దీంతో పాటు విచారణ దశలో ఉన్న సమయంలో బాధితులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నష్టపరిహారాన్ని అందించాలన్నారు. అట్రాసిటీ కేసు బాధితులకు అందచేసే రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపుల విషయంలో మేడ్చల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచినందుకు చైర్మన్ జిల్లా అధికారులను అభినందించారు. జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిసిపి కోటిరెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఆర్డీఓలు శ్యాంప్రకాష్, ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి వినోద్‌కుమార్, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి పద్మజ, పిడిఎస్సీ కార్పొరేషన్ బాబు మోజెస్, తదితర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అభివృద్ధిపథంలో కొత్త మున్సిపాలిటీలు

### ఒక్కో మున్సిపాలిటీకి రూ.15కోట్లు నిధులు విడుదల చేసిన రేవంత్‌రెడ్డి సర్కార్



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటిలకు సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ప్రజలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, ఈ నిధులతో కొత్త మున్సిపాలిటిలు మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహయాదవ్ అన్నారు. సోమవారం శామీర్‌పేటలోని ప్రెస్‌క్లబ్‌లో అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటిల కాంగ్రెస్ అధ్యక్షులతో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్తగా ఏర్పాటైన మూడుచింతలపల్లి మున్సిపాలిటి, అలియాబాద్ మున్సిపాలిటి, ఎల్లంపేట మున్సిపాలిటిలకు ఒక్కో మున్సిపాలిటికి రూ.15కోట్ల చొప్పున మొత్తం రూ. 45 కోట్లు నిధులు విడుదల చేస్తు సిఎం రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఈ నిధులతో ఆయా మున్సిపాలిటిల్లో ఉన్న సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజిలు, చెరువుల మరమ్మతులకు, మున్సిపాలిటిలోని ఆయా గ్రామాలను అనుసందానం చేస్తు ఉన్న లింక్ రోడ్లను వేయడానికి ఈ నిధులను వాడుకుంటామన్నారు. ఇవేగాక కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటిలకు మరిన్ని ప్రత్యేక నిధుల (స్పెషల్ గ్రాంట్) మంజూరుకు గాను ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్‌లకు వినతులు సమర్పిస్తామని చెప్పారు. రాబోయే స్థానిక, మున్సిపల్, కార్పోరేషన్‌ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటుతుందని అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయబేరి మోగిస్తుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, సొసైటి డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు యాదగిరి, బస్వారెడ్డి, ముద్దం సంజీవరెడ్డి, వేణుగోపాల్‌రావు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిఎం రేవంత్‌రెడ్డి పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు త్వరగా మంజూరౌతున్నాయని దరఖాస్తు పెట్టుకున్న లబ్దిదారులకు నేరుగా ఇంటికే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వస్తున్నాయని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహ యాదవ్ అన్నారు. సోమవారం తూంకుంట మున్సిపాలిటి బాబాగూడకు చెందిన సింగిరెడ్డి రమణమ్మకు రూ.60వేలు. అలియాబాద్ మున్సిపాలిటి యాడారంకు చెందిన తురాయి సత్యనారాయణకు రూ. 47,500లు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎఎంసి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహయాదవ్ చేతుల మీదుగా అందజేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోనే టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ చొరవతో, సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆగకుండా పెద్దఎత్తున వస్తున్నాయని చెప్పారు.

అనారోగ్యం బారినపడిన ప్రతి ఒక్కరూ సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖా స్తు చేసుకోవాలని సూచించారు. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం నేరుగా ఇంటికే చెక్కులను పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, శామీర్‌పేట సొసైటీ డైరక్టర్ తుంకి బిక్షపతి, మాజీ వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ముద్దం సంజీవరెడ్డి, బస్వారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు



### గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజి, చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం ఎంఒయు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** ఇంజనీరింగ్ లాంటి విద్యాభ్యాసం పూర్తి కాగానే ప్రతిభ కల్గిన విద్యార్థులకు చర్లపల్లి పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంగా చీర్యాలలోని గీతాంజలి ఇంజనీరింగ్‌కాలేజి యాజమాన్యంతో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం సోమవారం ఎంఓయు కుదుర్చుకొన్నారు. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దీనివల్ల పరిశ్రమల యాజమాన్యాలకు, విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ వెబ్‌సైట్ రూపొందించి అందుబాటులోకి తీసుకొని వస్తామన్నారు.. ఎంఒయు ద్వారా సంతకాలు మార్చుకొన్న ఈ కార్యక్రమంలో చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘ ప్రతినిధులు నరేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, గంగాధర్‌బాబు, రాజు,వీరమోహన్, అవినాష్, అంనంత్, శివ, లక్ష్మ ణ్, గీతాంజలి విద్యాసంస్థల వైస్‌చైర్మన్ హరి చందన్‌రెడ్డి, డైరెక్టర్ ఉదయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహించాలని వినతి

**ప్రజాపక్షం/దుండిగల్:** కొంపల్లి, దూలపల్లి, దుండిగల్ తదితర మునిసిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు నాయకులు. ఎన్నికలు లేకపోవడం వల్ల ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఎన్నికలు జరిగితే వారికి ఉపశమనం కలుగుతుందని వార్డుల విభజన, రిజర్వేషన్లు పూర్తిచేసి త్వరలో ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నామనీ, జెమ్మి నాగామణి కొంపల్లి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, మాజీ సర్పంచ్ దుండిగల్ బైరి ఈశ్వర్ మాజీ సర్పంచ్ గుండ్లపోచంపల్లి యు.సత్యనారాయణ, మాజీ చైర్మన్ మార్కెట్ కమిటీ మేడ్చల్ మలన్‌లలి అనిత లలి మాజీ జడ్పిటిసి శామీర్‌పేట్ జె.దేవరాజ్ మాజీ కౌన్సిలర్ మేడ్చల్ మున్సిపాల్ యు.మహేష్, మాజీ వార్డ్ మెంబర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ప్రాంతాల్లో పోలీసు అమరవీరుల సంస్మరణ ర్యాలీలు




**ప్రజాపక్షం/చర్లపల్లి :** పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాల్లో భాగంగా కుషాయిగూడ పోలీసుల పర్యవేక్షణలో సోమవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈసిఐఎల్ చౌరాస్తా నుండి ఎస్‌రావు నగర్ వరకు వెళ్లి తిరిగి పోలీస్ స్టేషన్ వరకు జరిగిన సైకిల్ ర్యాలీలో పలు రాజకీయపార్టీ శ్రేణులు, విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కుషాయిగూడ ఎసిపి వెంకటరెడ్డి, ఎస్‌హెచ్‌ఓ భాస్కర్ రెడ్డి, ఎస్సైలు సుధాకర్‌రెడ్డి, వెంకన్న, సతీష్, విజయ్‌లతో పాటు సిబ్బంది సైతం ర్యాలీలో పాల్గొన్నారు.

**ఉప్పల్‌లో:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది, సాగర్ గ్రామర్ పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా భారీ ర్యాలీ, సైక్లింగ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి డిసిపి పివి పద్మజ హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించు కోవడం ప్రతి పౌరుడి ధర్మమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ భాస్కర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామలింగారెడ్డి, ఎస్సైలు మాధవ రెడ్డి, చిరంజీవి, వినయ్, మహిళ ఎస్సై సమంత, పాఠశాల ప్రిన్సిపాల్ దన్‌సాగర్ ఉప్పల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లో :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సిఐ బాలస్వామి ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు బస్టాండ్ నుండి శివరెడ్డిగూడ వరకు భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. దేశం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సేవలో అమరులైన పోలీసులను సంస్మరించుకోవాల్సిన అవసరం ఉందని సిఐన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శేఖర్,పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు





## వైద్యుల నిర్లక్షానికి మరో బాలింత మృతి

### కుటుంబ సభ్యుల ఆందోళన



**ప్రజాపక్షం/తాండూర్ :** తాండూర్ మాతా శిశు ఆసుపత్రిలో నిండు ప్రాణా లు గాలిలో కలుస్తున్నాయి. నెల రోజుల క్రితం ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ నిండు గర్భిణి మృతి చెందిన సంఘటన మరువకముందే మరో బాలింత మృత్యువాత పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రిలో విషాద సంఘటన చోటుచేసుకుంది. కోట్‌పల్లి మండలం ఎన్నరం గ్రామానికి చెందిన రజిత అనే బాలింత ఆపరేషన్ అనంతరం మృతి చెందిందని తెలిపారు. రజితకు వైద్యులు ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం తల్లి పాప క్షేమంగానే ఉన్నారు. అయితే ఆరు గంటల అనంతరం ఏమైందో ఏమోగాని ముక్కులోనుండి రక్తం వచ్చినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులు వైద్యుల దృష్టి కి తీసుకువెళ్లినా వారు పట్టించుకోలేదని, బాలింత పరిస్థితి బాగాలేదు హైదరాబాద్ కు తీసుకువెళ్లాలని సూచించారు. రెఫర్ కోసం సభ్యుల నుండి సంతకాలు సేకరణ సమయంలోనే రజిత మృతి చెందింది అని వైద్యులు తెలిపారు. ఆగ్రహించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు బెఠాయించి ఆందోళన చేపట్టారు. సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు

### అదనపు కలెక్టర్ సుధీర్



**ప్రజాపక్షం/వికారాబాద్:** ఉద్యాన పంటల సాగు విస్తరణ లక్ష్యాలను సాధించిన, రైతుల ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెరిగేలా ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. 2500 ఎకరాలలో పంట సాగు లక్ష్యంగా ఉందని, సాగు కోసం రైతులను గుర్తించి అవగాహన కల్పించాలని, సబ్సిడీలు, అంతర పంటల ఆదాయం, డ్రిప్ రాయితీలు తదితర వివరాలను రైతులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. విజయవంతమైన రైతులను రోల్‌మోడల్‌గా చూపించి, బ్యాంకులు ఉపాధిహామీ పథకం ద్వారా సహకారం అందించాలని తెలిపారు. జిల్లాలో అయిల్ పామ్ పంటల సాగు ద్వారా రైతులకు లబ్ది చేకూరేలా అమలు చేయాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆధునిక ప్రాసెసింగ్ యూనిట్లు వంటి సదుపాయాలను సమర్థవంతంగా అందించాలని తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా తక్కువ నీటిలో అధిక దిగుబడులకై రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్ పై రాయితీ అందిస్తుంది అని అన్నారు. ఉద్యానవన శాఖ అధికారి ఆయిల్ పామ్ పంటల సాగుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సత్తార్ వ్యవసాయ అధికారి రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణికి 106 దరఖాస్తులు**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 106 దరఖాస్తులు స్వీకరించినట్లు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వర మే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు.

## కుక్కల దాడిలో 55గొర్రె పిల్లలు మృతి

### ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ డిమాండ్



**ప్రజాపక్షం/పెద్దేముల్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూర్ నియోజకవర్గంలోని పెద్దేముల్ మండల పరిధిలోని కందనెల్లి గ్రామానికి చెందిన ఓగ్గు శాతప్పకు చెందిన గొర్రె పిల్లలపై వీధి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో 55 గొర్రె పిల్లలు మృతి చెందినట్లు తెలిపారు. గొర్రె పిల్లలను ఫెన్సింగ్ కిందవేసి కంది పొలానికి మందు పిచికారి చేస్తున్నారు. ఫెన్సింగ్ కింది నుండి దూరిన వీధికుక్కలు 55గొర్రె పిల్లలను కొరికి చంపివేశాయి. తీవ్ర నష్టం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని మాజీ సర్పంచు మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. వెంటనే విచారణ జరిపి నష్ట పరిహారం అందించాలని తెలిపారు.

## 40 రోజుల పాటు అయ్యప్పస్వాములకు అన్నదానం

**ప్రజాపక్షం/గండిపేట :** మణికొండ మున్సిపాలిటీ పరిధి అల్కాపురి కాలనీలో ఐడియల్ బిల్డర్స్ అధినేత సురేష్ స్వామి ఆధ్వర్యంలో 40 రోజుల పాటు కొనసాగే అయ్యప్ప స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి సేవలు కొనసాగనున్నాయి అని సురేష్ స్వామి తెలిపారు, అన్నదాన కార్యక్రమంలో ప్రతిరోజూ మధ్యాహ్నం భిక్ష, రాత్రి అల్పాహారం సేవలు భక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు సురేష్ స్వామి తెలిపారు. భక్తి, సేవ, సమర్పణలతో నిండిన ఈ కార్యక్రమం అయ్యప్ప మాలధారులకి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తోంది అని సురేష్ స్వామి అభిప్రాయపడ్డాడు.

## బస్టాండ్ ఆవరణలో వీధిలైట్లు ఏర్పాటు చేయండి సారూ..

**ప్రజాపక్షం/కొందుర్గు:** బస్టాండ్ ఆవరణలో వీధిలైట్లు ఏర్పాటు చేయండి సారూ అంటూ ప్రయాణికులు వేడుకుంటున్నారు. సాయంత్రం అయిందంటే చాలు వీధి లైట్లు రాక, చీకట్లోనే ప్రయాణిలు ఉండాల్సిన దుస్థితి నెలకొంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దినదినాభివృద్ధి సాధిస్తున్న కొందుర్గు బస్టాండ్‌లో వీధి దీపాలు లేకపోవడంతో ప్రయాణికులు చీకట్లోనే మగ్గాల్సిన దుస్థితి వస్తుందని అంటున్నారు. ఎక్కడ అవసరం ఉందో అక్కడ వీధి లైట్లు వేయకుండా అవసరం లేనిచోట వేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నిత్యం ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసులు రాకపోకలు సాగిస్తున్నారు..కానీ ఏ ఒక్కరు కూడా వీధీ దీపాల గురించి పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ప్రమాదం జరిగిన తరువాత చేతులు పట్టుకునేదాని కంటే ముందే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి : డిసిపి అనురాధ



**ప్రజాపక్షం/హయాత్‌నగర్:** పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి ఎల్.బి.నగర్ డిసిపి అనురాధ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం నాగోల్ చౌరస్తా నుండి ఆనంద్ నగర్ చౌరస్తా వరకు విద్యార్థులు, స్థానికులతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిపి అనురాధ హాజరై మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్‌లను డిపార్మెంట్ ఎల్లవేళలా స్మరించుకుంటుందని తెలిపారు.కార్యక్రమములో అడిషినల్ డిసిపి కోటేశ్వరరావు, ఎల్బినగర్ సిఐ మాధవ్, నాగోల్ సిఐ మగబుల్ జానీ, చైతన్యపురి సిఐ సైదిరెడ్డి, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గొప్ప పండుగ ఛట్ పూజ

పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



**ప్రజాపక్షం/మియాపూర్ :** ఉత్తర భారతీయ ప్రజలు అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. ఉత్తర భారతీయ రాష్ట్రాలకు చెందిన ప్రజలు సోమవారం గంగారం చెరువు వద్ద చట్ పూజలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తపై అవగాహన



**ప్రజాపక్షం/శంకర్‌పల్లి:** కేంద్ర ఎన్నికల మాజీ అధికారి జెఎం లింగ్డో శంకర్‌పల్లి మండలంలోని మోకిలా, పిల్లిగుండ్ల గ్రామాలను సందర్శించారు. మోకిలలో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న తడి పొడి చెత్తను రీసైకిలింగ్ చేస్తున్న ప్లాంట్లను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని లింగుడో పిలుపునిచ్చారు. ఆయా గ్రామాలను నిర్వహిస్తున్న నర్సరీలను ఇతర గ్రామపంచాయతీ పనులను పరిశీలించారు. ప్రజలకు తడి పొడి చెత్త లపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకయ్య గౌడ్, ఎంపిఓ గిరిరాజు, ఎపిఓ నాగభూషణం, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం సద్వినియోగం



**ప్రజాపక్షం/కొత్తూరు:** ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేందుకు కృషి చేయాలని మాజీ ఎంపిపి పిన్నింటి మధుసూదన్‌రెడ్డి సూచించారు. సోమవారం కొత్తూరు మండల పరిధిలోని గూడూరు గ్రామంలో మాజీ ఎంపిపి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో గచ్చిబౌలి ఏఐజి ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో మాజీ ఎంపిపి వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యసేవల అంధించాలన్న లక్ష్యంతోనే కార్పోరేట్ ఆసుపత్రి వైద్యసిబ్బందిని తీసుకువచ్చినట్లు తెలిపారు. పేద ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాందాస్‌నాయక్, కాట్న రాజు, బ్యాగరి సత్తయ్య, రవినాయక్, సింగిల్ విండో వైస్ చైర్మెన్ పద్మారావు, దయానంద్‌గుప్తా, మోడీదర్శన్, బోకుల రాజు, శ్రీరాములు, రవి, రాజు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా మహేష్ యాదవ్



**ప్రజాపక్షం/కొందుర్గు:** యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా చక్కని మహేష్‌యాదవ్ ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు నడికూడ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చక్కని మహేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మెరుగు రవీందర్ యాదవ్, గొల్ల శ్రీను యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రాజా శివకుమార్ యాదవ్, కోశాధికారిగా దర్గా ప్రశ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శిగా నక్క లక్ష్మయ్య యాదవ్, మెరుగు నరసింహులు యాదవ్, నర్సింలు యాదవ్, సురేందర్ యాదవ్, గొల్ల జంగయ్యయాదవ్, చక్కటి రాఘవేందర్ యాదవ్, శివకుమార్‌లను ఎన్నుకున్నారు. ఘనడికూడ అశోక్ యాదవ్, అనమోని నరసింహులు యాదవ్, పిప్పల్లా వెంకటేష్ యాదవ్, భాగము రాజు యాదవ్, కాగుల రఘు యాదవ్, శ్రీనివాసు పాల్గొన్నారు.

# హైడ్రా ప్రజావాణికి కబ్జా ఫిర్యాదుల వెల్లువ..

సాక్ష్యాలతో తరలివస్తున్న ఫిర్యాదుదారులు

నేరుగా స్వీకరించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై నగరవాసులు నేరుగా రంగంలోకి దిగుతున్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలకు హైడ్రా ప్రజావాణిలో తక్షణ పరిష్కారం లభిస్తుండటంతో, బాధితులు సాక్ష్యాలతో సహా కార్యాలయానికి క్యూ కడుతున్నారు. సోమవారం ఒక్కరోజే ప్రజావాణికి ఏకంగా 52 ఫిర్యాదులు అందడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ నేరుగా పర్యవేక్షిస్తున్న ఈ కార్యక్రమానికి వస్తున్న ప్రజలు, తమ సమస్యలను ఫొటోలు, వీడియోల రూపంలో అధికారుల ముందుంచుతున్నారు. రోడ్లను ఆక్రమిస్తే ఫొటోలు, చెరువులను కబ్జా చేస్తుంటే వీడియోలతో సహా వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. కొందరు బాహాటంగా తమ వివరాలు వెల్లడిస్తుంటే, మరికొందరు తమ పేర్లను గోప్యంగా ఉంచాలని కోరుతున్నారు. త్వరగా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న నమ్మకంతోనే వస్తున్నామని పలువురు తెలిపారు.

**ప్రభుత్వ భూములు, చెరువులే లక్ష్యం...** ప్రజావాణికి అందిన ఫిర్యాదుల్లో ప్రభుత్వ భూములు, చెరువుల కబ్జాలకు సంబంధించినవే అధికంగా ఉన్నాయి. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా, బాలానగర్ మండలం హస్మత్‌పేట్‌లోని సర్వే నంబర్ 1లో ఉన్న 28.28 ఎకరాల చారిత్రక ప్రభుత్వ భూమిని స్థానిక రాజకీయ నాయకులు, వారి అనుచరులు ఆక్రమించి ప్లాట్లుగా అమ్ముతున్నారని ఓల్డ్ బోయిన్‌పల్లి వాసులు ఫిర్యాదు చేశారు. శంషాబాద్ పరిధిలోని నరసింహ కుంట తూములు మూసేయడంతో పంట పొలాలు, ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్లు మునిగిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లోని 22 ఎకరాల శాంబుని కుంట ఆక్రమణలతో ఆరేడు ఎకరాలకు పరిమితమైందని, కూకట్‌పల్లిలోని పరికి చెరువులో 12 ఎకరాలను రాత్రికి రాత్రే మట్టితో పూడ్చేస్తున్నారని స్థానికులు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. సాగర్ రోడ్డులో కాలనీ రోడ్లను కబ్జా చేసి ప్లాట్లుగా మార్చారని, అమీన్‌పూర్ పెద్ద చెరువు కబ్జాను అడ్డుకున్న వారిపై దాడులు చేస్తూ పోలీసులతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని పలువురు వాపోయారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా పరిశీలించారు. సమస్యల తీవ్రతను బట్టి సంబంధిత అధికారులకు వాటిని అప్పగించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## బూర నర్సయ్యగౌడ్‌కు విశారదన్ క్షమాపణలు చెప్పాలి

మహాజన సేన అధ్యక్షులు ప్రదీప్‌గౌడ్ డిమాండ్



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** ఇటీవల ఇందిరాపార్కు వద్ద జరిగిన ధర్నాకు మాజీ ఎంపి, బిజెపి నేత బూర నర్సయ్య గౌడ్‌ను ఆహ్వానించి, అవమానించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి జెఎసి అధ్యక్షులు విశారదన్ వెంటనే ఆయనకు క్షమాపణలు చెప్పాలని మహాజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు తీగల ప్రదీప్‌గౌడ్ డిమాండ్ చేశారు. రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్‌తో పాటు ఇంకా చాలా రిజర్వేషన్లు సాధించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని బూర నర్సయ్య గౌడ్ అనడం తప్పా? అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ బిజెపి నిర్ణయం చెప్పడానికి నర్సయ్యగౌడ్ ఆ పార్టీ అధ్యక్షుడా? లేక కేంద్రమంత్రా? ఎంపినా? అని ఆయన ప్రశ్నించారు. విశారదన్ ధర్నా వేదికగా అవమానించిన తీరును చూసి ఆవేదన చెందామన్నారు. సమావేశంలో మహాజనసేన నేతలు అనిల్, పవన్ పాల్గొన్నారు.

## నిఘా నినాదం కాదు..మన ఉమ్మడి బాధ్యత

అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా చైర్మన్ కె.పద్మనాభయ్య




**ప్రజాపక్షం/హైదరాబాద్:** నిఘా మన ఉమ్మడి బాధ్యత..ఇది కేవలం నినాదం మాత్రమే కాదు ఆచరణ కోసం పిలుపు ఇస్తున్నామని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా మాజీ చైర్మన్ కె. పద్మనాభయ్య పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాలకు కె.పద్మనాభయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, డివిజనల్ రైల్వే మేనేజర్, హైదరాబాద్ డివిజన్,ఇతర సీనియర్ అధికారులు మరియు సిబ్బంది కూడా పాల్గొన్నారు. వీరందరి చేత పద్మనాభయ్య సత్యనిష్ట ప్రతిజ్ఞ చేయించారు. . ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె. పద్మనాభయ్య , దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌తో కలిసి 58 వ ఎడిషన్ విజిలెన్స్ బులెటిన్ అనిమిష ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కె. పద్మనాభయ్య మాట్లాడుతూ,రైల్వేలు మరియు రక్షణ శాఖలు దేశానికి మూలస్తంభాలని అన్నారు. రైల్వేలు భారతదేశాన్ని అనుసంధానిస్తున్నాయని, దేశవ్యాప్తంగా విభిన్న సంస్కృతుల ప్రజలను మమేకం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత రైల్వేల పనితీరును ఆయన ప్రశంశిస్తు భారత ఆర్థిక వ్యవస్థలో రైల్వేల ప్రాముఖ్యత ఎంతో గర్వనియమని చెప్పారు. 2025 నిఘా అవగాహన వారోత్సవం అనే అంశంపై మాట్లాడుతూ ప్రీవెన్టివ్ విజిలెన్స్ యొక్క ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. ప్రతి వ్యక్తి స్వీయ విజిలెన్స్ అధికారిగా ఉండాలని సూచించారు. విజిలెన్స్ విభాగం పనితీరు, సుపరిపాలన యొక్క ముఖ్య అంశాలైన బహిరంగత, చట్ట నియమాలకు కట్టుబడి ఉండటం, పారదర్శకత, పౌర కేంద్రీకృత, భాగస్వామ్య విధానం మధ్య సమాంతరాలపై ఆయన వివరించారు. విజిలెన్స్ విభాగం రోజువారీ పనిలో ఈ సూత్రాలను వర్తింపజేయడం వలన విజిలెన్స్ కేసులు తగ్గుతాయని అన్నారు. నిర్దేశించిన విధానాలు, నియమాలను కచ్చితంగా పాటించడం పై ఆయన వివరించారు. సైబర్ మోసాలు పెరగకుండా చూడాలని హెచ్చరించారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్ ముందుగా ఈ సభలో ప్రసంగించారు. 2025 విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ నేపథ్యం 'విజిలెన్స్ మన ఉమ్మడి బాధ్యత' అనేది భారతీయ రైల్వేలకు మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి చాలా సందర్భోచితంగా ఉందని ఆయన అన్నారు.

## పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు

# బెనిఫిట్స్ వెంటనే అందేలా చూడాలి

రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ జిల్లా కమిటీ వినతి




**ప్రజాపక్షం/రంగారెడ్డి:** పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు బెనిఫిట్స్ వెంటనే అందేలా చూడాలని కోరుతూ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొందిన వెంటనే చెల్లించాల్సిన బెనిఫిట్స్ గత సంవత్సరం మార్చి, 2024 నుండి పదవీ విరమణలు పొందిన వారికి నేటి వరకు ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయోజనాలపై ఆశలు పెట్టుకొని గృహనిర్మాణాలు, పిల్లల వివాహాలు, ఆరోగ్యసమస్యలు, వివిధ రకల లోన్లు. వుండడం వలన అప్పులు తీర్చలేక అనారోగ్య పరిస్థితులతో రిటైర్డ్ ఉద్యోగులు ప్రాణాలు వదులుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్‌లో విషయంలో ప్రభుత్వం వెంటనే అందించాలని, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు మానసిక ప్రశాంతతను కల్పిస్తూ ఉద్యోగుల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని రిటైర్డ్ ఉద్యోగులు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో పలువురు రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ల పరిస్థితులు అగమ్యగోచరం

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఫరూక్‌నగర్:** ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి వాపోయారు. సోమవారం సోమాజీగూడ డివిజన్‌లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి ఆటో ప్రయాణించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పారే తప్పా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యాయని, ఆటోలకు కనీసం నెలనెల ఫైనాన్స్‌లు కట్టలేని దుస్థితి ఏర్పడిందని వివరించారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.12వేలు ఇస్తామని చెప్పి నేటికి ఏ ఒక్క ఆటో డ్రైవర్‌కు ఇవ్వలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సకాలంలో ఆటో డ్రైవర్లకు ఆదుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.

## ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** వరద ముంపు కాలనీలకు శాశ్వత పరిష్కారం కోసం భారీ స్టోమ్ వాటర్ డ్రైన్ నిర్మించాలని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జలమండలి కార్యాలయం, జిహెచ్‌ఎంసి జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధి కారులతో కోఆర్డినేషన్ మీటింగ్‌లో వివరించారు. కార్యక్రమం లో జలమండలి జిఎం బలరాం రాజు, ఇంజనీరింగ్ విభాగం డిఇ దామోదర్‌రావు, జలమండలి డిజిఎం రాజగోపాల్, ఇంజనీరింగ్ ఏఇ కార్తీక్, జలమండలి మేనేజర్ సత్యనారాయణ, సిరివెన్నెల పాల్గొన్నారు.

## పేద ప్రజల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ ఎజెండా

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ ఎజెండా అని, దాన్ని ప్రణాళిక బద్ధంగా అమలు చేస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఖైరతాబాద్ పరిధిలోని బూత్ నెంబర్ 247లో కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డితో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రణాళిక బద్ధంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఇస్త్రీ షాపు వద్దకు వెళ్ళి ఇస్త్రీ చేయడం, టీ పాయిట్ వద్దకు వెళ్ళి టీ అంధించడం వంటి పనులు చేసి చూపరులను అకట్టుకున్నారు.

# పారదర్శకతతో మద్యం దుకాణాల కేటాయింపు




కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** పూర్తి పారదర్శకతతో మద్యం దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి 2025–2027 సంవత్సరాలకు రంగారెడ్డి జిల్లాలో మొత్తం 249 ఎ 4 మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి లాటరి పద్ధతి ద్వారా పూర్తి పారదర్శకంగా కేటాయించడం జరిగిందని కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్ హాల్‌లో సరూర్‌నగర్ ఎక్సైజ్ యూనిట్ కు సంబందించిన 138 రిటైల్ మద్యం దుకాణాల,శంషాబాద్ యూనిట్ 111 రిటైల్ మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమానికి కలెక్టర్ నారాయణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సరూర్ నగర్ యూనిట్ 138 లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ శంషాబాద్ యూనిట్ 111 లాటరీ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పూర్తి పారదర్శకతతో మద్యం దుకాణాల లాటరీ నిర్వహించడం జరిగినదని, రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ యూనిట్ పరిధిలో మొత్తం 249 ఎ4 షాపులు ఉండగా, అందులో సరూర్ నగర్ ఎక్సైజ్ యూనిట్ 138 మద్యం దుకాణాలకు సంబంధించి 7,845, శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్ 111మద్యం దుకాణాలకు సంబంధించి 8,536 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని మద్యం షాపులను పారదర్శకంగా లాటరీ ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో సరూర్‌నగర్ అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారి ఉజ్వలరెడ్డి, శంషాబాద్ అబ్కారీ మద్యనిషేధ శాఖాధికారి కృష్ణప్రియ పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మాకంగా నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని అదనపు కలెక్టర్ కె.చంద్రారెడ్డి అన్నారు. పటేల్ జయంతి ఉత్సవ వేడుకలలో భాగంగా జిల్లాస్థాయిలో నిర్వహించే ఐక్యతా పాదయాత్రలపై సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా యువజన అధికారి ఐసయ్యతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పటేల్ జయంతి ఉత్సవ వేడుకలలో యువతను భాగస్వామ్యం చేస్తూ, భవిష్యత తరాలకు స్పూర్తిదాయకంగా నిలిచేలా కార్యక్రమలను నిర్వహించుటకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. సమావేశంలోజిల్లా పౌర సంబంధాల అధికారి పిసి.వెంకటేశం, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు మణిభూషన్ చౌదరి, ఎన్.మల్లారెడ్డి, నరేష్ యాదవ్, గూడూర్ అవినాష్‌రెడ్డి, ఆర్.కె.పురం సంతోష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# క్రీడ

## రంజీ ట్రోఫీలో వీరవిహారం..

### డబుల్ సెంచరీతో రెచ్చిపోయిన షా!



రంజీ ట్రోఫీలో భారత క్రికెటర్ పృథ్వీ షా మళ్లీ జోరు చూపిస్తున్నాడు. ఈ సీజన్‌కు ముందే మహారాష్ట్ర జట్టులో చేరిన షా.. తనపై మేనేజ్‌మెంట్ పెట్టుకున్ననమ్మకాన్ని నిలబెడుతూ డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. ఛండీగఢ్‌తో జరుగుతున్న మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో వీరవిహారం చేసిన ఈ చిచ్చరపిడుగు జట్టుకు భారీ స్కోర్ అందించాడు. తన విధ్వంసక ఆటతో ప్రత్యర్థి బౌలర్లను వణికించిన పృథ్వీ ఎలైట్ గ్రూప్ డీలోని మహారాష్ట్ర విజయానికి బాటలు వేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 8 పరుగులకే ఔటై నిరాశపరిచిన పృథ్వీ రెండో ఇన్నింగ్స్‌తో తడాఖా చూపించాడు. మునపటి షాను తలపించిన అతడు.. బౌండరీలతో చెలరేగుతూ ద్విశతకం బాదేశాడు. ఆకాశమే హద్దుగా ఉతికేసిన ఈ డాషింగ్ బ్యాటర్ 156 బంతుల్లో 25 ఫోర్లు, 5 సిక్సర్లతో 222 పరుగులు సాధించాడు. దాంతో.. మహారాష్ట్ర 359–3 వద్ద రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. అనంతరం భారీ ఛేదనకు దిగిన ఛండీగఢ్ ఓపెనర్ వికెట్ కోల్పోయింది. కానీ, క్రీజులో పాతుకుపోయిన అర్జున్ ఆజాద్(63 నాటౌట్), మానన్ వోహ్రా(53 నాటౌట్) అర్ధ శతకాలతో అజేయంగా మూడో రోజును ముగించారు. నాలుగో రోజు ఛండీగఢ్ విజయానికి 335 రన్స్ కావాలి. తొలి ఇన్నింగ్స్‌లో రుతురాజ్ గైక్వాడ (116) ఒక్కడే సెంచరీతో రాణించగా 313 రన్స్ చేసింది మహారాష్ట్ర. ఆ తర్వాత దీటుగా బదులివ్వాలనుకున్న ప్రత్యర్థిని వికీ ఒత్సవల్ ఆరు వికెట్లతో దెబ్బకొట్టాడు. దాంతో, ఛండీగఢ్ టీమ్ 209కే ఆలౌటయ్యింది.

## ఓపెనర్‌గా 'లేడీ సెహ్వాగ్'కు పిలుపు

### బిసిసిఐ కీలక నిర్ణయం..



మహిళల వన్డే ప్రపంచకప్‌లో అదరగొడుతున్న ఓపెనర్ ప్రతీకా రావల్ నిష్క్రమణతో ఆందోళనలో పడిన భారత జట్టుకు గుడ్‌న్యూస్. ప్రతీక స్థానాన్ని భర్తీ చేసేందుకు షఫాలీ వర్మకు ఐసిసి ఆమోదం తెలిపింది. ఫామ్ కోల్పోయి ప్రపంచ కప్ బెర్తు కోల్పోయిన షఫాలీకి ప్రతీక గాయపడడంతో అనూహ్యంగా అవకాశం వచ్చింది. అయితే.. ఇంకా షఫాలీ స్క్వాడ్‌తో కలువలేదు. ఆస్ట్రేలియాతో గురువారం సెమీ ఫైనల్ ఉన్నందున ఈ లేడీ సెహ్వాగ్ మంగళవారం టీమిండియా సభ్యులతో నెట్స్ ప్రాక్టీస్‌లో పాల్గొనే అవకాశముంది. ఒకప్పుడు మంధానతో కలిసి మూడు ఫార్మాట్లతో ఓపెనర్‌గా రాణించిన షఫాలీ.. వరల్డ్ కప్ ముందు ఫామ్ కోల్పోయింది. అప్పటికే ప్రతీకా రావల్ నిలకడగా రాణించగా సెలెక్టర్లు ఆమెనే ఓపెనర్‌గా ఎంపిక చేశారు. మెగా టోర్నీ ఛాన్స్ చేజారడంతో నిరాశ చెందిన షఫాలీ తన ఆటను మెరుగుపరచుకుంది. ప్రస్తుతం జరుగుతున్న సర్. మహిళల టీ20 లీగ్‌లో ఈ చిచ్చరపిడుగే టాప్ స్కోరర్ (341 రన్స్). ఈ టోర్నీలో హర్యానాకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న తన రాకతో.. వరల్డ్ కప్‌లో భారత ఓపెనింగ్ జోడీ మరింత ప్రమాదకరంగా మారనుంది.

న్యూజిలాండ్‌పై సెంచరీతో మెరిసిన ప్రతీకా రావల్ చివరి లీగ్ మ్యాచ్‌లో కాలి మడిమ గాయంతో టోర్నీకి దూరమైంది. డీవై పాటిల్ స్టేడియంలో ఆదివారం వర్షం అంతరాయంతో 27 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ కీలక వికెట్లు కోల్పోయింది. అయితే.. శోభన మోస్త్రీ (26) కీలక ఇన్నింగ్స్ ఆడింది. రాధా యాదవ్ వేసిన 21వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన శోభన.. చివరి బంతిని మిడాఫ్‌లో బలంగా కొట్టింది. బౌండరీ వెళ్లకుండా బంతిని ఆపబోయిన ప్రతీక.. కొంచెం ముందుకు వెళ్లింది. తిరిగి వెనక్కి వచ్చే క్రమంలో ఆమె షూ స్పైక్స్ గడ్డిలో ఇరుక్కోవడంతో.. కిందపడిపోయింది. నొప్పితో కుంటుతూ నడుస్తూ మైదానం వీడిన ప్రతీక బంగ్లా ఇన్నింగ్స్ ముగిసినా ఆ తర్వాత బ్యాటింగ్‌కు రాలేదు. దాంతో.. సెమీస్‌కు ఆమె ఫిట్‌గా ఉండడంపై సందేహాలు నెలకొన్నాయి. అనుకున్నట్టే.. గాయం తీవ్రత కారణంగా ఈ డాషింగ్ బ్యాటర్ టోర్నీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. స్మృతి మంధానతో కలిసి పోటీగా ఆడుతూ శుభారంభాలు ఇచ్చిన ప్రతీక.. మెగా టోర్నీలో ఆడిన ఆరు మ్యాచుల్లో ఒక శతకం, హాఫ్ సెంచరీలతో కలిపి 308 రన్స్‌తో జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించింది.

## నవంబర్ 21న యాషెస్ తొలి పోరు..

### ఆస్ట్రేలియా కెప్టెన్‌గా స్టీవ్ స్మిత్!

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో ఉన్న ఆస్ట్రేలియా త్వరలోనే యాషెస్ సిరీస్ ఆడనుంది. స్వదేశంలో ఈసారి ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇస్తోంది. స్వదేశంలో చెలరేగిపోయే ఆసీస్ ఈసారి కూడా ఇంగ్లాండ్‌ను చిత్తు చేసేందుకు సిద్ధమవుతోంది. అయితే.. ఆరంభ మ్యాచ్‌కు కెప్టెన్ కమిన్స్ దూరమవ్వడం ఆ జట్టుకు కొంత ఇబ్బందికరమే. ఎందుకంటే.. తనవైన వ్యూహాలతో ప్రత్యర్థిని దెబ్బతీసే కమిన్స్ బంతితో, బ్యాటుతోనూ రాణించగల సమర్థుడు. వెన్ను గాయంతో వరుసగా న్యూజిలాండ దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు దూరమైన ప్యాటీ.. ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నాడు. గబ్బాలో డిసెంబర్ 4న జరుగనున్న రెండో టెస్టు లోపు ఫిట్‌నెస్ సాధించాలనే పట్టుదలతో ఉన్నాడు కమిన్స్. ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్ డొనాల్డ్ సైతం అతడు గబ్బాలో ఆడుతాడనే ఆశాభావంతో ఉన్నాడు.



నవంబర్ 21 నుంచి మొదలవ్వనున్న ఈ సిరీస్ తొలి పోరుకు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. వెన్ను గాయంతో బాధపడుతున్ అతడు పెర్త్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం లేదు. దాంతో.. సీనియర్ బ్యాటర్ అయిన స్టీవ్ స్మిత్ మొదటి టెస్టులో కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని సోమవారం క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. సుదీర్ఘ ఫార్మాట్‌లోని గొప్ప సమరాల్లో ఒకటైన యాషెస్ సిరీస్‌కు

### ఓపెనర్లు ఎవరు?

ఐదు మ్యాచ్‌ల యాషెస్ మెగా సమరానికి నెల రోజులు కూడా లేకపోవడంతో ఓపెనర్లను ఖరారు చేయడంపై ఆసీస్ సెలెక్టర్లు, కోచ్‌లు మల్లగుల్లాలు పడుతున్నారు. డేవిడ్ వార్నర్ వీడ్కోలు తర్వాత నుంచి కంగారూ టీమ్‌కు అతడిలా దూకుడుగా ఆడగల ఓపెనర్ దొరకడం లేదు. భారత్‌తో సిరీస్‌లో ఉస్మాన్ ఖవాజాకు జోడీగా.. కుర్రాళ్లు నాథన్ మెక్‌స్వీనే, హ్యారిస్‌లను ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దాంతో.. సీనియర్ మార్నస్ లబూషేన్ పేరును పరిశీలిస్తున్నారని సమాచారం. ఇక తొలి టెస్టులో కమిన్స్ ఆడడం లేదు కాబట్టి స్కాట్ బోలాండ్‌ను తీసుకోవాలని ఆసీస్ కోచ్ మెక్‌డొనాల్డ్ భావిస్తున్నారు. కమిన్స్ గైర్హాజరీలో ఇప్పటివరకూ ఆరుసార్లు కెప్టెన్సీ చేపట్టిన స్మిత్.. పెర్త్‌లో విజయంతో సిరీస్‌లో జట్టు ముందంజలో ఉండేలా చూడాలనే పట్టుదలతో ఉన్నాడు.

# యువతరంగం

## ఫోకస్

## నైపుణ్య వికాసం... నేటి అవసరం



మారుతున్న కాలానికి అనుగుణంగా మారి తీరాలి. లేకపోతే భవిష్యత్తు ఉండదు. ప్రస్తుతం తరంలో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో అత్యాధునిక సాంకేతికత మొదటి స్థానాన్ని ఆక్రమిస్తుంది. ఒక ఆవిష్కరణకు తగినట్టు తమను తాము సిద్ధపరచుకునేలోగా, మరో ఆవిష్కరణ వచ్చి చేరుతున్నది. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశాల్లో భారత్ ఒకటి. కాగా, ప్రపంచంలోని 8.2 బిలియన్ల జనాభాలో 15 నుంచి 24 ఏండ్ల వయస్సు కలిగిన యువత జనాభా 1.22 బిలియన్లు (దాదాపు 15.4 శాతం) ఉన్నారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 78 శాతం అనగా 6.4 బిలియన్లు ఉన్నారు. నేడు భారత జనాభా 1.46 బిలియన్లు ఉన్నది. ఇందులో 15 నుంచి 29 ఏండ్ల యువత జనాభా 40 శాతం వరకు ఉన్నది. మన దేశంలో 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 96.1 కోట్లు (లేదా 0.961 బిలియన్లు), అనగా 68 శాతం వరకు ఉన్నది. ఇండియాలో 15 ఏండ్ల లోపు జనాభా 24 శాతం, 64 ఏండ్లు దాటిన వారి జనాభా 7 శాతం వరకు ఉన్నది. ఇతర దేశాలతో పోల్చితే భారత జనాభా సగటు వయస్సు చాలా తక్కువగా 28.8 ఏండ్లు మాత్రమే ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 49.9 ఏండ్లు ఉన్నది. అందువల్లనే ఇండియాను యువ భారత్ అని, జపాన్‌ను ఓల్ జపాన్ అని పిలుస్తున్నాం. యువత జనాభా అధికంగా ఉండడం వల్ల రాబోయే రోజుల్లో విశ్వ దేశాల్లో భారత్ ముందుండా తన సత్తాను గట్టిగా చాటుకోనున్నది. యువత అధికంగా ఉండడంతో పాటు ఆ యువత నైపుణ్య విద్యను పొందింతే భారత భవిత ఉజ్వలంగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అధిక యువ జనాభా కలిగిన యువ భారతాన్ని పలు సవాళ్లు కూడా వెంటాడుతున్నాయి. నేడు పరిశ్రమ ఆశిస్తున్న నైపుణ్యాలకు, నేటి మన యువత కలిగి ఉన్న నైపుణ్యాలకు మధ్య వ్యత్యాసం లేదా గ్యాప్ అధికంగా ఉండడంతో మన యువ శక్తి దేశాభివృద్ధికి అంతగా వినియోగపడడం లేదు. యువతలో అవసర నైపుణ్యాలు కొరవడితే నిరుద్యోగం పెరగడం, తక్కువ స్థాయి ఉద్యోగాలు చేయడం లాంటి ప్రతికూల ఫలితాలు వెక్కిరిస్తున్నాయి. తగిన నైపుణ్యాలు లేని యువతతో నిరుద్యోగ సమస్యలు పెరిగి సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, సమానత్వ భావనలు పలుచబడతాయి. పౌర సమాజ సుస్థిరాభివృద్ధికి, ఆరోగ్యకర సమాజ స్థాపనకు నైపుణ్య యువత మాత్రమే పునాది అవుతారు. బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సిలు) లేదా పరిశ్రమలు కోరుతున్న నైపుణ్యాలను నేటి విద్యాలయాలు బోధించాలి. తగిన శిక్షణనివ్వాలి. నేడు ప్రపంచం 4వ పారిశ్రామిక విప్లవం సాకారం కావడానికి ఎఐ, సాంకేతిక, వృత్తి విద్య మరియు శిక్షణ రంగాలు నడుం బిగిస్తే నేటి యువత రేపటి పరిశ్రమలో పనిచేయడానికి సిద్ధం అవుతారు. నేడు ఏఐ రంగం ప్రపంచాన్ని శాసిస్తున్నది. మన జీవితాలు, లెర్నింగ్, చేసే పనులను ఏఐ నిర్ణయించనున్నది. పరిశ్రమ కోరుకున్న నైపుణ్యాల్లో మాత్రమే మన యువతను సదా సిద్ధం చేయాలి. నైపుణ్య యువతతో సమాజ శాంతి, సమ్మిళిత సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయని నేటి విద్యాలయాలు, ప్రభుత్వాలు, యువత, పౌర సమాజం, పాలసీ తయారు చేసే వారు గట్టిగా నమ్మాల్సిన అగత్యం ఏర్పడింది. ఉత్తమ వృత్తి శిక్షణ, ఏఐ నైపుణ్యాల్లో వృద్ధి, డిజిటల్ సాధికారత వంటి అంశాల్లో యువత దృష్టి పెట్టాలి. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మన చదువులు కొనసాగాలి. ఉత్తమ శ్రేణి బోధనలు, అవసర మౌలిక వసతులు, నైపుణ్యాల వృద్ధికి తగిన నిధులను వెచ్చించడం, నాణ్యమైన విద్యా బోధనలు నేటి తక్షణ కర్తవ్యం అని మరువరాదు. నేటి యువత నాణ్యమైన నైపుణ్య విద్యను పొందితే మన యువశక్తి దేశానికి వరంగా మారుతుంది. యువతలో నైపుణ్యాలు కొరవడితే యువ శక్తి శాపంగా మారి, అశాంతికి ఆజ్యం పోస్తుంది. మన యువతను నైపుణ్య శక్తిగా మార్చుదాం, అగ్ర రాజ్యాల సరసన సగర్వంగా నిలబడదాం.

## బాల మేధావి సుబొర్నో ఇసాక్

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందని అంటారు. ఈ విషయం అమెరికాలో స్థిరపడిన, ఇండియన్–బంగ్లాదేశ్ మూలాలగల కుటుంబం నుంచి వచ్చిన సుబోర్నో ఇసాక్ బారికి సరిగ్గా సరిపోతుంది. 2012 ఏప్రిల్ 9న న్యూయార్క్‌లో జన్మించిన అతను అసాధారణ ప్రతిభగల బాలుడు (చైల్డ్ ప్రాడిజీ)గా పేరు తెచ్చుకున్నాడు. అమెరికాలోగాక, ఆసియా, ఐరోపా దేశాల్లోనూ అతని పేరు మారుమోగుతున్నది. కేవలం 2 సంవత్సరాల వయస్సులోనే అతను పీరియాడిక్ టేబుల్స్, గణిత, భౌతిక శాస్త్రంలోని కఠినమైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పేవాడు. 4 సంవత్సరాల వయస్సులో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా నుంచి ప్రశంసా పత్రం లభించిదంటే, అతని ప్రతిభ ఏ స్థాయిదో ఊహించడం కష్టం కాదు. 6 సంవత్సరాల వయసులో అతను అత్యంత ప్రతిష్టాత్మకైన హార్వర్డ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ల నుంచి గణితపరమైన సమస్యలను సులభంగా పరిష్కరించగల ప్రతిభావంతుడిగా ప్రశంసలు పొందాడు. న్యూయార్క్ యూనివర్శిటీలో అతను 2024లో అతను గణిత, ఫిజిక్స్‌లో ఫుల్ స్కాలర్‌షిప్‌తో చేరాడు. 12 సంవత్సరాల వయస్సులో ఈ విధంగా ఫెలోషిప్ దక్కించుకున్న మొదటి బాలుడిగా చరిత్ర సృష్టించాడు. తన 7వ ఏట ముంబాయి యూనివర్సిటీ, రూయా కాలేజీ, ఇతర ఆషియా విద్యాసంస్థల్లో గెస్ట్ లెక్చరర్‌గా శాస్త్రీయ ఉపన్యాసాలు ఇచ్చాడు. అత్యంత పిన్న వయస్కుడైన ప్రొఫెసర్‌గా కీర్తిగడించాడు. విద్యార్థులకు గణితం, సైన్స్ బోధించాడు. అతి చిన్న వయస్సులోనే అసాధారణ తెలివితో, అందరినీ ఆశ్చర్యానికి గురి చేయడమే కాదు, విద్యార్థులు అడిగే ఎన్నో ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇచ్చేవాడు. చిన్న వయసులోనే ఎస్ఎటి, ఎసిటి, ఎఎంసి 12 ఎ వంటి అమెరికన్ పరీక్షల్లో మెరుగైన స్కోర్లు సాధించాడు. 158+ ఐక్యూతో అత్యంత మేధావుల జాబితాలో చోటు దక్కిచుకున్నాడు. 'ది లవ్', 'ఎటర్నల్' అనే పుస్తకాలు రచించాడు. సమష్టి తత్వం, ప్రేమతత్వాలను ప్రచారం చేస్తున్నాడు. అతనిని డాక్టర్ కైలాష్ సత్యార్థి 'అంతర్జాతీయ బాల మేధావి' అవార్డుకు ఎంపిక చేశారు. నేర్చుకోవాలన్న తపన, పట్టుదల, కృషి, ఓటమికి భయపడకుండా ముందడుగు వేయడం వంటి లక్షణాలుగల ఇసాక్ పేరు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా మారుమోగుతున్నది. ప్రతిభకు వయసుతో సంబంధం లేదని అతను తన అసాధారణ ప్రతిభ, అనితర సాధ్యమైన ప్రస్థానంతో నిరూపిస్తున్నాడు.

**యూత్ ఐకాన్స్**

ఎంతో మంది యువతీయువకులు దేశ కీర్తిప్రతిష లను ఇనుమడింపచేశారు. చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాలను అధిరోహించారు. యువతకు మార్గదర్శకులుగా నిలిచారు. అలాంటి అద్వితీయ ప్రతిభావంతుల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం..



## త్వరలోనే సమస్యలు పరిష్కారం

### ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడి



ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణిలో పెండింగ్ లో ఉన్న డిపెండెంట్‌లకు ఉద్యోగ ఆర్డర్లు త్వరలో ఇస్తామనిసిఅండ్ఎండి బలరాం నాయక్ ఒప్పుకోవడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు.సోమవారం హైదరాబాద్ లోని సింగరేణిభవన్‌లో సి అండ్ ఎండి కి వివిధ సమస్యల పై వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో అనారోగ్యం తో బాధపడుతున్న కార్మికుల కు మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎండి తెలిపారని ఆయన పేర్కొన్నారు. కొత్తగూడెం రీజియన్ పరిధి లోని వి.కె కోల్ మైన్ ను పర్మినెంట్ కార్మికుల తో నడపాలని సి అండ్ ఎండి కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎల్లందు ఏరియా లోని జే.క.ఓ.సి ని ఎక్స్టెన్షన్ ను చేస్తామని, గోలేటి ఓ.సి ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎండి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. అదేవిధంగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో 800 మెగా వాట్ల తో నూతన విద్యుత్ ప్లాంట్ ను త్వరలోనే శంక్ స్థాపన చేయడానికి చర్యలు తీసుకుంటామని సి అండ్ ఎండి హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, కే.సారయ్య, మడ్డి ఎల్లా గౌడ్, నాయకులు రంగు శ్రీను తదితరులు ఉన్నారు.

## మతతత్వ బీజాలు నాటే విధానాలు మానుకోవాలి

### ఎఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కేంద్రంలోని నేరంద్రమోడి ప్రభుత్వం పిఎం శ్రీ పేరుతో నూతన విద్యావిధానాన్ని (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి))అమలు చేయడం సరైంది కాదనీ, కాషాయం పార్టీ విద్యార్థుల్లో కూడా మతతత్వాన్ని నింపేందుకు కుట్రలు చేస్తోందని, వెంటనే ఎన్ఇపి విధానాన్ని రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపటాటరు. అజిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 2022–23 నుండి 2026–27 ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా పిఎంశ్రీ సుమారుగా 14500 పాఠశాలలను నెలకొల్పాలని ప్రాథమిక విద్య నూతన విధానం ద్వారా మతతత్వ బోధనలు చేయాలని తలపెట్టారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం దీనిని పునరాలోచన చేయాలని అన్నా రు. దేశవ్యాప్తంగా విద్యావేత్తలు, ప్రగతిశీల మేధావి వర్గం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం సరైంది కాదని చెబుతున్నారని, దీనిని రద్దు చేయాలని తొలినాళ్ల నుండి ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్ఇపిని రద్దు చేయకుంటే దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు మహాబి, మానస నాయకులు రాహుల్, మన్విత, వసంత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు బాగం కేశవులు మృతి

### నివాళులర్పించిన కూనంనేని, బాగం, సాబీర్‌పాషా తదితరులు





ప్రజాపక్షం/ ఖమ్మం : సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సంఘం నాయకులు బాగం కేశవులు (83) సోమవారం మృతి చెందారు. సుజాతనగర్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన కేశవులు సిపిఐలో చురుకైన నాయకునిగా పని చేశారు. పలు ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కేశవులుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కేశవులు మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, పలువురు సిపిఐ నాయకులు కేశవులు మృతదేహంపై అరుణ పతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిపిఐ సీనియర్ నాయకులు రజబ్ అలీ, గురుప్రసాద్ వంటి వారితో కలిసి కేశవులు పని చేశారని ఆయన మృతి రైతాంగ ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అని ఈ సందర్భంగా కూనంనేని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వా రిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కె.హన్మంతరావు, జక్కుల రాములు, ధర్మారావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, నాగా సీతారాములు, మండే వీరహన్మంతరావు, కోనేరు సత్యనారాయణ, మనోహర్, తాళ్లూరి ధర్మారావు, బాగం శేషభూషణం, జి. సత్యనారాయణ, తాళ్లూరి పాపారావు, ప్రముఖ వైద్యులు నాగరాజు, రమేష్ బాబు ఉన్నారు.



## రూ.2 కోట్లు రామాలయ నిర్మాణ సౌకర్యాలను విస్మరించిన బిఆర్ఎస్

### కిరాయి రూము లోనే ఆలయ రథం- వంట సామాగ్రి

### సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి



ప్రజాపక్షం/మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రామాలయం పునఃనిర్మాణానికి రూ.2కోట్లలో సుమారు 80లక్షల రూపాయలు ఇచ్చింది దాతలు, భక్తులే నని, అయినప్పటికీ కిరాయి రూము లోనే ఆలయ రథం, వంట సామాగ్రి ఉంటున్నాయని, అభివృద్ధి పనులకు నిధులు లేక నిర్వహణ చాలా ఇబ్బందిగా ఉందని, ఇఓ కార్యాలయం కు గది లేదని, నాటి నిర్ణయాలు అంతా గొప్యంగా ఉంచారని, భక్తులు, ప్రజలు సిపిఐ దృష్టికి తీసుకురావడంతో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సిపిఐ ప్రతినిధి బృందం రామాలయం ప్రాంగణాన్ని సందర్శించింది. అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ రెండు కోట్లు రూపాయలు వెచ్చించి నిర్మించిన రామాలయం భక్తులకు సౌకర్యాల లేక ఇబ్బందుల్లో ఉందన్నారని, శ్రీ సీతారాములవారిని ఊరేగించే రథం పెట్టడానికి కూడా గదిలేక కిరాయి గదిలోనే ఉంచుతున్నారని ఆయన ఆరోపించారు. వంట సామాగ్రి మరియు ఇతర వస్తువులను కూడా కిరాయి గదుల్లోనే ఉంచుతున్నారన్నారు. నాడు టిఆర్ఎస్ పాలనలో ఆదాయం మార్గాలు వచ్చే షాపులను కూడా తీసివేసి రెండు కోట్లతో బిఆర్ఎస్ పాలకులు ఇష్టా రీతిన నిర్మించారని, అందులో రూ.1 కోటి 20 లక్షలు మాత్రమే నాడు మంజూరు చేయగా అందులో 80 లక్షల రూపాయలు దాతలు భక్తులు ఇచ్చినవే అన్నారు. దీంతో రామ మందిరంలో శ్రీరామనవమి ఉత్సవాలు, ఉగాది పంచాంగ శ్రవణం, బతుకమ్మ సంబురాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడానికి నిధులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారని, కేవలం ప్రభుత్వము నుండి అయ్యగారి జీతభత్యాలు, స్వీపర్ జీతభత్యాలు మాత్రమే వస్తున్నాయన్నారు. నాటి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధి ముందున్న డిఆర్డిఏ కార్యాలయం రామ మందిరానికి ఇప్పిస్తానని చెప్పి మాట తప్పి ఇప్పుడు ఆదాయ మార్గాలు లేకుండా వస్తువులు దాచుకోవడానికి రూములు లేకుండా చేశారన్నారు. కనీసం రామమందిరం ఈవోకు కార్యాలయం కూడా లేకపోవడం విచారకరమన్నారు. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఉమ్మడి జిల్లా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వం పరిశీలించి రామాలయం కు నిధులు కేటాయించి అభివృద్ధి మరియు సౌకర్యాలు మెరుగుపరచాలని అజయ్ సారధిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి ,చిదిరాల జ్ఞానేశ్వర్, గాదం శ్యాంప్రసాద్ యాదవ్, మంద శ్రీను, నక్క నాగార్జున, గెల్లు మురళి, కూరాకుల పాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

### డిహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య

### అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత




ప్రజాపక్షం/భూపాలపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి, రాసపల్లి భద్రయ్య, జాతీయ సమితి సభ్యురాలు పొన్నగంటి లావణ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులను వెంటనే విడుదల చేయాలని, ఇండస్ట్రియల్ సబ్సిడీ నిధులను అమలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ 6 గ్యారంటీ లను అమలు చేస్తూ, మహిళలకు 2500 రూపాయలను కూడా ఇవ్వాలని, వృద్ధాప్య వితంతు పెన్షన్లు, 18 సంవత్సరాలు దాటిన యువతులకు ఎలక్ట్రికల్ స్కూటీల పథకాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు. లేని యెడల దళిత హక్కుల పోరాట సమితి తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బండారి తిరుపతి, నేరెళ్ల జోసఫ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానికం
REGIONAL NEWS
మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మాగనూర్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్కూర్ గ్రామంలో సోమవారం ఎమ్మార్వో సురేష్ ప్రారంభించారు. అదేవిధంగా పిఏసిఎస్ ఆధ్వర్యంలో మాగనూరు, అడవి సత్యారం కోల్పూర్, గ్రామాలలో పిఏసిఎస్ అధ్యక్షులు వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు సౌకర్యకరంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం ప్రభుత్వ లక్ష్యమని ప్రతి చివరి గింజను కొనుగోలు చేస్తామని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సుదర్శన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం, పిఏసిఎస్ అధ్యక్షులు విజయ్ గౌడ్, గోవర్ధన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, రవీందర్, ధూల తిప్పయ, పి. కృష్ణయ్య, కావలి మారెప్ప, పండుగోల సాయన్న, వివిధ గ్రామాల రైతులు వివిధ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## తిట్టిందని తల్లిని చంపిన కొడుకు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** మండల పరిధిలోని గోకుల్‌నగర్ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చాకలి భీమమ్మ(58) భర్త మొగులప్పకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉండగా చిన్నవాడైన రామకృష్ణ తల్లితో పాటు నివసిస్తున్నాడు. అయితే అతడు సైకోగా ప్రవర్తించేవాడని,గతంలో ఊరును వదిలి వెళ్లిపోతే కుటుంబ సభ్యులు మళ్లీ తీసుకొచ్చి తల్లి దగ్గర ఉంచారని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి ఇంటి బయట నిద్రిస్తున్న తన తల్లిని, పారతో నరికి బండరాయితో మోది అతికిరాతకంగా హత్య చేశాడు. నిందితున్ని పోలీసులు తీసుకొని విచారించగా ,తనను తిట్టినందుకే తల్లిని హత్య చేసినట్లు ఒప్పుకున్నాడన్నారు. మృతురాలి రెండో కుమారుడైన గోపాల్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గంజాయి విక్రయాలను సహించేది లేదు



విక్రయ కేంద్రంపై దాడి... నలుగురు వ్యక్తులు అరెస్ట్


**ప్రజాపక్షం/జడ్చర్ల:** జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్ గడ్డ నియమంపై గడ్డ తదితర ప్రాంతాలలో గంజాయి విక్రయాలు కొనసాగుతున్నాయని అనుమానం వచ్చి తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు గంజాయితో పట్టుపడ్డారని జడ్చర్ల సీఐ కమలాకర్ తెలిపారు. సోమవారం నాడు జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా జడ్చర్ల పట్టణంలో గంజాయి విక్రహిస్తున్నట్లు వార్తలు వచ్చాయని ఇందుకు సంబంధించి తాము వివిధ ప్రాంతాలలో తనిఖీ చేయగా జహంగీర్ అనే వ్యక్తి హోటల్ దగ్గర నలుగురు పారిపోతుండగా పట్టుకుని విచారిస్తే గంజాయితో దొరికారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా పట్టుబడ్డ వారిలో జడ్చర్ల మహబూబ్‌నగర్ ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని వారిని అరెస్టు చేసి కోర్టుకు తరలించామన్నారు.

## ఎంపిడిఒగా వి.శ్రీధర్ బాధ్యతలు



**ప్రజాపక్షం/మద్దూర్ :** మండల నూతన ఎంపిడివోగా వి.శ్రీధర్ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎంపిడివోగా బాధ్యతలు నిర్వర్తించిన రహమతుద్దీన్ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా వేరే డిపార్ట్‌మెంట్‌కు బదిలీ కావడంతో మద్దూర్ మండల ఎంపిడివోగా వి.శ్రీధర్ వచ్చారు. మద్దూర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కొత్తగా వచ్చిన ఎంపిడిఒ, బదిలీపై వెళుతున్న ఎంపిడివోకు పాత్రికేయ మిత్రులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడివో మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకంగా కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో సమస్యల పరిష్కారానికి, అభివృద్ధిని వేగవంతం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మండల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/వెల్దండ :** మండలపరిధిలోని కొట్రగ్రామానికి చెందిన తిరుమందాస్ బాలనర్సమ్మ అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. మార్కెట్ కమిటి చైర్మన్ ఉమా మనీలా సంజీవ్‌యాదవ్, కొట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు రాజుయాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.22,500 చెక్కు సోమవారం బాల్‌నర్సమ్మ కుటుంబసభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ హయాంలోనే ప్రజాపాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాగయ్య గౌడ్, మహేష్ ఉన్నారు.

## పేద కుటుంబంలో ఆణిముత్యం



**ప్రజాపక్షం/ కృష్ణ:** కృష్ణ మండలం గుడెబాల్లూరు గ్రామానికి చెందిన పి. చంద్రశేఖర్ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలలో ప్రతిభ కనబరచి సెక్రటేరియట్ తెలంగాణ లో ఏయస్‌ఓ గా ఎంపిక అయినందున వారిని, తల్లిదండ్రులను పిఆర్టియూ టియస్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల గుడెబాల్లూరులో చదువుకుని ఉపాధ్యాయులుగా మక్తల్ మండలాలలో కొనసాగుతూ గ్రూప్ 2 అధికారిగా ఎంపికై ఎంతో మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచి, పేద ప్రజలకు సేవ చేసే అదృష్టం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియూ టియస్ కృష్ణ మండల అధ్యక్షుడు దండు శేఖర్, జనరల్ సెక్రటరీ యం ఆర్ అజయ్, అధ్యక్షులు యన్. శివరాజ్, మాగనూరు మండల తిమ్మన్న, అసోసియేట్ అధ్యక్షులు పి.శ్రీనివాస్, జిల్లా సభ్యులు సిద్రాంరెడ్డి పాల్గొన్నారు.

## పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** పదవ తరగతి విద్యార్థులు సమ్మేటివ్1 ఫలితాల ఆధారంగా ఇప్పటి నుంచే పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవ్వాలని ఎంఈఓ నరసింహ సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఎంపిపిఎస్ నాగర్ల బండ తండా, ఎంపిపిఎస్ తూముకుంట, యుపిఎస్ సంపత్‌రావుపల్లి, జెడ్పీహెచ్‌ఎస్ తూముకుంట జిల్లా పరిషత్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శనలో సిఆర్‌పి నాగరాజు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, కిరణ్, అనిత, అంజితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని 67మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిన సోమవారం ఉదయం 11గంటలకు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రధాన సమావేశమందిరంలో జిల్లా ఎస్‌పి గైక్వాడ్‌వైభవ్‌రఘునాథ్, జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారిణి గాయత్రీ సమక్షంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధ్యక్షతన మద్యం దుకాణాలకు టెండర్లు వేసిన టెండర్‌దారుల ఆధ్వర్యంలో దుకాణాలకు లాటరీపద్ధతిలో వైన్‌షాపుల కేటాయింపునకు లక్కీడ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సైజ్‌పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 67మద్యం షాపులకుగాను మొత్తం 1518 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపువారిగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ వారి సమక్షంలో కలెక్టర్ లక్కీడ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారుచేశారు. లక్కీడ్రాకోసం వినియోగించిన టోకెన్లను అందరికి చూపిస్తూ పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు అస్కారం లేకుండా లక్కీడ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరివరకు ఫోటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్నవారినే లోపలికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కలెక్టరేట్ ప్రధాన సమావేశమందిరంతోపాటు పరిసర ప్రాంతాల్లోను కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీడ్రాలో అదృష్టం వరించి వైన్‌షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్సు ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదికవద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడ్రా ప్రశాంతంగా కొనసాగింది. ముందస్తు చర్యల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఫైరింగ్, అంబులెన్స్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఏర్పాటుచేసిన వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసుశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# కొల్లంపల్లిలో సర్వధర్మ సమ్మేళనం



ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డీకే అరుణ,
జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్

**ప్రజాపక్షం/నారాయణపేట్ :** నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం హాజరత్ సయ్యద్ షా అహ్మద్ ఖతల్ హుస్సేని అశ్రఫి జలాలి 25 వ సర్వ ధర్మ సమ్మేళనం , 551 వ ఉర్సు షరీఫ్ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ పూలమాలలు సమర్పించి, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకె అరుణ, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ "ఇలాంటి ఉర్సు, సర్వధర్మ సమ్మేళనాలు సమజంలో ఐక్యత, సౌభ్రతృత్వం, మానవతా విలువలను ప్రోత్సహిస్తాయి. ప్రతి మతం ప్రేమ, శాంతి, సహనానికి సంకేతం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు హిందూ, క్రైస్తవ, సిక్కు తదితర మతాల ప్రముఖులు కూడా పాల్గొన్నారు. భక్తులు దూరదూరాల నుండి విచ్చేసి హాజరయ్యారు. మదీనా దర్గా పరిసరాలు దీపాల కాంతులతో అలరించాయి. భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సమ్మేళనం సందర్భంగా అఖిల మత ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా పీఠధిపతి సయ్యద్ జలాల్ హుసేని, డాక్టర్ సయ్యద్ హైమత్ హుసుని, మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, బిజె పి జిల్లా అధ్యక్షులు సత్యయాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, భీష్మరాజ్ ఫౌండేషన్ అధినేత, కే రాజ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రదీప్ గౌడ్, అశ్రుఫియా ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు, వివిధ మత పెద్దలు, రాజకీయ ప్రముఖులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో దుకాణాల లక్కీ డ్రా



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. కలెక్టర్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. ఎక్సైజ్ మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు 90 మద్యం షాపులకుగాను మొత్తం 2487 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఇందులో ఎస్టీ లకు 3, ఎస్సీ లకు 10, గౌడలకు 14 మద్యం షాప్‌లు రిజర్వేషన్ కేటాయించారు. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కి డ్రా కోసం వినియోగించిన టోకెన్లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కా రం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫోటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కలెక్టర్ కార్యాలయంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు, ఎక్సైజ్ టాస్క్ పోర్స్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ డి.జానకి బందోబస్తు పర్యవేక్షించారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాటు కల్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్, ఏ.ఈ.ఎస్ నర్సింహ రెడ్డి, మహబూబ్ నగర్ ఎక్సైజ్ సిఐ వీరా రెడ్డి, జడ్చర్ల సిఐ విప్లవ రెడ్డి, కోస్గి సిఐ బాలకృష్ణ, నారాయణపేట అనంతయ్య, టాస్క్‌ఫోర్స్ సిఐ కవిత, సి,ఎస్‌ఐలు ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది.

# మాదకద్రవ్యాల నిషేధం పకడ్బందీగా అమలు




రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను

**ప్రజాపక్షం/నారాయణపేట్ :** నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్‌లో మాదకద్రవ్యాల నిషేదం (యాంటీ నార్కొటిక్)పై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం డ్రగ్స్ విషయంలో సీరియస్ గా ఉందని, నార్కొటిక్స్ డ్రగ్స్ సరఫరాను నియంత్రించడానికి, డ్రగ్స్ మూలాన్ని తగ్గించడానికి డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యాంటీ డ్రగ్స్ కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో డిఎస్పీ నల్లపు లింగయ్య జిల్లాలో గంజాయి కేసుల వివరాలను వెల్లడించారు. పోలీసు శాఖ తరఫున జూనియర్, డిగ్రీ కళాశాలలో పాటు మిగతా విద్యా సంస్థలలో కూడా డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీ రామచందర్ నాయక్, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డి.ఐ.ఈ.వో సుదర్శన్, వైద్య శాఖ అధికారి బిక్షపతి, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

ఎస్పీ రావుల గిరిధర్



**ప్రజాపక్షం/వనపర్తి :** దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికి చిరస్మరణీయం వారి స్ఫూర్తితో ప్రతి పోలీసు సమాజ సేవలో నిబద్ధతతో ముందుకు సాగి ఈ సైకిల్ ర్యాలీ ద్వారా ప్రజల్లో సామాజిక బాధ్యత, దేశ భక్తి స్ఫూర్తి పెంపొందించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం ఉదయం పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించి, పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, పాత్రికేయులు, యువకులతో కలిసి 200 మందికిపైగా సైకిల్ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సైనికుల్లగా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్ననలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని, పోలీసు అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేశారు. విధి నిర్వహణతో పాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పోలీసు సిబ్బంది యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాత్రికేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/జడ్చర్ల:** నవాబ్‌పేట్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పిఏసిఎస్ ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు జానంపల్లి అనిరుధ్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి పంటలకు సరైన మద్దతు ధర లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా వారికి న్యాయమైన ధర అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులు తమ పంటలను ప్రభుత్వం నిర్ణయించిన యంఎస్‌పి ధరకు విక్రయించి ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు. స్థానిక అధికారులు రైతులకు సమయానికి చెల్లింపులు చేయాలని సూచిస్తూ, కొనుగోలు కేంద్రం కార్యకలాపాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారులు, పిఎస్‌సిఎస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీలో అభివృద్ధి



రూ.38 లక్షలతో సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యెన్నం శంకుస్థాపన

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ ఎంపి డీకె. అరుణతో కలిసి రూ.38 లక్షల జనరల్ ఫండ్‌తో సిసి రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహబూబ్ నగర్ ను అద్భుతంగా అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ నాయకులు తిరుమల వెంకటేష్, ఖాజా పాషా, ఉమర్, రఘురామిరెడ్డి, లీడర్ రఘు, కాలనీ అధ్యక్షులు, రమేశ్వర్ రెడ్డి, కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 36 మద్యం దుకాణాల కేటాయింపు



**ప్రజాపక్షం/వనపర్తి :** మద్యం దుకాణాల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించి, దుకాణాలను కేటాయిస్తున్నట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లాటరీ పద్ధతి ద్వారా డ్రా తీసి దుకాణాలు కేటాయింపు కార్యక్రమం నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రసంగిస్తూ మొత్తం 36 దుకాణాలకు గాను 757 దరఖాస్తులు రాగ వచ్చిన దరఖాస్తులకు అత్యంత పారదర్శకంగా లక్కీ డ్రా పద్ధతిలో దుకాణాలను కేటాయించడం జరిగిందని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. డ్రా అనంతరం లక్కీ డిప్‌లో నెంబర్లు వచ్చిన వారు లైసెన్స్ ఫీజులో 1/6 వంతు డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. దీంతో మద్యం దుకాణాలకు డ్రా ప్రక్రియ పూర్తి అయిపోయినట్లు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.

## ఉరి వేసుకుని వెలుగోముల పంచాయితీ కార్యదర్శి ఆత్మహత్య



**ప్రజాపక్షం/జడ్చర్ల:** జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలంలోని వెలుగోముల గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజశ్రీ జడ్చర్ల పట్టణంలో నివాసంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. ఆయన చుట్టుపక్కల వారు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం నాడు సాయంత్రం రాజశ్రీ అనే పంచాయితీ కార్యదర్శి ఉరేసుకున్నట్లు ఇంటి యజమాని చుట్టుపక్కల వారు తెలపగా తాము విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఉదయం యధావిధిగా ఆమె పిల్లలని పాఠశాలకు పంపించి తర్వాత ఎవరితోనో వీడియో కాల్ మాట్లాడినట్లు అనంతరం ఉరేసుకున్నట్లు ద్వారా నిర్ధారణ అయినట్లు తెలిపారు. పాఠశాల నుంచి చిన్నారులు వచ్చి తలుపు తెరిచేందుకు ప్రయత్నించగా లోపల గడియ వేసి ఉందని గమనించి చిన్నారులు ఇంటి యజమానికి సమాచారం అందించినట్లు వివరించారు. ఇంటి యజమాని కిటికీలోంచి చూడగా ఆమె ఫ్యాన్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. కాగా ఆమె ఉరి వేసుకున్న తర్వాత ఎవరో ఒకరు వచ్చి కిటికీలోంచి చూసి వెళ్లిపోయినట్లు సిసి ఫుటేజ్ ద్వారా తెలిసిందని వారు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై మల్లేష్ వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## దాడిని నిరసిస్తూ ఉపాధ్యాయుల ధర్నా

**ప్రజాపక్షం/పెబ్బేరు :** రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ స్కూల్ హెచ్‌ఎం సరోజపై స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ బాలునాయుడు మరో ఇద్దరు లేడీ కానిస్టేబుళ్లు తీసుకెళ్లి దాడి చేయడాన్ని పెబ్బేరు జడ్పీహెచ్‌ఎస్ గర్ల్స్ టీచర్లు ఖండించారు. ఈ సందర్భంగా సోమవారం స్కూలులో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. సదరు కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో స్కూల్ ఇంఛార్జి వరలక్ష్మి, టీచర్లు రాధా, రాణి, సుమిత్ర, కమల, శాంతాబాయి, భాగ్య, చంద్రిక, భారతి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఓపెన్ హౌస్



ప్రజాపక్షం/దేవరకొండ: దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్స వాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా దేవరకొండ ఏఎస్పి మౌనిక హాజరై ఓపెన్ హౌస్ సందర్భంగా పాఠశా లల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీస్ విభాగాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాలపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేష న్‌లో రిసెప్షన్, లాకప్, రికార్డు రూం, ఆయుధగారం వంటి ముఖ్యమైన విభాగాలను పోలీస్ అధికారులు తమ విధులు, బాధ్యతలను గురించి విద్యార్థులకు తెలియజేశారు.

## వేతనాల చెల్లింపులు ప్రకటనలకే ప్రభుత్వం పరిమితం

ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయిద్



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల చెల్లింపులు ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితం చేశాయని, చెల్లింపులకు సత్వరమే చర్యలు చేపట్టాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.సయిద్ డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కార్మికులతో కలిసి సోమవారం సబ్ కలె క్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాల చెల్లింపుకు నిధులు విడుదల చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అట్టి సొమ్మును ఖాతాలో జమా కావడం లేదన్నారు. సంవత్సరకాలం నుంచి వంట బిల్లులు, గౌరవ వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో వేతనం రూ.వెయ్యి చెల్లిస్తామని హామి ఇచ్చిందని మాట నిల బెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వం కోడిగుడ్లను సరఫరా చేయాల న్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలన్నారు. వంట గ్యాస్, సరుకులను ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. అదేవిధంగా 9, 10వ తరగతి బడ్జెటను పీఎంఎస్ ద్వారా చెల్లింపు లకు చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట మధ్యాహ్న భోజన యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు రాజేశ్వరి, జిల్లా నాయకురాలు విజ యలక్ష్మీ, కార్మికులు వెంకటమ్మ, రహీమున్నీసా, సుజాత, జి.రమేష్, విజ యకుమారి, లీల, నాగమణి తదితరులు ఉన్నారు.

## రైతులు, ప్రజలకు ఇబ్బందులు ఉండొద్దు

మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని రైతు బజార్‌ను పరిశుభ్రంగా ఉంచి రైతులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం తెల్లవారుజామున స్థానిక రైతు బజార్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధి కారులకు పలు సూచనలు చేశారు. నిత్యం వేలాది మంది ప్రజలు కూరగా యల కోసం రైతు బజార్‌కు వస్తుంటారని, వారికి ఇబ్బందులు లేకుండా రైతు బజార్ పరిసరాలను పరిశుభ్రంగా చేయాలన్నారు. రోడ్లపై కాకుండా రైతు బజార్ దుకాణాల్లో కూరగాయలు పెట్టుకోని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. రైతు బజార్‌లో నిల్వ ఉన్న వ్యర్థాలను ఎప్పటికపుడు తొల గించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఇబ్బందులు ఏమైనా ఉంటే రైతులు నేరుగా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటాం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారా నికి బాధితులకు అండగా ఉంటూ, ఫిర్యాదుల పై వెంటనే స్పందిస్తూ చట్టప రంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పై వచ్చి న దాదాపు 55 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యల తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవా లని ఆదేశించడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు పరిధి లోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో,బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎస్పి ఆదేశిం చారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పిం చారు. అలాగే చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల,నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.

## శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరే షన్ (ఎన్ఎస్‌డిసి) ద్వారా స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ, ప్రైవేటు శిక్షణా సంస్థల ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎల్ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రక టనలో కోరారు. సూర్యాపేట జిల్లాలోని ముస్లీంలు, బౌద్ధులు, పార్సీలు, సిక్కులు, జైనులు వంటి మైనార్టీ వర్గాలకు చెందిన విద్యావంతులైన నిరు ద్యోగ యువతకు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేటు శిక్షణా సంస్థల ద్వారా ఐటి నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ అందిం చడం జరుగుతుందన్నారు. ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవల్సి ఉంటుందని సూచించారు. మైనార్టీ యువతకు శిక్షణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న శిక్షణా సంస్థలు గత 3 సంవత్సరాల పనితీరుకు సంబంధించిన డాక్యు మెంట్‌లను ప్రాజెక్ట్ రిపోర్టుతో జతచేసి హార్డ్ కాపీలను తేది.06.11.2025 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ, మొదటి అంతస్తు రూమ్ నం. ఎఫ్5 నందు సమర్పించాలని కోరారు.

## సిఇఐఆర్ పోర్టల్ వరం లాంటిది

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ వరం లాంటిదని నల్లగొండ డిఎస్పి కె.శివరాంరెడ్డి అన్నారు. నల్లగొండ వన్ టౌన్ పరిధిలో మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులు,మీసేవ ఆన్లైన్ ద్వారా చేసుకోగా వచ్చిన ఫిర్యాదులను వన్ టౌన్ పోలీస్ వారు, అఫిర్యాదులను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్లైన్ చేసిన 47 సెల్ఫోన్లను ట్రేస్ చేసి, రికవరీ చేసి బాధితులకు సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తో కలసి డిఎ స్పి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ అనేది మనిషి అత్యవసర వస్తువులలో ఒకటిగా మారిపోయిందని నేటి డిజిటల్ యుగంలో చాలా శాతం సైబర్ క్రైమ్ మొబైల్స్ ద్వారానే జరు గుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం సైబర్ వారియర్ పని చేస్తూ47 మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన కానిస్టేబుల్ సత్యనారాయణకు శాలువా కప్పి సత్కరించారు.



# ప్రతీ గింజను కొంటాం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మిల్లర్లు ధాన్యం సేకరణలో ఇబ్బందులు పెడితే కేసులు



ప్రజాపక్షం/యాదాద్రి : రైతులు పండించిన ధాన్యాన్ని ఏ యొక్క గింజ కూడా వదలకుండా ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తామని రోడ్లు, భవ నాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ధాన్యం కొ నుగోలు, పత్తి కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశంలో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, ఏసిపి రాహుల్ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 329 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కోసం అంచ నా వేయడం జరిగిందని, అలాగే పత్తి కూడా 90 లక్షల క్వింటాల పత్తి వస్తుందని అంచనా వేశా రు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడా లన్నారు. ఇప్పటి వరకు ఎంత మేరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని సంబంధిత అధి కారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వెంటనే కాంటా వేసి వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. ప్రభుత్వం తరపు నుండి టార్పలిన్ ఇవ్వడం జరి గిందని తెలిపారు. ఇంకో రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం విషయంలో జాగ్రత్త వహించాల న్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం కుప్పలను ఎప్పటికపుడు నైట్ కూడా హమాలీలతో పని చేయించి తూకం వేసి లారీలో లోడ్ చేసి సంబంధిత మిల్లులకు పంపిం చాలని అన్నా రు. ఎటువంటి అలసత్వం వహిం చరాదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలు లేదని అన్నారు. ధాన్యం వచ్చిన వెంటనే రెండు పూటలా లోడింగ్ చేసి ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాల న్నారు. రైతులు టార్పలిన్ కవర్లను అందుబా టులో ఉంచుకోవాలన్నారు. మిల్లర్లు ధాన్యం సేక రణ విషయంలో ఇబ్బందులు పెడితే కేసులు పెడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీనాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హరి కృష్ణా, సివిల్ సప్లై అధి కారి రోజా రాణి, వ్యవసాయ అధికారి రమణా రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్లగొండలో ప్రశాంతంగా మద్యం దుకాణాల లక్కీ డ్రా

154 మద్యం దుకాణాలకు..4906 టెండర్ల దాఖలు

లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాపక్షం/నల్లగొండ: జిల్లాలో మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మద్యం దుకాణాలను లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు .సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో 2025 /27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని( 154) మద్యం దుకాణాలకు వచ్చి(4906) దరఖాస్తుల నుండి లక్కీ డ్రా ద్వారా ఎంపిక కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఒక్కో షాపుకు లక్కీ డ్రా ను తీసి దుకాణదారులను ఎంపిక చేశారు . ఈ సందర్భంగా మీడియా ప్రతిని ధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 154 మద్యం దుకా ణాలకు 4906 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వానికి దరఖాస్తుల ఫీజు రూపేనా 147 కోట్ల 18 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందని వెల్ల డించారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల దరఖాస్తుల లో జి హెచ్ ఎం సి తర్వాత నల్లగొండ జిల్లా రెండవ స్థానాన్ని పొందిందని అన్నారు.మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియ కార్యక్రమం మొత్తాన్ని వీడియోగ్రఫీ ద్వారా రికార్డు చేయడం జరిగిందని,మద్యం దుకాణాలకు ఎంపికైన వారు సంవ త్సరం లైసెన్స్ ఫీజులో 1/6 వ వంతు ఈనెల 28 లోగా చెల్లించాలని చెప్పారు. మద్యం దుకాణాల ఎంపిక కార్యక్రమాన్ని పూర్తి చేసిన అనంతరం నివేదికను ప్రభుత్వానికి పంపడాం జరుగుతుందని ఆమె వెల్లడించారు.కాగా గౌడ సామాజిక వర్గానికి (34)మద్యం దుకాణాలు, ఎస్‌సిలకు (14 )ఎస్‌టి లకు(4) దుకాణాలను కేటాయించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ సంతోష్,ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి,డిఎస్ పి శివరాం రెడ్డి,ఎక్సైజ్ పోలీస్ అధికారులు ఉన్నారు.

# ఎకరాకు రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలి

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఏడి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏడి కి వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వరి పంట పడిపోవడంతో రైతులు లక్షలాది రూపాయలు నష్టపో యారన్నారు. నష్టపోయిన రైతులలో సన్న, చిన్న కారు రైతులు, కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారని, వ్యవసాయ అధికారులు తక్షణమే క్షేత్రస్థా యిలో పరిశీలించి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి ఎకరాకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం యూరియా కొరతతో అనేక ఇబ్బందులు పడి పంట చేతికి వచ్చే సమయానికి పంట నష్టపోవడం వలన రైతులు ఆర్థికంగా కృంగిపోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ.500లు యాసంగివి నేటికి కూడా చెల్లించలేదని, తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, చెన్న గాని సైదులు, బత్తిని మల్లయ్య, బాలబోయిన సత్యనారాయణ, బత్తిని శ్రీని వాస్, వెంకటేశ్వర్లు, గుజ్జుల శంభిరెడ్డి, దేవరం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## అత్యాచారయత్నం కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు

ప్రజాపక్షం/నల్లగొండ : మైనర్ బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితునికి 10 ఏళ్ల జైలు, 50 వేల జరిమాన విధించడం జరిగిందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ తెలిపారు.తిప్పర్తి మండలం కేసరాజుపల్లి గ్రామానికి చెందిన గొర్ల సైదులు 8 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యా చారయత్నం చేసిన ఘటనపై తిప్పర్తి పోలీస్ స్టేషన్లో నిందితుడి పైన 2019లో పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ సీట్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం ఏడిజెటు కమ్ ఎస్‌సి, ఎస్‌టికోర్టు అత్యాచారం, పోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి,పోక్సో యాక్ట్ క్రింద 5 సంవత్సరాలు, అదేవిధంగా 25 వేల జరిమాన విధించడం జరిగిందన్నారు. సెక్షన్ ఏ, ఐపిసి క్రింద 5 సంవత్సరాలు జైలు, 25 వేల రూపాయల జరిమాన మొత్తం కలిపి 10 సంవత్సరాల జైలు 50 వేల రూపాయల జరిమాన విధించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా బాధితురాలికి డి.ఎస్ ఎల్‌ఏ. ద్వారా 5 లక్షల రూపాయలు పరిహారం అందించాలని తీర్పు వెలువడించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కేసులో సరి అయిన సాక్ష్య దారాలు సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మధు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.అలాగే ప్రాసెక్యూషన్ కు సహకరించిన నల్లగొండ డిఎస్‌పి కె.శివరాం రెడ్డి, సిఐ కొండల్ రెడ్డి శాలిగౌరారం,ఎస్. ఐ శంకర్ తిప్పర్తి పోలీస్ స్టేషన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్, సి డి ఓ కిరణ్ కుమార్,లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన,లైజెన్ అధికా రులు పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్‌పి అభినందించారు.

## లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా మద్యం దుకాణాల ఎంపిక : కలెక్టర్




ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాలను పార దర్శకంగా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యా లయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల ఎంపిక కార్యక్ర మాన్ని నిర్వహించారు. లక్కీ డ్రా అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా నిర్వహించామని స్పష్టం చేశారు. 2025/27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మొత్తం 93 దుకా ణాలు ఉన్నాయని, వాటిలో గౌడ్లకు 27 షాప్‌లు, ఎస్‌సిలకు 10, ఎస్‌టిలకు 3 రిజర్వేషన్ ప్రకారం కేటాయించామని వెల్లడించారు. సెప్టెంబర్ 26న టెండర్ నోటిఫికేషన్, అప్లికేషన్ల స్వీకరణ మొదలు పెట్టామని, దరఖాస్తులు అక్టోబర్ 23 వరకు స్వీకరించామని తెలిపారు. మొత్తం 2771 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. లక్కీ డ్రాలో మద్యం షాపులు పొందిన వారు డిసెం బర్ 1 నుండి నూతన లైసెన్స్‌లతో మద్యం దుకాణాలు నిర్వహించవచ్చని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. మద్యం షాపులు పొందిన వారు నిర్దేశించిన సమయంలోగా లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి కె నరసింహ, జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, ఎక్సైజ్ సిఐలు మల్లయ్య, శంకర్, నాగార్జున్ రెడ్డి, రజిత, స్టీఫెన్ సన్, ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/సూర్యాపేట : పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని జిల్లా ఎస్పి కె నరసింహ కోరారు. పోలీసు అమరవీ రుల సంస్మరణ కార్యక్ర మాలలో భాగంగా సోమ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిం చిన బైక్‌ర్యాలీని ప్రారంభించిన ఆయన మాట్లాడారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలనే సదుద్దేశంతో ఈ ర్యాలీ చేపట్టా మన్నారు. ప్రస్తుతం సమాజంలో డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని క్షేత్రస్థాయిలో నిర్మూలించడంలో పోలీసులతో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్‌ర్యాలీ ఎస్‌పి ఇంజనీరింగ్ కళాశాల, కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా, పిఎస్‌ఆర్ సెంటర్, శంకర్ విలాస్ సెంటర్, ఎంజి రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, ఏఆర్ అదనపు ఎస్‌పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట డివి జన్ డిఎస్‌పి ప్రసన్నకుమార్, ఏఆర్ డిఎస్‌పి నరసింహచారి పాల్గొన్నారు.

పత్తి రైతులకు శాపంగా

# కపాస్ కిసాన్ యాప్

స్వేచ్ఛగా అమ్ముకునే వెసులుబాటు కల్పించాలి : మైనొద్దీన్



ప్రజాపక్షం/డిండి: కపాస్ కిసాన్ యాప్‌తో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి. మైనొద్దీన్ అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ పత్తి రైతుల పంటను సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో మిల్లుల్లో అమ్ముకోవాలంటే కపాస్ కిసాన్ యాప్ రైతుల పట్ల శాపంగా మారిందని అన్నారు. రైతుల వివరాలు నమోదు చేసుకోవాలంటే పత్తి పండించిన రైతులు తమ పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలంటే ముందుగా రైతులు వ్యక్తిగతంగా కపాస్ కిసాన్ మొబైల్ యాప్ ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని తమ మొబైల్ నెంబర్‌తో లాగిన్ అవ్వాలని అనంతరం స్లాట్ బుక్ చేసు కొని మిల్లుకు పత్తిని తీసుకుపోవాలనే నిబంధనల వల్ల రైతులు సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోలేని పరి స్థితి నెలకొందని, ఫోన్ నెంబర్ ఆక్టివేషన్ లేనివారు ఫోన్ నెంబర్ అప్డేషన్ కోసం వ్యవసాయ విస్తరణ అధికారు లను సంప్రదించాలంటే అవగాహన లేని రైతులు తమ పంటను మిల్లులకు తీసుకెళ్ళి నిబంధనల మూలంగా మళ్ళీ వెనుదిరిగే పరిస్థితి ఉందని అన్నారు. రైతులు దాదాపు నిరక్షరాస్యులని అందులో మొబైల్ సైతం ఉండ దని అలాంటప్పుడు ఇలాంటి నిబంధనలతో రైతులకు ఎం ఉపయోగమో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించా లని అన్నారు. ఇప్పటికే వర్షాల మూలంగా రైతులు పత్తి పంటను కోల్పోయారని ఉన్న పంట ఇప్పటికి సరిగ్గా ఆర లేదని అలాంటి పరిస్థితిలో ఉన్న రైతులను సిసిఐ నిబంధ నలతో ఇబ్బంది పెట్టడం సరికాదని, తడిసిన పత్తిని సైతం సిసిఐ కేంద్రాల్లో కొనుగోలు చేయాలని కపాస్ కిసాన్ యాప్‌తో సంబంధం లేకుండా నేరుగా మిల్లర్లు కొనుగోలు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అధికారులు నిబంధనలు సడలించి రైతులకు శాపంగా మారిన కపాస్ కిసాన్ యాప్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు.

**రైతులకు శాపంగా నిబంధనలు....**

ఇప్పటికే వర్షాలకు పంట నష్టపోయామని, ఉన్న పత్తిని సైతం అమ్ముకోవాలని సిసిఐ అధికారులు కేంద్ర ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో సిసిఐ మిల్లుల్లో పత్తిని అమ్ముకోలేక మళ్ళి దళారులనే ఆశ్రయించే విధంగా నిబంధనలు రైతుల పాలిట శాపంగా ఉన్నాయని రైతు వడ్లకొండ జంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

## రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ పెద్ద సైదులుకు నివాళి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: స్వాతంత్ర సమరయోధుడు నేలపట్ల రామలింగయ్య కుమా రుడు రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ నేలపట్ల పెద్ద సైదులు మరణం పట్ల తెలంగాణ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నల్ల గొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ సైదులు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి బొమ్మ గాని ప్రభాకర్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియలో పాల్గొన్న ప్రభాకర్ మాట్లాడుతూ పానుగోడు వాస్తవ్యు డైన కాంగ్రెస్ కుటుంబానికి చెందిన పెద్ద సైదులు చిన్న వయసులోనే సామాజిక కార్యక్రమాలలో క్రియాశీలకంగా వ్యవహరిచేవారని గుర్తు చేశారు. పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన సైదులు తన విధులు నిర్వహిసూ, సమాజంలో ప్రజలు, గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు ప్రయత్నం చేసే వారిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం రాష్ట్ర కో ఆర్డినేటింగ్ సెక్రటరి బి. నాగభూ షణం, అయిపోస్ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్య దర్శి కెవిఎల్, బొమ్మగాని శ్రీనివాస్,పండ్ల రాములు, బబ్బూరి దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తుపాన్ దృష్ట్యా రైతులు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : మొంథా తుపాన్ దృష్ట్యా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే రైతులకు కమీషన్‌దారులు వర్షప్రభావంపై పలు సూచనలు ఇవ్వాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సోమ వారం ఒక ప్రకటనలో కోరారు. కమీషన్‌దారులం దరూ రైతు సోదరులకు మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకొని వచ్చే విషయంలో తగు జాగ్రత్తలు సూచిం చాలని పేర్కొన్నారు. ఎవరైనా రైతులు ధాన్యం తీసు కొని వస్తే వాటిని షెడ్లలో మాత్రమే పోయించాల న్నారు. ధాన్యమును ఆరు బయట పోయించకూడ దని ఆ ధాన్యం వర్షంకు తడిస్తే మీరే వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అంతేగా కుండా కమీషన్‌దారుడిపై క్రమశిక్షణ చర్యలు తీసు కోబడుతాయని తెలిపారు. రైతులకు టార్బలీన్లు మార్కెట్‌లో అందుబాటులో ఉంచాలన్నారు. వర్షం వస్తే ధాన్యంపై కప్పుకునేలా సూచనలు ఇవ్వాలని కమీషన్‌దారులకు సూచించారు.











































Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com